ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ
: fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
20-3-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 48 పేజీలు: 12 వెల: 6.50

రూపాయి ఢమాల్
ఆల్‌టైం కనిష్టానికి మారకం విలువ
హెచ్‌డిఎఫ్‌సి చైర్మన్ రాజీనామా
బ్యాంకు షేర్లు భారీగా పతనం
వాణిజ్యం పేజీలో

భారత్‌పై పెనుప్రభావం

ఇరాన్‌లోని సౌత్ పార్స్ గ్యాస్ క్షేత్రంపై దాడి భారత్‌లో గ్యాస్ ధరలపై ప్రత్యక్షంగా ప్రభావం చూపనుంది. అటు ఇరాన్ దాడులతో ప్రపంచంలోనే అతిపెద్ద ద్రవీకృత సహజవాయువు (ఎల్ఎన్‌జి) ఉత్పత్తి సంస్థలు ఖతార్ ఎనర్జీకి చెందిన రాస్ లఫాన్, మెసాయిద్ ప్లాంట్లలో తాత్కాలికంగా ఉత్పత్తి నిలిపివేసింది. ఇది ప్రపంచ ఎల్ఎన్‌జి సరఫరాలలో సుమారు 20 శాతాన్ని ప్రభావితం చేసింది. భారత్ తన ఎల్ఎన్‌జి అవసరాల కోసం ఖతార్‌పై ఎక్కువగా ఆధాపడింది. ఖతార్‌లో ఉత్పత్తి నిలిచిపోవడం, హార్ముజ్ జలసంధిలో ఉద్రిక్తతలు సరఫరా గొలుసుకు అంతరాయం కలిగిస్తున్నాయి. ఎల్‌పిజిలో 80-85శాతం గల్ఫ్ దేశాల నుంచి వస్తుంది. చమురు, గ్యాస్ కేంద్రాలపై దాడులు కొనసాగితే భారత్‌లో చమురు, గ్యాస్ సంక్షోభం మరింత తీవ్రమయ్యే అవకాశాలున్నాయి.

ఇంధన సంక్షోభం

దాడులు ఆపాలి
ఇరాన్‌కు 12 దేశాల అల్టిమేటం
రియాద్‌లో అరబ్, ఇస్లామిక్ దేశాల విదేశాంగ మంత్రుల భేటీ

రంగంలోకి మోడీ
ప్రపంచ దేశాధి నేతలకు ప్రధాని ఫోన్
మధ్యప్రాచ్యంలో పరిస్థితులపై చర్చలు
తక్షణమే శాంతి నెలకొనేలా చూడాలని నిర్ణయం

ఇరాన్ చమురు క్షేత్రాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు
ప్రతిగా గల్ఫ్ దేశాలపై ఇరాన్ క్షిపణుల ప్రయోగం
ప్రపంచంలోనే అతిపెద్ద చమురుక్షేత్రం ధ్వంసం
ఇరాన్‌పై సైనికచర్యకు దిగుతాం: సౌదీ హెచ్చరిక
ఇంధన యుద్ధం దిశగా పశ్చిమాసియా
ప్రపంచ దేశాలు ఆందోళన
9

గల్ఫ్ దేశాల్లో చమురు కేంద్రాలు, గ్యాస్ క్షేత్రాలపై దాడులతో ఇంధన సంక్షోభం ముంచుకొస్తోంది. అంతర్జాతీయ విపణిలో చమురు గ్యాస్ ధరలు భగ్గుమన్నాయి. బ్యారెల్ ముడి చమురు 125 డాలర్లకు చేరింది. గ్యాస్ ధరలు ఆకాశాన్నంటాయి. ప్రపంచ ఎనర్జీ సరఫరాకు వెన్నెముక లాంటిదిగా భావించే చమురు క్షేత్రాల్లో మంటలు చెలరేగడం ఆందోళనలను మరింత పెంచింది. సౌత్ పార్స్ - నార్త్ డోమ్ రిజర్వాయర్ ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ నిల్వగా గుర్తించబడింది. ఇందులో ఖతార్ కూడా భాగస్వామి. ఖతార్ ఈ ఫీల్డ్ నుంచే పెద్ద ఎత్తున ఎల్ఎన్‌జి ఉత్పత్తి చేసి ప్రపంచానికి ఎగుమతి చేస్తుంది. ఇక్కడ ఏ చిన్న అంతరాయం వచ్చినా గ్లోబల్ ఎనర్జీ మార్కెట్‌పై నేరుగా ప్రభావం పడుతుంది.

అది తప్పే!
సౌత్ పార్స్ గ్యాస్ ఫీల్డ్‌పై ఇజ్రాయెల్ దాడి సమంజసం కాదు
ఖతార్ చమురు హబ్‌పై ఇరాన్ క్షిపణుల దాడి తప్పే
మళ్లీ టెహ్రాన్ దాడి చేస్తే మేమే బరిలోకి దిగుతాం: ట్రంప్ హెచ్చరిక



మార్కెట్‌కు చమురు మంటలు
సెన్సెక్స్ 2497 పాయింట్లు, నిఫ్టీ 778 పాయింట్లు పతనం
రూ.13 లక్షల కోట్లు మదుపరుల సంపద ఆవిరి

సముద్ర కేబుళ్లు కత్తిరిస్తాం
ప్రపంచదేశాల ఆర్థిక మూలాలే లక్ష్యం
హౌతీలు హెచ్చరిక

పేదలకు ఆపన్న హస్తం
సిఎంఆర్ఎఫ్ దస్త్రంపై సిఎం చంద్రబాబు సంతకం
6,787 మందికి రూ. 55.63 కోట్లు

విజయవాడ మార్చి 18, ప్రభాతవార్త ప్రతినిధి: తెలుగు నూతన సంవత్సరం తొలి రోజున పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మొద టిసంతకం చేశారు. గురువారం ఉగాది పర్వదినాన ముఖ్యమంత్రి సహాయ నిధి దస్త్రంపై తొలి సం తకం చేశారు. 6,787 మందికి లబ్ధి కలిగేలా రూ.55.63 కోట్ల ఆర్థిక సాయం విడుదలకు సీఎం ఆమోదం తెలుపుతూ సంతకంచేశారు.ఆర్థికఇబ్బందులు ఎదుర్కొ ంటున్న పేద కుటుంబా లకుఈ సాయం ఎంతో ఉపశమనం >>2

ప్రపంచంలోనే అగ్రగామిగా తెలుగు..
ఇది ఉగాది సంకల్పం

అమరావతి దేవతల రాజధాని అవ్వాలని కోరుకున్నా..
స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలతో రాష్ట్రాభివృద్ధి
శ్రీ పరాభవ నామ సంవత్సరంలో అందరికీ మంచి జరగాలి
ఉగాది వేడుకల్లో సిఎం చంద్రబాబు

సిఎం సహాయనిధి దస్త్రంపై సంతకం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

విజయవాడ, మార్చి 19,ప్రభాతవార్తప్రతినిధి: ప్రపంచంలోనే తెలుగు జాతి అగ్రగామిగా ఉండేలా 2047కి ఈ ఉగాదికి సంకల్పం తీసుకుందామని సీఎం చంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. సంకల్పాన్ని నెరవేర్చేందుకు అంకితభావంతో పనిచేద్దామన్నారు.కచ్చితంగా అది జరిగితీరుతుందన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో మంత్రులు కందుల దుర్గేష్, ఆనం రామనారా యణరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి సీఎం పాల్గొన్నారు. అవధాని మాడుగుల నాగఫణిశర్మ ఉగాది పంచాంగ శ్రవణం చేశారు. భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శమన్న చంద్రబాబు విలువలకు కట్టుబడి పనిచేద్దామన్నారు.పెద్ద కుటుంబం సుఖసంతోషాలకు నాందన్న సీఎం చిన్న కుటుంబం సమస్యలకు నెలవుగా మారిందన్నారు. గోదావరి పుష్కరాల కన్నా పోలవరాన్ని పూర్తి చేస్తామని తర్వాత నదుల అనుసంధానాన్ని చేపడతామన్నారు. అమరావతిని అద్భుతమైన రాజధానిగా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రతి ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిర్దేసిత సమయంలో ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. అనంతరం ఉగాది పురస్కారాలకు ఎంపికైన వారికి అవార్డులను అంద జేశారు. రాష్ట్రంలోని ప్రతీ వ్యక్తికి ఆర్థిక,సామాజిక, ఆరోగ్య భద్రత అందించాలన్నదే కూటమి >>2

6 జిల్లాల్లో అకాల వర్షాలు
పంట నష్టాన్ని లెక్కించాలని అధికారులకు సిఎం ఆదేశాలు
రైతుకు పూర్తిసాయం అందిస్తాం: మంత్రి అచ్చెంన్నాయుడు
2

10,060 ఉద్యోగాల భర్తీకి
జాబ్ క్యాలెండర్
నోటిఫికేషన్ తేదీల ప్రకటన
మాటనిలబెట్టుకున్నా.. పోటీ పరీక్షలకు సిద్ధం కండి: విద్యాశాఖ మంత్రి లోకేష్

విజయవాడ,.మార్చి19,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ యువత ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న జాబ్ క్యాలెండర్ వచ్చేసింది. రాష్ట్ర యువతకు ఉగాది కానుకగా ఉద్యోగాల పండగ ప్రకటిస్తున్నామంటూ 10,060 ఉద్యోగాల భర్తీకి విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ జాబ్ క్యాలెండర్ విడుదల చేశారు. ఇక నుంచి ప్రతి ఉగాదికి జాబ్ కేలండర్ విడుదల చేయనున్నట్లు మంత్రి లోకేశ్ ప్రకటించారు. జాబ్ కేలండర్‌లోని పోస్టులతో పాటు వాటి భర్తీకి ఎప్పుడు నోటిఫికేషన్ విడుదల చేయనున్నారో ముందుగా ప్రకటించారు. మొదట ఉన్నత విద్యాశాఖలో 1,500 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల కానుంది. విశ్వవిద్యాలయాల్లో అధ్యాపక పోస్టుల భర్తీకి ఈ ప్రకటన మే 15వ తేదీన వెలువడనుంది. 91 గ్రూపు1 పోస్టులకు, హోం శాఖలో 2,778 పోస్టులకు, ఇతర శాఖల్లో 928 పోస్టులకు ఆగస్టు 15వ తేదీన నోటిఫికేషన్ జారీ అవుతుంది. 750 గ్రూపు2 పోస్టులకు, 503 ఏఈఈ పోస్టులకు, ఇతరత్రా 506 పోస్టులకు సెప్టెంబరు 15న నోటిఫికేషన్ విడుదల చేస్తారు. పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యకు చెందిన 3,004 పోస్టులకు అక్టోబరు 15న నోటిఫికేషన్ జారీ కానుంది. గత ఏడాది 16 వేల డీఎస్సీ పోస్టులను కూటమి ప్రభుత్వం భర్తీ చేసింది. యువగళం పాదయాత్రలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఇచ్చిన హామీని ప్రజా ప్రభుత్వం నెరవేర్చడం పట్ల మంత్రి లోకేశ్ సంతోషం వ్యక్తం చేశారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో 10,060 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఏ తేదీని వస్తాయో, ఎన్ని పోస్టులు భర్తీ చేస్తామో ప్రకటిస్తూ జాబ్ క్యాలెండర్ విడుదల చేశామని వెల్లడించారు. నిర్దేశిత సమయంలోనే పరీక్షలు నిర్వహించి ప్రకటించిన అన్ని పోస్టులు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. సిలబస్ కూడా ముందుగానే ప్రకటిస్తామన్న మంత్రి లోకేశ్ ఉద్యోగార్థులందరూ నైపుణ్యం పోర్టల్‌లో వన్ టైం రిజిస్ట్రేషన్ చేసుకోని అలర్ట్స్ పొందవచ్చని సూచించారు.యువగళం పాదయాత్రలో ఇచ్చిన తన మాట తాను నిలబెట్టుకున్నానన్న లోకేశ్ ప్రజా ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేసిందని వెల్లడించారు. ఇక నిరుద్యోగులు పోటీపరీక్షలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇకపై ఏటా ఉగాదికి ఉద్యోగాల ప్రకటన పండగ ఉంటుందని స్పష్టం చేశారు. ఇక యువత పోటీ పరీక్షలకు సిద్ధం అవ్వండని సూచించారు. ఉద్యోగార్థులు అందరికీ ఉగాది శుభా కాంక్షలు తెలిపిన మంత్రి ఇతరత్రా వివరాలు "నైపుణ్యం" వెబ్‌లోతెలుసుకోవచ్చని మంత్రి లోకేశ్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగాలు ఇస్తుందని యువతకు హామీ ఇచ్చింది.. >>2

తాడేపల్లిలో ఉగాది వేడుకల్లో పచ్చడిని స్వీకరిస్తున్న వైఎస్ జగన్

మార్పు ఖాయం!
చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలే
3
ఉగాది వేడుకల్లో మాజీ సిఎం జగన్

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో
3 ఏకలవ్య విద్యాలయాలు

నెల్లూరులో జరిగిన కార్యక్రమంలో జాతీయ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 19, ప్రభాతవార్త: గిరిజనులు, ఆదివాసీల సమస్యలను సంపూర్ణంగా పరిష్క రించడమే ప్రధాన లక్ష్యమని జాతీ య షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్య స్పష్టం చేశారు. ఈ దిశగా దేశవ్యాప్తంగా పర్యటిస్తూ గిరిజనుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వారి అభ్యున్నతికి అవసరమైన చర్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. గురువారం సాయంత్రం నెల్లూరు నగరానికి విచ్చేసిన కమిషన్ చైర్మన్‌కు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కాకర్ల సురేష్, ఎస్పీ దా.అజితా వెజండ్ల, జాయింట్‌కలెక్టర్ మొగి లి వెంకటేశ్వర్లు తదితరులు ఘన స్వాగతం పలికారు. గిరిజన సంఘాల నాయ కులు, గిరిజనులు కూడా ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా

గిరిజనులు, ఆదివాసీల సమస్యలను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యం
యానాదుల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం
జాతీయ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్య

జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. జిల్లాలో గిరిజనులకు అమలవు తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు.యానాదుల సంక్షేమానికి చేపట్టిన కార్యక్రమాలను ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్టికమిషన్ చైర్మన్ అంతర్‌సింగ్ మాట్లాడుతూ గిరిజను లకు విద్య, ఆరోగ్యం రంగాల్లో ప్రత్యేకప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మూడు ఏకలవ్య విద్యాలయాల స్థాపనకు కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసినట్లు చెప్పారు. గిరిజన సమస్యలను ఒకే ఈమెయిల్ ద్వారా తమదృష్టికి తీసుకువస్తే తప్పకుండా >>2

గురువారం చిరంజీవికి అవార్డు అందజేస్తున్న సిఎం రేవంత్

మెగాస్టార్ చిరుకు ఎన్టీఆర్ అవార్డు
ఘనంగా తెలంగాణ గద్దర్ పురస్కారాలు ప్రదానం
5

20-03pg2exHMNWJQE 2_20-03pg2exHMNWJQE.qxd 20/Mar/26 12:28 AM Page 1

లక్నోలోని విధాన భవన్ వెలుపల గ్యాస్ కొరతపై గురువారం నిరసన తెలుపుతున్న సమాజ్‌వాదీ పార్టీ నాయకులు, కార్యకర్తలు

6 జిల్లాల్లో అకాల వర్షాలు

పంట నష్టాన్ని లెక్కించాలని అధికారులకు సిఎం ఆదేశాలు

రైతుకు పూర్తిసాయం అందిస్తాం: మంత్రి అచ్చెంన్నాయుడు

విజయవాడ, మార్చి 19, ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలు, వడగళ్ల వానలతో వ్యవసాయ పంటలకు జరిగిన నష్టంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు గాలివానలు, వర్షాలు, వడగళ్లత కారణంగా దెబ్బతిన్న పంట నష్టం వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా కృష్ణా, నెల్లూరు, శ్రీ సత్యసాయి, ఎన్టీఆర్, అనంతపురం, పార్వతీపురం మన్యం జిల్లాలకు సంబంధించి 16 మండలాల్లోని 89 గ్రామాల్లో పంటలు వర్షాలతో దెబ్బతిన్నట్టు అధికారులు ప్రాథమిక అంచనాలను ముఖ్యమంత్రికి వివరించారు. 384 హెక్టార్లలో వరి, 630 హెక్టార్లలో మొక్కజొన్న, 200 హెక్టార్లలో మినుము వంటి పంటలకు నష్టం వాటిల్లినట్టు తెలిపారు. మొత్తం 1,215 హెక్టార్లలో సాధారణ పంటలు దెబ్బతినగా, 2,043 మంది రైతులు నష్టపోయినట్టు చెప్పారు. అలాగే అనంతపురం, శ్రీసత్యసాయి, ఎన్టీఆర్ జిల్లాల్లోని ఉద్యాన పంటలపైనా అకాల వర్షాలు తీవ్ర ప్రభావం చూపాయని... మొత్తం 307 మంది రైతులకు చెందిన 267 హెక్టార్లలోని అరటి, బొప్పాయి, మామిడి, ఆరెంజ్ తదితర పంటలకు నష్టం వాటిల్లినట్టు ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు. అయితే పూర్తిస్థాయిలో పంట నష్టం వివరాలు సేకరించాలని చెప్పారు. అలాగే వాతావరణ పరిస్థితులపై ఎప్పటికప్పుడు రైతులకు సమాచారం ఇస్తూ... అప్రమత్తం చేయాలన్నారు. తద్వారా పంట నష్టం తగ్గించగలిగేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

రైతులకు పూర్తి సహాయం అందిస్తాం: మంత్రి అచ్చెన్నాయుడు

రాష్ట్రంలో రాబోయే మూడు, నాలుగు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు (గంటకు 30-40 కి.మీ వేగంతో) వడగళ్లతో కూడిన అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గురువారం అత్యవసర సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ శాఖ ఇంచార్జ్ కమిషనర్, ఉద్యానవన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులు, ఇతర ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని సమీక్షి ంచారు. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం/ద్రోణి ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయని, ముఖ్యంగా రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర జిల్లాల్లో తీవ్ర ప్రభావం ఉండే అవకాశముందని మంత్రి తెలిపారు. అరటి, మామిడి, మిర్చి, మొక్కజొన్న వంటి పంటలకు నష్టం కలిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను త్వరితగతిన గుర్తించి, నష్టాన్ని నమోదు చేయాలని సంబంధిత అధికారులకు మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తుందని హామీ ఇచ్చారు. రైతులకు సూచనలు: పండిన పంటలను సాధ్యమైనంత త్వరగా సేకరించి భద్రపరచాలి. వడగళ్ల వాన, ఈదురుగాలుల సమయంలో పొలాల్లో ఉండకూడదు. వ్యవసాయ యంత్రాలు, పరికరాలను సురక్షి త ప్రదేశాల్లో ఉంచాలి.

అకాల వర్షాలతో కొంతమేర ఉష్ణోగ్రతలు తగ్గి ప్రజలకు ఉపశమనం లభించినప్పటికీ, పంటలు, ఆస్తులకు నష్టం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి, నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేసే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

యువతకు ప్రభుత్వం ఉగాదికి తీపి కబురు చెప్పింది

డి.సిఎం పవన్ కల్యాణ్

విజయవాడ,మార్చి19,ప్రభాతవార్తప్రతినిధి: ఉగాది పర్వదినాన రాష్ట్ర యువతకు తమ కూటమి ప్రభుత్వం తీయటి కబురు చెప్పిందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. 10,060 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీకి జాబ్ క్యాలెండర్ విడుదల చేశామని ప్రస్తావించారు. ఈమేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు. నిర్దేశిత సమయంలో ఈ ఉద్యోగాలు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు.సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం యువత ఆకాంక్షలను నెరవేరుస్తోందని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లో 30,607 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పుకొచ్చారు. ఉపాధ్యాయ, కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించినప్పుడు యువత కళ్లలో ఆనందం చూశామని అన్నారు. ఈ ఏడాది ఇచ్చే నోటిఫికేషన్ల ద్వారా 10,060 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. గ్రూప్ 1, గ్రూప్ 2, ఇంజనీరింగ్, టీచింగ్, యూనిఫాం సర్వీసెస్ పోస్టులను భర్తీ చేయనున్నామని తెలిపారు.

పేదలకు ఆపన్న హస్తం

>> కలిగించనుంది. ప్రభుత్వం ఏర్పడిన 21 నెలల కాలంలో ఫైనాన్సియల్ అసిస్టెన్స్, వైద్య సహాయం, ఎల్ఓసిల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం రూ.1,241 కోట్లకు పైగా ప్రభుత్వం నేరుగా ఆర్థిక సాయం అందించింది. దీని ద్వారా 1,36,240 మంది పేదలకు లబ్ధి చేకూరింది. 2024లో 15,206 మందికి రూ.184 కోట్లు, 2025లో 1,03,568 మందికి రూ.889 కోట్లు, 2026లో ఇప్పటి వరకు 17,466 మందికి రూ.169 కోట్లతో 1,36,240 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం సాయం చేసింది. ఇప్పుడు తెలుగు సంవత్సరాదిన అదే ఒరవడిని కొనసాగిస్తూ... మరో 6,787 మందికి ప్రయోజనం చేకూర్చే రూ.55.63 కోట్ల విడుదల చేస్తూ ఫైల్ ముఖ్యమంత్రి సంతకం చేశారు. ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ, పేదల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు వారి వైద్యపరమైన అవసరాల నిమిత్తం నిధులకు లోటు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వైద్యం చేయించుకుని ఆర్థిక ఇబ్బందులు పడుతోన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధితో ఆర్థిక ఇబ్బందులు తొలుగుతున్నాయి.అంతముందు క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉగాది సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు టీటీడీ, దుర్గగుడి అర్చకులు ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి, దుర్గగుడి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ పాల్గొన్నారు.

యుపిలో ఉగ్రనెట్‌వర్క్ కుట్రభగ్నం!

లక్నో, మార్చి 19: భారత్‌లో ఉగ్రవాద దాడులు జరిపేందుకు కుట్ర పన్నుతున్న ఓ ముఠా పట్టుబడింది. పుణ్యక్షేత్రాలు, కీలక ప్రదేశాల ఫొటోలు, వీడియోలు, లొకేషన్ వివరాలు సరిహద్దు అవతల ఉన్న పాకిస్థాన్ హ్యాండ్లర్లకు సోషల్ మీడియా ద్వారా పంపుతున్నారనే ఆరోపణలపై పాక్ ఆధారిత గ్యాంగ్‌స్టర్ నెట్‌వర్క్‌కు చెందిన ఇద్దరు అనుమానితులను పోలీసులు అరెస్ట్ చేశారు. యుపిలోని హాపుడ్ మొఘల్ గార్డెన్‌లో ఉన్న ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ వద్ద ఇద్దరు యువకులను అరెస్టు చేసినట్లు పోలీసులు గురువారం మీడియాకు వెల్లడించారు. అరెస్టు అయిన యువకులు ఒక ఆలయం, ఢిల్లీ కాలనీకి సంబంధించిన ఫొటోలు, వీడియోలు, లొకేషన్స్‌ను సోషల్ మీడియా ద్వారా ఒక పాకిస్థానీ గ్యాంగ్‌కు పంపుతున్నారని ఐబీ నుంచి తమకు సమాచారం అందిందని పేర్కొన్నారు. ఈ మేరకు తాము ఇద్దర్ని అరెస్ట్ చేశామని వెల్లడించారు. ఢౌలానాలోని మొఘల్ గార్డెన్‌లో ఉన్న ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ వద్ద ఇద్దరు యువకులను అరెస్టు చేశాం. అరెస్టు అయిన ఇద్దరు అనుమానితులలో ఒకరు మొఘల్ గార్డెన్‌కు చెందిన సలీం రాణా కుమారుడు అజీమ్ రాణా, మరొకరు మేరఠ్ జిల్లాలోని జై గ్రామానికి చెందిన నౌషాద్ కుమారుడు ఆజాద్ రాజ్‌పుత్. రాణా దిల్లీలోని ఒక మాల్‌లో డ్రైఫ్రూట్ స్టాల్ నడుపుతున్నాడు. రాణాకు బంధువైన రాజ్‌పుత్ గురుగ్రామ్‌లోని ఒక పైపుల ఫ్యాక్టరీలో కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నాడు. వారిద్దరి దగ్గర నుంచి రెండు ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నామని హాపుడ్ ఎస్పీ కున్వర్ జ్ఞానంజయ్ సింగ్ తెలిపారు. గాజియాబాద్‌లోని కౌశాంబి పోలీసులు ఆరుగురు యువకులను ఇటీవలే అరెస్టు చేశారు. దేశవ్యాప్తంగా 50 ప్రదేశాలలో రహస్య సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి వారు ప్రణాళికలు వేసినట్లు దర్యాప్తులో తేలింది. ఈ కెమెరాలలో ఒకటి హరియాణాలోని సోనిపత్ రైల్వేస్టేషన్‌లోని ప్లాట్‌ఫామ్ నంబర్ 3 దగ్గర ఉన్న హై వోల్టేజ్ విద్యుత్ లైన్ స్తంభానికి నిందితులు అమర్చారు. ఈ క్రమంలో ఐబీ, ఎన్ఐఏ, ఇండియన్ రైల్వేస్ అధికారుల పర్యవేక్షణలో గాజియాబాద్ పోలీసులు బుధవారం (మార్చి 18) ఆ స్తంభం నుంచి రహస్య సీసీటీవీ కెమెరాను స్వాధీనం చేసుకున్నారు. ఈ మొత్తం నెట్‌వర్క్‌లో ప్రమేయం ఉన్న వ్యక్తు లందరినీ గుర్తించడానికి, ఈ ఆపరేషన్ వెనుక ఉన్న కచ్చితమైన ఉద్దేశ్యాన్ని నిర్ధా రించడానికి ఆర్పీఎఫ్, గాజియాబాద్ పోలీసు లు, నిఘా సంస్థలు ప్రస్తుతం దర్యాప్తు చేపడుతున్నాయి.

వారం - వర్జ్యం

20-03-2026, శుక్రవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, శుక్లపక్షం, ఉత్తరాభాద్ర కార్తె
విదియ రా.2.30
రేవతి రా.2.25
వర్జ్యం : మ.3.15-సా.4.44
దు.ఉ.8.36-ఉ.9.24, మ.12.39-మ.1.27
శుభసమయం: ఉ.9.35-10.15
రాహుకాలం - ఉ.10.30-12.00

వార్తాఫలం

మేషం: ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

వృషభం: నూతన పెట్టుబడులలో తొందరపాటు నిర్ణయాలు వద్దు. దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊపిరిపీల్చుకుంటారు.

మిథునం: సంగీత, సాహిత్యాలపట్ల ఆసక్తి చూపుతారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం. ఉద్యోగులకు ఐదిలీలు.

కర్కాటకం: బ్యాంకింగ్ వ్యవహారాలకు ఎక్కువ సమయం కేటాయించవలసివస్తుంది. వ్యాపారంలో అభివృద్ధిని సాధిస్తారు.

సింహం: భూమి కొనుగోలు మొదలైన విషయాలు నెమ్మదిగా సానుకూల పడతాయి. మిత్రుల కలయిక.

కన్య : విదేశీయాన, కంప్యూటర్, విద్య మరియు తత్సంబంధమైన వాటికి వ్యూహాలు అనుకూలంగా ఉంటాయి.

తుల : సున్నిత వ్యవహారాలలో ఓర్పును చూపడం వలన లాభపడుతారు. దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊపిరిపీల్చుకుంటారు.

వృశ్చికం: ఉద్యోగములలో బదిలీ వేటువున్నా ఉన్నత పదవీప్రాప్తి సూచనలు ఉన్నాయి. అన్నీ సానుకూలంగా ఉంటాయి.

ధనుస్సు: గృహ సంబంధమైన విషయాలు అనుకూలంగా, ప్రోత్సాహకరంగా వుంటాయి. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

మకరం: ఇరుగుపొరుగు వారితో భేదాభిప్రాయాలు చెప్పుకోదగిన సంఘటనలు కాక పోయినా కొంత అసౌకర్యాన్ని కలుగచేస్తాయి.

కుంభం: సాంకేతిక వైద్య రంగములలో వినూత్నమైన మీ ఆలోచనలు ప్రజాదరణను, ప్రభుత్వ ఆమోదమును పొందుతాయి.

మీనం: తెలివితేటలను పదునుపెట్టి వ్యాపార లావాదేవీలలో లాభపడుతారు. బంగారు ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఇది ఉగాది సంకల్పం

>> ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. కొందరు స్వార్థంతో తల్లికి, చెల్లెలికి ఆస్తులు ఇవ్వని వ్యక్తులు కూడా ఉంటారని ఎద్దేవా చేశారు. అందుకే మళ్లీ ఉమ్మడి కుటుంబాలు ఉండేలా చర్యలు చేపట్టాలని ఆలోచన చేస్తున్నట్లు వివరించారు. 5 కోట్ల మంది తెలుగు ప్రజలందరి జీవన ప్రమాణాలు మెరుగు పర్చటం కోసమే తాను పనిచేస్తున్నట్లు స్పష్టం చేశారు. గత పాలకులు పోలవరం నిర్వాసితులకు పైసా కూడా పరిహారం ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని ప్రాంతాలు సస్యశ్యామలం కావాలంటే పోలవరం పూర్తి కావాలన్నారు. 30,607 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేటు రంగంలో 6.28 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు. పరాభవ నామ సంవత్సరంలో తెలుగు జాతి కీర్తి ప్రతిష్టలు ప్రపంచానికి చాటిచెప్పేలా సంకల్పం చేద్దామని పిలుపునిచ్చారు.దేవతల రాజధాని అమరావతి తరహాలో ప్రజా రాజధాని అమరావతి అభివృద్ధి చెందాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అమరావతితో పాటు అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటామని స్పష్టం చేశారు. 2024కు ముందు ఐదేళ్లు ఎవరూ సంతోషంగా పండుగలు కూడా జరుపుకునే పరిస్థితి లేదని విమర్శించారు. ఒక వ్యక్తి కారణంగా ఎక్కడ చూసినా భయం, విధ్వంసం, దారుణాలు జరిగాయని మండిపడ్డారు. సంపద కొందరికే పరిమితం కాకుండా అందరూ బాగుండాలనే ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. మన పండుగలు, ఆచారాల్లోనే సైన్సు ఉందని, వాస్తు శాస్త్రాలు,సూర్యనమస్కారాలు ,. ఆచారాలు ఇలాంటివే అని వివరించారు.

సమాజంలో అట్టడుగున ఉండిపోయిన వారిని పేదరికం నుంచి బయటపడేసేలా జీరో పావర్టీ కార్యక్రమం పీ4 చేపట్టామని అన్నారు. పేదల జీవన ప్రమాణాలు పెంచేలా దీనిని అమలు చేస్తున్నట్టు వివరించారు. సమాజంలో సంపన్నులైన 10 శాతం మంది అట్టడుగున ఉన్న 20 శాతం మందిని ఆదుకునేలా పీ4 చేపట్టామని తెలిపారు. తాను పనిచేసేది 5 కోట్ల మంది రాష్ట్రప్రజల కోసమని.. అందరి జీవన ప్రమాణాలు మెరుగుపర్చటం కోసమేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి కోసం విశాఖ, తిరుపతి, అమరావతి కేంద్రాలుగా ప్రాంతీయ ఎకనామిక్ కారిడార్లు తీసుకువచ్చామని అన్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారులు, రైల్వేలైన్లు అనుసంధానం చేసి లాజిస్టిక్స్ వ్యవస్థను తీర్చిదిద్దుతున్నట్టు వివరించారు. ప్రజా రాజధాని అమరావతి అద్భుతంగా అభివృద్ధి సాధించేలా ప్రణాళికలు చేశామని ముఖ్యమంత్రి తెలియచేశారు. తాను అందరివాడిగా ఉండాలని కోరుకుంటున్నానని కొందరు దుష్టులు ఏమార్చే కుట్రలు చేస్తారని వారి నుంచి అప్రమత్తంగా ఉండాలని సీఎం అన్నారు. కూటమి ప్రభుత్వం యువతకు హామీ ఇచ్చినట్టుగానే 20 లక్షల ఉద్యోగాల కల్పనకు సంకల్పం చేశామన్నారు. ఉగాదిని పురస్కరించుకుని 10,060 ఉద్యోగాలను ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ చేసేందుకు జాబ్ క్యాలెండర్ జారీ చేశామని తెలిపారు. మే 15 నుంచి అక్టోబరు వరకూ వివిధ నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. గత 21 నెలల్లో 15,940 మంది టీచర్లకు మెగాడీఎస్సీ ద్వారా ఉద్యోగాలు కల్పించామని, 5757 మంది పోలీసు కానిస్టేబుళ్ల నియామకాలు చేశామన్నారు. ఇప్పటి వరకూ 30,607 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఇక ప్రైవేటు రంగంలో 6.28 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయని వివరించారు. కంజ్యూమర్ జస్టిస్ లో ఏపీ అగ్రస్థానంలో ఉందని ఓ నివేదిక వచ్చిందని.. వినియోగదారులందరికీ న్యాయం జరిగేలా చూస్తున్న రాష్ట్రంగా ఏపీ ముందంజలో ఉందన్నారు. 2047 నాటికి వెల్త్, హెల్త్, హ్యాపీ సొసైటీగా ఏపీ మారాలంటే అన్ని రంగాల్లోనూ రాష్ట్రం ముందుండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పరాభవ నామ సంవత్సరంలో తెలుగు జాతి కీర్తి ప్రతిష్టలు ప్రపంచానికి చాటిచెప్పేలా సంకల్పం చేద్దామని సీఎం పిలుపునిచ్చారు.

విదేశాల్లో మన సంస్కృతికి తెలుగువారే బ్రాండ్ అంబాసిడర్లు..

సమీప భవిష్యత్తులో పూర్తిస్థాయి సాంకేతికతతో పాలన జరిగే అవకాశం ఉంటుందని, వాతావరణం, ప్రకృతి వైపరీత్యాలు ఇలా వేర్వేరు పరిస్థితులు అప్పటికప్పుడు అధ్యయనం చేసి దానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే పరిస్థితి వచ్చేసిందన్నారు. 30 ఏళ్ల క్రితమే తాను ఐటీ విప్లవాన్ని ఊహించి టెక్నాలజీని ప్రోత్సహించానని తద్వారా చాలా మంది జీవితాల్లో మార్పు వచ్చిందని అన్నారు. నాడు తీసుకున్న నిర్ణయంతోనే హైదరాబాద్ ఇప్పుడు నాలెడ్జి ఎకానమీగా ఎదిగిందన్నారు. ఇప్పుడు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం టెక్నాలజీ, డేటా సెంటర్ల గురించి చర్చిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. మన సంస్కృతీ సంప్రదాయాలు నేర్వే విలువలను గౌరవించాలని.. ఇక్కడ ఉండే మనకంటే విదేశాల్లోని ప్రవాస తెలుగు వారు వాటికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారారన్నారు. తెలుగు జాతిని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టటమే తన సంకల్పమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ఐటీ జీవనోపాధి కల్పిస్తే, సంస్కృతి సంప్రదాయాలు విలువలు పెంపొందిస్తాయి

విలువలు పతనమైన రోజు జీవితాలు భ్రష్టు పడతాయని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ఐటీ జీవనోపాధి కల్పిస్తే, సంస్కృతి సంప్రదాయాలు విలువలు పెంపొందిస్తాయని స్పష్టం చేశారు. ఈ ఏడాది 38 మందికి కళారత్న అవార్డులు, 122 మంది ఉగాది పురస్కారాలకు ఎంపికయిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు సంస్కృతి వినూత్నం, పండుగలు విభిన్నం, ప్రకృతిని ఆరాధన, ఆరోగ్యకరమైన జీవన విధానానికి ఇవి ప్రతీకలు అని వివరించారు. ప్రస్తుతం 65 శాతం మేర నీటి నిల్వలు మన రిజర్వాయర్లలో ఉన్నాయన్నారు. మే 15 తేదీనే సాగుకు నీరు విడుదల చేస్తామని నారు మళ్లు వేసుకోవాలని ముందే చెప్పిన ప్రభుత్వం తమదని స్పష్టం చేశారు.కాగిత రహిత పాలనలో భాగంగా సెల్ ఫోన్ ద్వారా రాష్ట్రాన్ని పాలించేలా సాంకేతికతను అందిపుచ్చుకుంటున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఈ ఏడాది ఏ విధంగా సిద్ధం కావాలో అందుకనుగుణంగా సన్నద్ధమై ముందుకు సాగేలా కార్యాచరణ రూపొందించామని వివరించారు. పరాభావ నామ సంవత్సరం అన్ని విధాల బాగుండాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు కలయిక అయిన ఉగాది పచ్చడి జీవితాలను ప్రతిబింబిస్తుందని తెలిపారు. షడ్రుచులు మాదిరే జీవితంలో కష్టసుఖాలను ఎదుర్కోవాలన్నారు. ముఖ్యమంత్రిగా మూడుసార్లు ముచ్చటగా గోదావరి, కృష్ణా పుష్కరాలు నిర్వహించే అవకాశం తనకు లభించిందని చెప్పారు. నీటి భద్రత, ప్రకృతి పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని స్పష్టం చేశారు. మార్చి నాటికి అన్ని జలాశయాలు కలకళలాడేలా నీటి భద్రతకు ప్రాధాన్యం ఇచ్చామని వివరించారు.

రాష్ట్రానికి ఆర్థిక ప్రగతి ప్రజలకు సుఖ శాంతులు - మాడుగుల నాగఫణిశర్మ..

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ పంచాంగ పఠనం చేశారు. శ్రీ పరాభవ నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వానికి విజయం సిద్ధిస్తుందని పేర్కొన్నారు.ప్రభుత్వం సంకల్పించిన ప్రతీదీ ఫలిస్తుందని స్పష్టం చేశారు. తెలుగు వారు ఏ రంగంలో ఉన్నా అగ్రస్థానంలో ఉండాలన్న ముఖ్యమంత్రి సంకల్పం నెరవేరుతుందని వివరించారు.

ప్రయాగ్‌రాజ్‌లో గురువారం నవరాత్రి పండుగ మొదటి రోజున గంగా నది తీరంలో పుణ్యస్నానాలు చేస్తున్న భక్తులు

అప్రకటిత ఎమర్జెన్సీ ప్రకటిస్తున్న కేంద్రం

బెంగాల్ సిఎం మమతా బెనర్జీ ధ్వజం

కోల్‌కత్తా, మార్చి 19: ఎన్నికల ప్రకటనకు ముందే 50 మందికి పైగా ఉన్నతాధికారులను బదిలీ చేయడం అప్రకటిత ఎమర్జెన్సీలా ఉందని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ధ్వజమెత్తారు. సోషల్‌మీడియాలో స్పందించిన మమతా బెనర్జీ, ఆ చర్యలు పరిపాలనా అవసరాల వల్ల కాకుండా రాజకీయ ఒత్తిడి కారణంగానే జరుగుతున్నాయని ఆరోపించారు. ఈసీ బెంగాల్‌ను ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకోవడం ఇదివరకెన్నడూ చూడని విషయమని, ఇది చాలా ఆందోళనకర పరిణామమని ఆమె అన్నారు. చీఫ్ సెక్రటరీ, హోమ్ సెక్రటరీ, డీజీపీ, అదనపు డీజీలు, ఐజీలు, డీఐజీలు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వంటి కీలక పోస్టుల్లో ఉన్న అధికారులను ఒక్కసారిగా బదిలీ చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు విఘాతం కలిగిస్తుందని మమతా అభిప్రాయపడ్డారు. ఈ చర్యలు రాజ్యాంగ సూత్రాలను దెబ్బతీస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఇది పరిపాలనాపరమైన చర్య కాదని,అత్యున్నత స్థాయి రాజకీయ జోక్యం. స్వతంత్రంగా ఉండాల్సిన సంస్థలను సొంతానికి ఉపయోగించుకోవడం రాజ్యాంగంపై నేరుగా దాడి చేసినట్లేనని మమతా విమర్శించారు. అదేవిధంగా, ఎన్నికల అదనపు ఓటరు జాబితాల విడుదలలో ఆలస్యం జరుగుతుండటంపై కూడా ఆమె తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా ఈసీ వ్యవహరిస్తోందని ఆమె ఆరోపించారు. దీనివల్ల ప్రజల్లో అనిశ్చితి నెలకొంటోందని పేర్కొన్నారు. బీజేపీ ఎందుకు ఇంత ఆతురుతగా వ్యవహరిస్తోంది ఐబీ, ఎస్టీఎఫ్, సీఐడీ వంటి కీలక భద్రతా సంస్థల అధికారులను కూడా ఎంపిక చేసి బదిలీ చేస్తున్నారని మమతా అన్నారు. దీని వల్ల రాష్ట్ర పరిపాలనా వ్యవస్థ బలహీనపడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. బెంగాల్ ప్రజలను ఎందుకు ఇలా లక్ష్యంగా చేసుకుంటోంది. స్వాతంత్రం వచ్చిన 78 సంవత్సరాల తర్వాత కూడా ప్రజలు తమ పౌరసత్వాన్ని నిరూపించుకోవాల్సిన పరిస్థితి ఎందుకంటూ మమత ప్రశ్నించారు. ఒకవైపు అధికారులను విధుల నుంచి తొలగించి, మరోవైపు వారినే ఎన్నికల పరిశీలకులుగా నియమించడం ఈసీ చర్యల్లో విరుద్ధతను చూపుతోందని ఆమె విమర్శించారు. సిలిగురి, బిధన్‌నగర్ వంటి నగరాల్లో పోలీసు నాయకత్వం తాత్కాలికంగా లేకపోవడం భద్రతా లోపానికి దారితీస్తుందని ఆమె అన్నారు. ఈ పరిస్థితిని అన్‌డిక్లేర్డ్ ఎమర్జెన్సీగా పేర్కొన్న మమతా, ఇది యాదృచ్ఛికం కాదని, ఒక ప్రణాళికాబద్ధమైన చర్య అని ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా సంస్థల దుర్వినియోగం ద్వారా బంగాల్‌పై నియంత్రణ సాధించేందుకు చేస్తున్న ప్రయత్నమని ఆమె అన్నారు.

88 మందితో బిజెపి అభ్యర్థుల జాబితా

గువాహతి, మార్చి 19: అస్సాం అసెంబ్లీ ఎన్నికల కు సంబంధించి బీజేపీ తన అభ్యర్థుల తొలి జాబితా ను విడుదల చేసింది. మొత్తం 88 మంది అభ్యర్థుల పేర్లను పేర్కొంది. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ జాలుక్‌బారీ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారు. ఇది ఆయనకు కంచుకోటగా మారింది. 2001, 2006, 2011, 2016, 2021 ఎన్నికల్లో హిమాంత ఇక్కడి నుంచే విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన కీలక నేతల పేర్లు కూడా తాజా జాబితాలో ఉన్నాయి. ఇటీవల బీజేపీలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభాగం మాజీ అధ్యక్షుడు భూపేన్ కుమార్ బోరా బిహ్పురా నియోజకవర్గం నుంచి బరిలోకి దిగారు. ఇక బుధవారం కాంగ్రెస్‌ను వీడి కాషాయం కండువా కప్పుకున్న ప్రద్యుత్ బోర్డోలోయ్ డిస్పూర్ నుంచి పోటీ చేయనున్నారు. కాగా 126 అసెంబ్లీ స్థానాలు ఉన్న అస్సాంలో ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుంది. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి.

యానిమేషన్ పితామహుడు, డోరేమాన్ సృష్టికర్త కన్నుమూత

టోక్యో, మార్చి 19: ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది చిన్నారులను తన యానిమేషన్‌తో అలరించిన ప్రముఖ దర్శకుడు షిబాయామా సుటోము (84) కన్నుమూసారు. గత కొంతకాలంగా ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో పోరాడుతున్న ఆయన, ఈనెల 6న తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆయన సహవ్యవస్థాపకుడిగా ఉన్న అజియాడో యానిమేషన్ వర్క్స్ స్టూడియో మార్చి 17, 2026న అధికారికంగా ప్రకటించింది. షిబాయామా సుటోము పేరు వినగానే అందరికీ గుర్తొచ్చేది డోరేమాన్. 1979లో ఈ సిరీస్‌కు దర్శకత్వం వహించడ

20-03Pg3exHMNWJQET 3_20-03Pg3exHMNWJQET.qxd 19/Mar/26 11:39 PM Page 1

తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్

విజయవాడ,మార్చి19,ప్రభాతవార్తప్రతినిధి: తెలుగు ప్రజలకు శ్రీపరాభవ నామ సంవత్సరం ఉగాది పండుగను జరుపు కొంటున్న. సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ , హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు ప్రధాని నరేంద్ర మోదీ తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా ఆయన ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు పంచుకున్నారు. ఉగాది పండుగతో అందరి జీవితాల్లో కొత్త శక్తి ప్రారంభమవుతుందన్నారు. ఈ ఏడాది కూడా ప్రజలందరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, విజయాలతో నిండాలని ఆకాక్షించారు. శ్రీ పరాభవ నామ సంవత్సరం అందరికీ శుభప్రదంగా ఉండాలని ప్రధాని మోదీ కోరుకున్నారు. పరాభవ నామ సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని సీఎం చంద్రబాబు నాయుడు కోరుకున్నారు. పేదరికం లేని సమసమాజం నిర్మాణానికి పీ4, వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందరు అందిపుచ్చుకోవాలని తెలిపారు. ఉగాది తెలుగువారికి ఆరోగ్యం, అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించాలనన్నారు. తెలుగు ప్రజలందరికి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పరాభవ నామ సంవత్సర పేరిట

మన ముందుకు వస్తుందని తెలుగు ప్రజలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. పరాభవో న జ్ఞాతవ్యఖి అంటే పరాభవానికి దారి తీసే పనులు చేయవద్దని పెద్దలు చెబుతుంటారన్నారు. పెద్దల మాటలు పాటిస్తూ జాగ్రత్త వహించడమే మన విధని చెప్పారు. ఉగాది పండుగతో ప్రజలందరి జీవితాల్లో ఆరోగ్యం, అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు. తెలుగు సంవత్సరాది శ్రీ పరాభవ నామ ఉగాది సందర్భంగా అందరికీ సర్వశుభాలు కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజా సంక్షేమం, రాష్ట్ర ప్రగతిలో దేశంలోనే అగ్రస్థానంలో మన ఆంధ్రప్రదేశ్ ఉండాలని మనస్ఫూర్తిగా కోరు కుంటున్నట్లు చెప్పారు. అందరి ఇళ్లల్లో ఆయురారోగ్య ఆనందాల ఉత్సవం తీసుకొచ్చే ఉగాది సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.చైత్ర శుద్ధ పాడ్యమి, పరాభవ నామ సంవత్సరం సందర్భంగా అందరికీ హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పచ్చడిలోని షడ్రుచుల వలే జీవితం కూడా అనేక పరిస్థితుల సమ్మేళనం అనే సంకేతాన్ని అందరూ అర్థం చేసుకొని ధైర్యంతో, ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగి జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలని కోరారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని తెలుగు వారందరికీ ఉగాది శుభాకాంక్షలు చెప్పారు.

అసత్యాలతో ప్రజలను మోసగిస్తున్న సిఎం చంద్రబాబు : మాజీ ముఖ్యమంత్రి జగన్

వైయస్సార్‌సిపి కార్యాలయంలో ఘనంగా పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు - రాష్ట్ర ప్రజలకు వైయస్ జగన్ ఉగాది శుభాకాంక్షలు - ఈ ఏడాది విపక్షానికి మంచి భవిష్యత్తు ఉందన్న పంచాంగం శ్రవణం చేసిన పిడపర్తి భాస్కర సుబ్రమణ్యశాస్త్రి

జగన్ దంపతులకు వేదాశ్శీస్సులు అందిస్తున్న పండితులు

విజయవాడ,మార్చి19,ప్రభాతవార్తప్రతినిధి: వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. .ఉగాది వేడుకలకు మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్, వైయస్ భారతి దంపతులుహాజరయ్యారు.సాంప్రదాయ పంచెకట్టు, భుజాన కండువాలో ఉగాది వేడుకలకు వైయస్ జగన్ హాజరయ్యారు.ఉగాది వేడుకలు, పంచాంగ శ్రవణం కార్యక్రమానికి వచ్చిన వైయస్ జగన్ దంపతులకు పూర్ణకుంభంతో వేద పండితులు స్వాగతం పలికారు.ఉగాది వేడుకల కోసం పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక వేదిక ఏర్పాటు. పూజా మందిరంలా వేదికను రూపొందించారు. శాస్త్రోక్తంగా పూజ తర్వాత .జగన్ దంపతులకు పండితులు వేదాశ్శీస్సులు అందించారు.పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని పిడపర్తి భాస్కర సుబ్రమణ్యశాస్త్రి వినిపించారు.నూతన సంవత్సరంలో విపక్ష బల గణీయంగా మారుతుందని తెలిపారు. రాజకీయ పరిణామాల్లో నూతన మార్పులు చోటు చేసుకుంటాయని తెలిపారు.మాజీ సీఎం జగన్ రాజకీయంగా ఉజ్వల భవిష్యత్తు ఉండదని వెల్లడించారు.పంచాంగ శ్రవణం అనంతరం జగన్ మాట్లాడుతూ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరితో పాటు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పార్టీ నేతలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఇంకా రెండు తెలుగు రాష్ట్రాలలో సంవత్సరాది పర్వదినాన్ని ఘనంగా జరుపుకుంటున్న అందరికీ వైయస్ జగన్, హృదయపూర్వకంగా పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.రాష్ట్ర ప్రజలను ప్రభుత్వం తప్పుద్రోవ పట్టిస్తుందని వ్యాఖ్యానించారు.తమ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ఇప్పటి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రజలు వాస్తవాలు గమనిస్తుందన్నారు.దేవుడిని కుడా రాజకీయాలకు ఇప్పటి ప్రభుత్వం వాడుకుంటుందన్నారు.ఆడబిడ్డలకు రక్షణ లేకుండా పోయిందన్నారు.మత్తులో ఆ పార్టీ నేతలు జోగుతున్నారు.అసత్యాలతో సీఎం చంద్రబాబు ప్రజలను మోసగిస్తున్నారన్నారు. ఉగాది వేడుకలకు పార్టీ ముఖ్యనేతలు, నాయకులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

కోనలో వైభవంగా పరాభవ నామ సంవత్సర వేడుకలు

- ముగ్గురు అర్చకులకు ఉగాది పురస్కారాలు

రాపూరు (నెల్లూరు), మార్చి 19, ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో గురువారం నూతన తెలుగు సంవత్సర(ఉగాధి), పరాభవ నామ సంవత్సర వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం 4 గంటలకు శ్రీవార్లకు పట్టువస్త్రాల సమర్పణ, 4.10కి శ్రీవార్లకు అభిషేకం, 5 గంటలకు పూలాంగీ సేవ,బంగారు గరుడ వాహన సేవ, 10.30కి పంచాంగ శ్రవణము, 11 గంటలకు శ్రీవారి కళ్యాణం నిర్వహించారు. సాయంత్రం గోనుపల్లి గ్రామంలో స్వామి వారికి ఉగాధి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉగాధి పురస్కారములలో బాగంగా అర్చక స్వాములకు ఒక్కొక్కరికి రూ.10116 చోప్పున పారితోషకాన్ని అందజేసి వారికి శాలువా కప్పి, స్వామి వారి చిత్రపఠాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు.

మన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవాలి : మంత్రి కొల్లు రవీంద్ర

గన్నవరం(కృష్ణా), మార్చి 19, ప్రభాతవార్త : భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖా మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. గురువారం ఉదయం కృష్ణా జిల్లాకేంద్రమైన మచిలీపట్నంలో బచ్చుపేట వెంకటేశ్వరస్వామి కళ్యాణ మండపంలో దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం శ్రీపరాభవనామ సంవత్సర ఉగాదివేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది రోజున పంచాంగ శ్రవణం ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు. పూర్వకాలంలో ఋషులు ఆయా కాలాల వాతావరణ పరిస్థితులను అంచనావేసి, ఏఏ పంటలకు అనుకూల వాతావరణం ఉంటుందో ఉగాదిరోజున పంచాంగశ్రవణం ద్వారా తెలియచేసేవారన్నారు. దీనిని బట్టి రాజ్యాధినేతలు రైతులకు సూచనలు ఇచ్చేవారని

ఉగాది వేడుకల్లో ప్రసంగిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, పక్కనే ఆర్టీసి చైర్మన్ కొనకళ్ల నారాయణ, కలెక్టర్ బాలాజీ తదితరులు

తెలిపారు. నాగరిక ప్రపంచంలో శాస్త్రవిజ్ఞానం అభివృద్ధి చెందటంతో ప్రకృతి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొంటున్నామన్నారు. శాస్త్రవిజ్ఞానం ఎంతగా అభివృద్ధి చెందినా పంచాగాన్ని మాత్రం ప్రజలందరూ విశ్వసిస్తారని పేర్కొన్నారు. సర్వమతాలను గౌరవింటం మన సనాతనధర్మం సంప్రదాయం అన్నారు. ఇటీవల ముస్లిం సోదరులకు ముఖ్యమంత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారని, క్రైస్తవులకు ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించిన సంగతిని ఈసందర్భంగా మంత్రి గుర్తుచేసారు. తమ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అభివృద్ధివైపు దూసుకు పోతుందన్నారు. వచ్చే పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. బందరు ఓడరేవు నిర్మాణం కూడా పూర్తిచేసే విధంగా నిర్మాణ పనులను వేగవంతం చేసినట్లు మంత్రి చెప్పారు. రాజధాని అమరావతిలోనూ నిర్మాణాలు జోరందుకున్నాయని వివరించారు. రాష్ట్రఅభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని మంత్రి రవీంద్ర విజ్ఞప్తి చేసారు. జిల్లాకలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ తీపి, చేదు, కలయిక ఉగాది పచ్చడిలా జీవితంలో కూడా కష్టాలు, నష్టాలు, ఆనందాలు, లాభాలు ఉంటాయన్నారు. అన్నింటినీసమానంగా అంగీకరించాలన్నారు.

అణుయుద్ధం కంటే ప్రమాదకరమైనది కణయుద్ధం: గెంటేల వెంకటరమణ

- శ్రీగురుధామ్ ధర్మక్షేత్రంలో శాస్త్రోక్తంగా ఉగాది వేడుకలు

సద్గురు పల్లకీసేవ వేడుకలో ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

జగ్గయ్యపేట, మార్చి 19, ప్రభాతవార్త : దినదిన ప్రవర్ధమానమవుతున్న శాస్త్రవిజ్ఞాన పరిజ్ఞానం ప్రకృతికి విరుద్ధంగా, విపత్తుగా మారినప్పుడు ప్రకృతే తనను బాగుచేసుకుంటుందని ఈ క్రమంలో మానవాళికి సకల జీవరాశికి కొంత నష్టం వాటిల్లటమనేది సర్వసాధారణమని ఈ ఉగాది నుండి ఈ ప్రక్రియ కార్యరూపం దాల్చుతుందని డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం అంతర్జాతీయ పురస్కార గ్రహీత, ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ ప్రవచించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని బలుసు పాడు శ్రీగురుధామ్ ధర్మ క్షేత్రంలో గురువారం శివానందగురు కల్చరల్ ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీపరాభవ నామ ఉగాది పర్వదిన ఉగాది వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ధర్మప్రచారకులు ంటేల వెంకటరమణ- వసంతలక్ష్మి గురు దంపతులతోపాటు భక్తులందరూ సద్గురు సన్నిధానంలో సద్గురు శ్రీశివానంద భగవాన్ల ఆరాధన, శాంతిహోమం - పూర్ణా హుతి, భగవదారాధన కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం శ్రీగెంటేల వెంకట రమణ అనుగ్రహ భాషణచేస్తూ అణుయుద్ధం కంటే కణయుద్ధం అత్యంత ప్రమాదకరమైన దన్నారు. అణువులుగా విస్తరించివున్న సృష్టిలో ప్రతికణం కూడా కలుషితమవుతున్న పరిస్థితుల వల్ల తీవ్రగడ్డు పరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తుందన్నారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ వరకు విశ్వవ్యాప్తంగా ప్రతికూల పరిస్థితులు నెల కుంటాయని గ్రహగతులు సూచిస్తున్నాయన్నారు. నిరంతరం అప్రమత్తతతో ధర్మంపట్ల శ్రద్ధ, నిష్ఠ కలిగివుండటం ద్వారా విపత్తుల నుండి రక్షణ పొందవచ్చునన్నారు. సరైన దృక్పథం కలిగి వుండటం ద్వారా రాశులు శుభఫలితాలను ఇస్తాయని, కాలం మన చేతిలో లేదని చెప్పేదే పంచాంగమన్నారు. ప్రకృతితో సహజీవనంచేస్తూ పరోపకార గుణంతో ధర్మంగా ప్రవర్తించేవారి జాతక దోషాలు పరిహారం అవుతాయని, గ్రహాలు సైతం అనుగ్రహాలుగా మారుతాయని ప్రవ చించారు. అనంతరం శాంతి హోమం, పూర్ణా హుతి నిర్వహించారు. కార్యక్రమాల్లో జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ప్రముఖులు శ్రీరాం ధనుంజయ, ఎస్‌జిఎస్ కళాశాల ప్రధాన కార్యదర్శి, హైకోర్టు న్యాయవాది గెంటేల అశోక చక్రవర్తి, సిఐ వెంకటేశ్వర్లు పలు ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాజగోపాల్ సద్గురు పల్లకీసేవ, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భాగస్వామి అయ్యారు.

'నా ఛాంప్‌తో కలిసి ఉగాది జరుపుకుంటున్నా మంత్రి లోకేష్

విజయవాడ,మార్చి19,ప్రభాతవార్తప్రతినిధి: తెలుగు వారి కొత్త సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని సందర్భంగా ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన కుటుంబంతో కలిసి వేడుకలు జరుపుకున్నారు. తన కుమారుడు దేవాన్ష్‌తో కలిసి ఉగాది సంబరాలు చేసుకున్నట్లు సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ఈ మేరకు దేవాన్ష్‌తో కలిసి పూజలు చేస్తున్న ఫొటోలను ఆయన పంచుకున్నారు."నా ఛాంప్‌తో కలిసి ఉగాది జరుపుకుంటున్నాను" అంటూ లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ కొత్త ఏడాదిలో చేదు అనుభవాలు తగ్గి, తీపి జ్ఞాపకాలు ఎక్కువగా ఉండాలని ఆకాంక్షించారు. పండగ సందర్భంగా తన కఠినమైన డైట్‌ను ఒక రోజు పక్కన పెట్టి, పండగ భోజనాన్ని ఆస్వాదించబోతున్నట్లు సరదాగా వ్యాఖ్యానించారు. ప్రస్తుతం లోకేశ్ పంచుకున్న ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు, నెటిజన్లు లోకేశ్‌కు, ఆయన కుటుంబ సభ్యులకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. అటు, నారా లోకేశ్ అర్ధాంగి నారా బ్రహ్మణి కూడా తెలుగు ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. "తెలుగు వారందరికి శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు. మీరు మీ కుటుంబ సభ్యులు ఈ సంవత్సరం అంతా సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఆనందం గా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. ఉగాది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు. మన సంస్కృతి. కష్టాన్ని సుఖాన్ని సమభావంతో తీసుకోవాలనే ఆలోచనకు వేదిక. మన తొలి పండుగ అయిన ఉగాది మీ జీవితంలో వెలుగులు నింపాలని కోరుకుంటున్నాను" అంటూ తన పోస్టులో పేర్కొన్నారు.

పిన్నెల్లి జైలు నుండి విడుదల - కార్యకర్తల్లో ఉత్సాహం

వెంకటాచలం (నెల్లూరు), మార్చి 19, ప్రభాతవార్త : మాజీ శాసనసభ్యులు పిన్నెల రామకృష్ణారెడ్డికి ఎట్టకేలకు కోర్టు బెల్ మంజూరు చేసింది. బుధవారం ఉదయం 10 గంటల సమయంలో నెల్లూరు సెంట్రల్ జైలు నుండి జైలు అధికారులు పిన్నిల రామకృష్ణారెడ్డిని విడుదల చేశారు. పిన్నెలకు బేలు మంజూరు కావడంతో మాచర్ల పలనాడు నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు నెల్లూరు సెంటర్ జైలు వద్దకు చేరుకున్నారు. మాజీ మంత్రులు కాకాని గోవర్ధన్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఇంచార్జ్ ఆన్ విజయకుమార్ రెడ్డి, పిన్నిలకు జైలు వద్ద స్వాగతం పలికారు. 98 రోజుల తర్వాత పిన్నెలకు బేలు మంజూరు కావడంతో కార్యకర్తల ఉత్సాహం నెలకొంది. అక్కడినుంచి కాకాని ఇంటికి చేరుకున్న పిన్నెల రామకృష్ణారెడ్డి, కాకాని గోవర్ధన్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి, కొంతసేపు ఏకాంతంగా రాజకీయాలపై చర్చించుకున్నారు. అనంతరం కాకాని మాట్లాడుతూ ఎన్ని అక్రమ కేసులు బనాయించిన భయపడే ప్రసక్తే లేదని, అక్రమాలకు పాల్పడిన అధికారులు నాయకులు పై తిరిగి మూల్యం తప్పదని హెచ్చరించారు.

అన్నప్రసాదాలకు రూ.20లక్షలు విరాళం

తిరుమల,మార్చి 19ప్రభాతవార్తప్రతినిధి: నిరంతరాయంగా అందిస్తున్న అన్నప్రసాదాల ట్రస్ట్‌కు దాత తనవంతుగా 10లక్షలు, అలాగే ప్రాణ దానట్రస్ట్‌కు మరో 10లక్షలు రూపాయలు చెక్కులను గురువారం ఉదయం హైదరాబాద్ కు చెందిన సృజన్ జ్యూవెలరీ అధినేత రవికుమార్ టిటిడి చైర్మన్ బీ.ఆర్.నాయుడును కలసి అందజేశారు.

తిరుమల సమాచారం

ఉగాదిరోజు బంగారువాకిలిలో పంచాంగశ్రవణం

తిరుమల, మార్చి19ప్రభాత వార్తప్రతినిధి: తెలుగు నూతన సంవత్సరం పరాభవనామ "ఉగాది" పండుగ ఆస్థానం ఆనందనిలయంలోని వేంకటేశ్వరస్వామి కొలువైన బంగారు వాకిలిలో శాస్త్రోక్తంగా జరిపించారు. కలియుగప్రత్యక్షదైవం తిరుమలేశుని తెల్లవారుజామున 3గంటలకు సుప్రభాతంతో మేల్కొలిపారు. అనంతరం ఆలయ శుద్ధి చేసి, 6గంటలకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారికి ,విశ్వక్సేనుల వారికి విశేష సమర్పణ జరిపించారు. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు విమానప్రాకారం,ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశించారు. ఈ వైదిక కార్యక్రమాలు ముగిసిన తరువాత శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు ,ఉత్సవమూర్తులకు ఆగమోక్తంగా నూతన వస్త్రాలను ధరింపజేశారు. ఆ తరువాత ఆలయంలోపల బంగారువాకిలిలో తిధి,నక్షత్ర,వార,మాస, సంవత్సర రాశి ఫలాల పంచాంగ శ్రవణం జరిగింది. ఉగాది ఆస్థానాన్ని బంగారు వాకిలివద్ద ఆగమపండితులు, అర్చకులు ఆగమోక్తంగా నిర్వహించారు. దేశవిదేశాలలో తెలుగుప్రజలు ఉగాది పర్వదినం అంతా శుభాలు కలగాలని టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర ఆకాంక్షించారు. ఆలయ ప్రాకారం అంతటా పచ్చటి తోరణాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఈ వేడుకల్లో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ రవిచంద్ర, అదనపు ఇఒ సతీమణి,టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకుడు కిరణ్‌దీక్షితులు, ఆలయ పేష్కార్ రామకృష్ణ, విజిలెన్స్ వింగ్ విఎస్ఒ ఎన్టీవిరామ్‌కుమార్, విఎస్ఒ సురేంద్ర, ఆలయ ఏవిఎస్ఒ రాజశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగే ఆర్జితసేవలు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం రద్దయ్యాయి.

సింహ వాహనంపై కోదండరాముడు

తిరుపతి, మార్చి 19 ప్రభాతవార్తప్రతినిధి: టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలో ఉన్న కోదండరామస్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో గురువారం ఉదయం సింహ వాహనంపై కోదండరాముడు భక్తులకు దర్శనమిచ్చారు. సింహ రూప దర్శనంతో శక్తులన్నీ చైతన్యవంతమవుతాయి. సోమరితనం నశించి పట్టుదలతో ప్రవర్తించి సర్వత్రా విజయులమై ఆధిపత్యంతో రాణించే స్ఫూర్తి సిద్ధిస్తుంది. అజ్ఞానంతో ప్రవర్తించే దుష్టులను హరించడంలో నేను, నా వాహనమైన సింహం సమాన ప్రయత్నంతో ఉంటామని ఈ సింహ వాహనం ద్వారా స్వామివారు నిరూపిస్తున్నారు. అనంతరం ఉదయం 10.30 నుండి 11.30 గంటల వరకు పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంలతో ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా అర్చకులు నిర్వహించారు. రాత్రి 7 గంటలకు శ్రీరామచంద్రమూర్తి ముత్యపు పందిరి వాహనంపై విహరించి భక్తులను కనువిందు చేశారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న,ఆలయ ఇన్‌స్పెక్టర్లు సురేష్ బాబు,హరి కృష్ణ, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

టిటిడి ట్రస్ట్‌లకు రూ.17.55 లక్షలు విరాళం

తిరుమల,మార్చి 19ప్రభాతవార్తప్రతినిధి: ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానం నిర్వహిస్తున్న పథకాలు, ట్రస్ట్‌లకు దాతలు విరాళాలందిస్తున్నారు. గురువారం ఉగాది పర్వదినం పురస్కరించుకుని ఇద్దరు దాతలు తమవంతుగా 17.55 లక్షలు రూపాయలు విరాళమిచ్చారు. హైదరా బాద్ వాసి మధుశేషు టిటిడి శ్రీవేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్ట్‌కు 12.55లక్షలు , హైదరాబాద్ కు చెందిన ఆలపాటి సత్యదేవ్ బర్డ్ ట్రస్టుకు ఐదు లక్షలు రూపాయలు విరాళంగా అందించారు. దాతల తరఫున టిటిడి బోర్డు సభ్యుడు నన్నపనేని సదాశివరావు శ్రీవారి ఆలయంలోని రంగ నాయకుల మండపంలో టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్రకు విరాళాలడీడీలను అందజేశారు.

భక్తులకు మెరుగైన సౌకర్యాలకు మీరే సూత్రదారులు

- సేవకుల సూచనలు అమూల్యమన్న టిటిడి ఇఒ ముద్దాడ

తిరుమల, మార్చి 19 ప్రభాతవార్తప్రతినిధి: ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు విచ్చేస్తున్న భక్తులకు నిస్వార్థంగా సేవలందిస్తున్న శ్రీవారి సేవకులు భక్తుల సౌకర్యాల మెరుగుదలకు మీ సూచనలు కూడా ఇవ్వాలని టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర కోరారు. భక్తులకు ప్రత్య క్షంగా సేవ లందించే సేవకులు వారి సమస్యలను బాగా అర్థం చేసుకోగలరని, అందువల్ల వారు అందించే సూచనలు ఎంతో విలువైనవని ఇఒ పేర్కొన్నారు. ఉగాది పర్వదినం వేళ గురువారం మధ్యాహ్నం తిరుమలలోని శ్రీవారి సేవా సదన్ 2ను తొలిసారిగా సందర్శించారు. అక్కడ ఉన్న శ్రీవారిసేవకులకు ముందుగా ఇఒ రవిచంద్ర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.అక్కడ సేవకులతో సమావేశమై అన్నప్రసాదం, పరిశుభ్రత, క్యూలైన్ నిర్వహణ తదితర అంశాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. సేవకులు అందించే అమూల్యమైన సూచనలు,సలహాలు అభిప్రాయాలు భక్తుల సౌకర్యాల అభివృద్ధికి, వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడానికి కీలకంగా ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.అంతకుముందు ఇఒ సేవా సదన్ 2లోని రిసెప్షన్, వెరిఫికేషన్, రిజిస్ట్రేషన్ కౌంటర్లను సందర్శించి, సేవకులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. హాల్స్‌ను తనిఖీ చేశారు. అక్కడ కొంతమంది సేవకులతో మాట్లాడి అందుతున్న సౌకర్యాలపై ఆరా తీయగా సేవకులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిటిడి సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి ,పిఆర్ఒ నీలిమ, శ్రీవారి సేవ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

ఉగాది పర్వదినాన శ్రీవారి దర్శనం సంతోషం: ప్రముఖులు

తిరుమల,మార్చి 19ప్రభాతవార్తప్రతినిధి: కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని స్వామివారిని ప్రముఖులు వేడుకున్నారు. తెలుగునూతన సంవత్సరం పరాభవనామ ఉగాది పర్వదినాన గురువారం ఉదయం సినీనటుడు సప్తగిరి, సినీనిర్మాత వెంకటేశ్, బన్నీవాసు, కర్నాటక నటుడు కిచ్చాసుదీప్, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్ కుటుంబసభ్యులతో కలసి వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

అన్నప్రసాదాలకు రూ.20లక్షలు విరాళం

తిరుమల,మార్చి 19ప్రభాతవార్తప్రతినిధి: నిరంతరాయంగా అందిస్తున్న అన్నప్రసాదాల ట్రస్ట్‌కు దాత తనవంతుగా 10లక్షలు, అలాగే ప్రాణ దానట్రస్ట్‌కు మరో 10లక్షలు రూపాయలు చెక్కులను గురువారం ఉదయం హైదరాబాద్ కు చెందిన సృజన్ జ్యూవెలరీ అధినేత రవికుమార్ టిటిడి చైర్మన్ బీ.ఆర్.నాయుడును కలసి అందజేశారు.

శ్రీవారి సేవలో ప్రేమలత విజయ్‌కాంత్

తిరుమల,మార్చి 19ప్రభాతవార్తప్రతినిధి: తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదినాన గురువారం ఉదయం సినీనటుడు విజయ్‌కాంత్ సతీమణి ప

వార్త

మనిషి అన్నవాడు ముందు ఆత్మాభిమానం కలిగి ఉండాలి. ఆత్మాభిమానం లేనివాడు అసలు మనిషిగా ఎదగలేడు.

-పాస్కల్

భూగర్భ జల సంక్షోభం?

నీటిని నీలి బంగారం అంటారు. వాస్తవంగాచెప్పాలంటే అసలు బంగారం కన్నా నీలిబంగారమే అత్యంత విలువైనది. గొంతు తడారిపోతున్న వ్యక్తికి కావాల్సింది గుక్కెడు నీళ్లే తప్ప బండెడు బంగారం కాదు. దురదృష్టం ఏమిటంటే ప్రధానంగా దేశంలో మంచినీరు గగనమైపోతున్నది. గత దశాబ్దకాలంగా వానలు సమృద్ధిగా కురుస్తున్నా కొన్ని చోట్ల కుంభవృష్టి వానలకు, వరదలకు పొంగిపొరులుతున్నా వేసవి వచ్చేసరికి నీటి కష్టాలు ఇబ్బడిముబ్బడిగా ఏర్పడుతున్నాయి. మార్చి మొదట్లోనే తెలుగు రాష్ట్రాల్లో నీటి కష్టాలు ఆరంభమయ్యాయి. భూగర్భజల మట్టాలు దిగజారిపోతున్నాయి. యేటేటా భూగర్భజలాల వినియోగం పెరిగిపోతుందనేందుకు ఊహించని రీతిలో కొత్తగా తవ్వుతున్న బోరుబావులను ఉదహరించవచ్చు. భూగర్భజలాల వాడకం ఎనభైశాతానికిపైగా వ్యవసాయానికి, పదిహేనుశాతం పరిశ్రమలకు, తాగునీటి అవసరాలు తీర్చుకోవడానికి వినియోగించుకుంటున్నారు. వినియోగం నానాటికీ పెరిగిపోతున్నా ఆ మేరకు భూగర్భజలాల పెంపునకు గట్టి ప్రయత్నాలు జరగడం లేదు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా భూగర్భజలాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నది. మరొకవక్క గోదావరి, కృష్ణా, గంగా,కావేరి యమునా లాంటి జీవ నదుల నుండి కోట్లాది ఎకరాలకు సరిపడే నీరు నిరుపయోగంగా సముద్రంపాలవుతున్నది. ప్రపంచంలో ఎక్కడలేని విధంగా యేటా దాదాపు మూడు వందల ఘనపు కిలోమీటర్లు మేర భూగర్భజలాలు దేశంలో వినియోగించుకుంటున్నట్లు అంచనా. భారతదేశంలో ఆరువేల ఐదువందల డెబ్బైరెండు భూగర్భజలాల బ్లాక్లు ఉండగా వాటిలో మూడోవంతు బ్లాక్లుల్లో అవసరానికి మించి భూగర్భజలాలు దోడేస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే మిగిలిన బ్లాకుల పరిధిలోకి చేరుకొని భూగర్భజలాలు మరింతగా అడుగంటిపోతాయి. దేశంలో బోరుబావుల సంఖ్య గత అరవైయేళ్లలో దాదాపు నూటయాభై రెట్లకుపైగా పెరిగింది. ఇంకా పెరుగుతూనే ఉన్నది. యేటా వేలాది బోరుబావులు కొత్తగా తవ్వుతున్నారు. ఇందువల్ల సన్నకారు, చిన్నకారు రైతులు లాభపడిన మాట వాస్తవమే. కానీ నీటిసంరక్షణ పద్ధతులు పాటించకుండానానాటికీ బోరుబావులు అధికంగా ఆధారపడే పరిస్థితి అనేక అనర్థాలకు దారితీస్తున్నదని భూగర్భనిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూగర్భజలాలను వృధా చేయడం కూడా పెద్దఎత్తునే జరుగుతున్నది. ఇదే పరిస్థితికొనసాగితే మరో రెండు దశాబ్దాల్లో దేశవనరుల్లో అరవైశాతానికిపైగా హరించుకుపోతాయని ప్రపంచబ్యాంకే గతంలో హెచ్చరించింది. దేశ రాజధాని ఢిల్లీతోపాటు పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, తదితర రాష్ట్రాల్లో యేటా నలభైలక్షల కోట్ల లీటర్ల మేర భూగర్భజలాలు తోడేస్తుండడంతో సముద్ర మట్టాల్లో దాదాపు ఐదు శాతం పెరుగుదల నమోదైందని గతంలో జరిపిన ఒక అధ్యయనంలో వెలుగుచూసింది. ఇంకొకపక్క దేశంలో అధికశాతం జిల్లాల్లో భూగర్భ జలాలు తాగుయోగ్యమైనవి కావని కేంద్రమే గతంలో అంగీకరించింది. పార్లమెంట్లోనే గతంలో ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ అందించిన వివరాల ప్రకారం రెండువందల యాభైనాలుగు జిల్లాల్లో భూగర్భజలాల్లో ఇనుము, 224 జిల్లాల్లో ఫ్లోరైడ్, 162 జిల్లాల్లో క్షరాత 34 జిల్లాల్లో పాషాణం స్థాయి అధికంగా ఉన్నదని వెలుగు చూసింది. రాజస్థాన్, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాల్లో మరింత తీవ్రంగా ఉంది. ప్రధానంగా పాషాణం లాంటి లోహాలను తొలగించడం కష్టంగా మారుతుందని అధికార వర్గాలే అంగీకరిస్తున్నాయి. ఉచిత విద్యుత్ సరఫరా కూడా బోరుబావుల సంఖ్య పెరగడానికి కారణమవుతున్నది. చట్టాలు, నిబంధనలు ఎన్ని ఉన్నా అంతగా అమలు కాకపోవడం మరో కారణంగా చెప్పవచ్చు. కొన్ని పరిశ్రమలు ప్రధానంగా శీతలపానియాలు, మద్యం తయారీ కంపెనీలు భారీ స్థాయిలో భూగర్భజలాలను వినియోగించుకుంటున్నాయి. ఇంకొకపక్క దేశవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో వాడకం పెరుగుతున్నది. అదే స్థాయిలో వృధాకూడా అదుపు లేకుండా పోతున్నది. పాలకుల్లో చిత్తశుద్ధి, ప్రజల్లో అవగాహన లోపం కారణంగా భూగర్భజలాల సమస్య రోజురోజుకు తీవ్రరూపం దాలుస్తుందనే విమర్శలను కొట్టివేయలేం. మంచి నీటి కొరతను ముందుగానే గ్రహించి దాన్నిసొమ్ము చేసుకునేందుకు మొదలు పెట్టిన నీటి వ్యాపారం ఇప్పుడు నగరాలు, పట్టణాలు దాటి శివారు పల్లెలకు కూడా చేరుకున్నది. దేశంలో కోట్లాది రూపాయల నీటి వ్యాపారం జరుగుతున్నది. తెలంగాణ ప్రభుత్వం గతంలో మిషన్ కాకతీయ కార్యక్రమంద్వారా చెరువుల,కుంటల్లో పూడికలు తీయించి మరమ్మత్తులు చేయించడంతో ఆయా ప్రాంతాల్లో భూగర్భజలాలు కొంతమేరకు పెరిగాయని చెప్పొచ్చు. కానీ వాడుతున్న భూగర్భజలాల మట్టాలను భర్తీ చేయలేకపోతున్నాం. అందుకే వేసవిలో తెలుగు రాష్ట్రాల్లో కూడా భూగర్భజలాల మట్టాలు గణనీయంగా పెరిగిపోతున్నాయి. తాగునీటి సంగతి దేవుడెరుగు. గుక్కెడు మంచి నీళ్ల కోసం వేసవిలో కోట్లాదిమంది ప్రజలు పడరానిపాట్లు పడుతున్నారు. దాహం తీర్చుకునేందుకు అందుబాటులో ఉన్న కలుషిత నీరు తాగి రోగాలబారిన పడుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా ఇప్పటికీ ప్రజలందరికీ కనీస అవసరమైన గుక్కెడు స్వచ్ఛమైన మంచినీరు అందించలేని దురదృష్టపు పరిస్థితుల్లో ఉన్నాం. ఇప్పటికైనా పాలకులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చర్యలు చేపట్టాలి. అన్నింటికంటే ముఖ్యంగా చట్టాలు చేసి అవి అమలైపోతాయను కుంటే సరిపోదు. ఆ చట్టాలను క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు అవసర మైన సిబ్బందిని నియమించి పటిష్టమైన ప్రణాళికలతో పర్యవేక్షణ చేయాలి.

విద్యాహక్కులో జాతీయ విధాన వ్యూహాలు!

ప్రతి విద్యార్థి తరగతి వారీ అభ్యసనా సామర్థ్యాలు సాధించడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని సామర్థ్యాలలో వెనుకబడి ఉన్న కనీసం 40శాతం మంది విద్యార్థులు కోసం ప్రత్యేక వ్యూహాలతో సిలబస్పూర్తి చేయడమనే లక్ష్యంకన్నా తరగతి గదిలో అభ్యసనలో వెనుకబడ్డ విద్యార్థులను తీర్చిదిద్దడానికి కంకణం కట్టుకోవాలి. అప్పుడే నూతన విద్యా విధాన ప్రధాన భూమికగా వర్ణించే సమ్మిళిత విద్యా సాధనా లక్ష్యం నెరవేరుతుంది. విద్యా హక్కు చట్టం 2009లో పొందుపరచిన బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోనికి తీసుకురావడానికి మౌలిక వసతుల కల్పన, ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాల పెంపు తక్షణమే జరగాలి.

మల్లాడి శ్రీనగేష్

దేశంలో 6-14 వయసు కలిగిన విద్యార్థుల పాఠశాల నమోదు గత రెండు దశాబ్దాల నుండి 95 శాతంకాగా ప్రస్తుతం 98.1 శాతంగా నమోదు కావడం చాలా శుభ పరిణామం అంటే 2018 తో పోల్చుకుంటే 2024 నాటికి నమోదు శాతం 66.8శాతం పెరిగినట్టు చెప్పవచ్చు. ఒకప్పుడు ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల నమోదు లేక సతమతమౌతూ ఉంటే ప్రభుత్వ ప్రయత్నాలు తలిదండ్రుల ఉత్సుకత, ఎలిమెంటరీ స్థాయివరకు ఉచిత నిర్బంధ విద్యకు కంకణం కట్టుకున్న విద్యా హక్కు చట్టం 2009 వెరసి బడిబయట వున్న బడిఈడు పిల్లలను కూడా పరిగణనలోనికి తీసుకొని లెక్కిస్తే పిల్లల నమోదు సుమారు 98.1 శాతం వరకు చేరినట్టు గణాంకాలు చెబుతున్నాయి. పిల్లల చేరిక సరేవారి రేటెన్షన్ (తరగతిగదిలో నిలుపుదల), నాణ్యమైన విద్య అభ్యసనా సామర్థ్యాల సాధన సమ్మిళిత విద్యలో ప్రధాన భూమికగా చెప్పవచ్చు. సమ్మిళిత విద్యా లక్ష్యాలను సాధించాలంటే, పాఠశాల యాజమాన్యాలు తమతమ పాఠశాల బోధనా వ్యూహాలను ప్రత్యేకించి రచించుకోవాలి. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలు తమ పాఠశాలలకు విద్యార్థుల నేపథ్యాలను పరిగణనలోనికి తీసుకొని పాఠ్య ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి. ఉపాధ్యాయులు తరగతి నిర్వహణలో తాను అవలంభించాల్సిన వ్యూహాలను స్థానికతను, విద్యార్థుల మాతృభాష, సంస్కృతి, కుటుంబ నేపథ్యం, ఆర్థిక సామజిక విషయాలను పరిగణనలోనికి తీసుకొని అభ్యసనలో విద్యార్థులకు ఎదురౌతున్న సమస్యలను పరిశీలించి విద్యార్థి ఆధారిత బాటలో తరగతి నిర్వహణజరగాలి. సమ్మిళిత విద్య అనగానే ఒక దివ్యంగులైన విద్యార్థులే కాకుండా పాఠశాలకు వచ్చే వివిధ ఆర్థిక, సాంఘిక, సామాజిక నేపథ్యాల నుండి పాఠశాలకు వచ్చేవిద్యార్థుల అభ్యసనా ప్రక్రియలో ఎదురౌతున్న సమస్యలను తద్వారా పాఠశాల లేదా ఉపాధ్యాయుడు అనుసరించాల్సిన వ్యూహాలనుతప్పక పరిగణనలోనికి గణనలోనికి తీసుకోవాలి. తద్వారాసమ్మిళిత విద్యా లక్ష్యాలను సాధించాలి. నాణ్యమైన సమాన విద్యను అందించడం, పాఠశాలలో చేరిన విద్యార్థులందరికి సమాన స్థాయిలో అనగా కుల, వర్గ, మత,లింగ, భాష,ప్రాంతీయ, ధనిక, పేద, గ్రామ,పట్టణ, సామాజిక వ్యత్యాసం, దివ్యాంగులు లేదా ఎటువంటి సామాజిక పరమైన వివక్ష లేకుండా అందరికి కావలసిన వసతులు, బోధనావ్యూహాలను రచించి సమాన విద్యనందించడమేనని అందరూ గ్రహించాలి. కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన నూతన విద్యా విధానం నిజమైన స్ఫూర్తితో రూపుదాలిస్తే దేశంలో పిల్లలు ఎదుర్కొంటున్న అభ్యసనా సామర్థ్యాల సవాళ్లకు ఒక సమాధానమే కాక ఉన్నత విద్యలో విద్యార్థులు సులభంగా తాము అనుకున్న విద్యా లక్ష్యాలను సాధించడానికి తద్వారా దేశం సమ్మిళిత విద్యా చట్రంలో పొందుపరచిన వివిధ నేపథ్యాల నుండి పాఠశాలకు వచ్చే విద్యార్థులకు అందరికీ నాణ్యమైన సమాన విద్యా సామర్థ్యాలు సమకూర్చడానికి సానుకూలత ఏర్పడుతుంది. అంతేకాక ప్రభుత్వం విద్యార్థి తన మాతృ భాషలో చదువుకొనే వెసులుబాటు కల్గించడం అంటే విద్యార్థి ప్రాథమిక ఉన్నత విద్యవరకు తాను మాతృభాషలోచదుకొనే అవకాశం ఏర్పరచింది. ఆంగ్లం లేదా స్థానిక భాషలోనే చదవాలనే నిబంధన లేకుండా ఆయా రాష్ట్రాలు భాషా బోధనలో తన నిర్ణయం తీసుకొనే వెసులుబాటు కూడా కల్పించింది. దీనికితోడు విద్యార్థికి పటిష్టమైన పునాది ఏర్పరచడానికి ప్రాథమిక స్థాయిలో ఫౌండపనల్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమాన్ని బలోపేతం చేయడం ద్వారా ప్రాథమిక పాఠశాలల్లో 2026-27వ సంవత్సరానికి విద్యార్థి మూడువతరగతికి చేరే నాటికీ అవగాహనతో చదవడం,రాయడం గణిత సామర్థ్యాలు సాధించడం తద్వారా ఎలిమెంటరీ స్థాయికి విద్యార్థి చేరేనాటికి ప్రతి విద్యార్థి తమ తరగతి స్థాయి

విద్యా సామర్థ్యాలు సాధించడం, ఉపాధ్యాయులను తదనుగుణంగా అన్ని స్థాయిల్లోనూ తగిన నైపుణ్యాలతో సంసిద్ధం చేయడం సమ్మిళిత విద్యా లక్ష్యసాధనలో నూతన విద్యా విధాన ప్రధాన భూమికయని చెప్పవచ్చు. ఈ ప్రక్రియలో పాఠశాలలు తమపాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థి నేపథ్యాన్ని, పరిగణలోకి తీసుకోవడం,తదనుగుణమైన బోధనా వ్యూహాలను రచించుకోవడం, తరగతిని బైల్స్ ఫ్రెండ్లీ తరహాగా తీర్చిదిద్దడం, భారంలేని విద్యను అందించడం ద్వారా జాతీయ విద్యాచట్రం (నేషనల్ కరికులం ఫ్రేంవర్క్) ప్రధాన లక్ష్యం నెరవేరుతుంది. దీనికి ప్రధానంగా విద్యావ్యవస్థలో వున్న వివిధ విభాగాలు ఉమ్మడిగా అకడమిక్ అభ్యున్నతికి కృషి చెయ్యాలని నూతన విద్యా విధానం సమ్మిళిత విద్యా సాధనకు ప్రధాన భూమికగా నిర్వచించింది. ఇక సమ్మిళిత విద్యాలక్ష్యాలను పరిశీలిస్తే పిల్లల సామర్థ్యాలు, వారు నేర్చుకొనే నేపథ్యంలో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రతి పాఠశాల యాజమాన్యం తప్పక పరిగణనలోనికి తీసుకోవాలి. అనగా సమ్మిళిత విద్య అనగానే ఒక దివ్యంగులైన విద్యార్థులే కాకుండా పాఠశాలకు వచ్చే వివిధ ఆర్థిక, సాంఘిక, సామాజిక నేపథ్యాలనుండి పాఠశాలకు వచ్చే విద్యార్థుల అభ్యసనా ప్రక్రియలో ఎదురౌతున్న సమస్యలను తద్వారా పాఠశాల లేదా ఉపాధ్యాయుడు అనుసరించాల్సిన వ్యూహాలను తప్పక పరిగణనలోనికి తీసుకోవాలి. తద్వారా సమ్మిళిత విద్యా లక్ష్యాలను సాధించాలి. 'సమ్మిళిత విద్య' అంటే సమాజంలో వుండే పిల్లలందరినీ ఒకే గొడుగు క్రింద ఉన్న పాఠశాలలో చేర్చి నాణ్యమైన,సమాన విద్యను అందించడం అనివార్యం. ఈ దిశగా అన్ని పాఠశాలలు తగిన వ్యూహాలను రచించడం అందుకు ఉపాధ్యాయులను సుశిక్షితులుగా తీర్చిదిద్దడం పాఠశాల యాజమాన్య ప్రధాన పాత్రగా గ్రహించాలి. వాస్తవాలు పరిశీలిస్తే సుమారు 40 శాతం మంది విద్యార్థులు ఇప్పటికీ అభ్యసనా లేమితో సతమవుతున్నట్టు అనేక నివేదికలు చెబుతున్నాయి. ప్రాథమిక స్థాయి నుండి పునాది లేకుంటే భవిష్యత్తరాలు ఉన్నత విద్యాభ్యాసంలో కూడా సరైనప్రగతి గడించలేని పరిస్థితి పునరావృతమౌతుందని నిపుణులు వక్కాణిస్తూనే వున్నారు. ఇప్పటికే 8వ తరగతిలో ప్రవేశించినప్పటికీ విద్యార్థులు ఒక పేరా కూడా తడబడకుండా తప్పులు లేకుండా చదవలేకపోతున్నారు అంటే ఆ కోవకు చెందిన విద్యార్థులు చదువు కాలమంతా ఒక విష వలయంలోనే చిక్కుకుపోతున్నారు. ఈ పరిస్థితిలో పదవతరగతిలో ప్రవేశించే నాటికి పాఠశాలలు 80శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నారు. ఈ మధ్యనే ఎన్.సి.ఆర్.టి నిర్వహించిన ఫరక్ రాష్ట్రీయ సేవాక్షన్ సర్వే ప్రకారం సుమారు ప్రకారం సుమారు 75శాతం మంది 9 వ తరగతి విద్యార్థులు తరగతి విద్యార్థులు చిన్నచిన్న కాన్సెప్ట్లను కూడా అర్థం చేసుకోని దుస్థితిలో ఉన్నారు. అంతేకాక చిన్నచిన్న గణిత సంబంధిత సమస్యలను కూడా చేయలేని పరిస్థితిలో ఉన్నారు. ఫరక్ రాష్ట్రీయ సేవాక్షన్ సర్వేలో ముందంజలో వున్న పంజాబ్, కేరళ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలను ప్రగతి సాధనలో వారు రచించిన వ్యూహాలను అధ్యయనం చేయలేమా? దేశంలో సుమారు 47శాతం 3వ తరగతి విద్యార్థులు చిన్నకథను కూడా చదివి అర్థం చేసుకోలేని స్థితిలో వున్నారు. 36శాతం మంది విద్యార్థులు కూడికలు కూడా చేయలేకపోయారు. 6 వ తరగతిలో సుమారు 34శాతం మంది స్థానిక సంస్థలు, మార్కెట్ ఇతర సంస్థల పని గురించి కుడా తెలియపరచలేకపోయారు. 9వ తరగతి విద్యార్థులు సుమారు 55శాతం మంది సోషల్ స్టడీస్ సబ్జెక్టులో రాజ్యాంగం గురించి, వాటి సూత్రాలు జాతీయ ఉద్యమాల గురించి వెల్లడించలేని పరిస్థితిలో వున్నారు. ఈ పరిస్థితులను చక్కదిద్దడానికి, ప్రతి విద్యార్థి తరగతి వారీ అభ్యసనా సామర్థ్యాలు సాధించడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని సామర్థ్యాలలో వెనుకబడి ఉన్న కనీసం 40శాతం మంది విద్యార్థులు కోసం ప్రత్యేక వ్యూహాలతో సిలబస్పూర్తి చేయడమనే లక్ష్యంకన్నా తరగతి గదిలో అభ్యసనలో వెనుకబడ్డ విద్యార్థులను తీర్చి దిద్దడానికి కంకణం కట్టుకోవాలి. అప్పుడే నూతన విద్యా విధాన ప్రధాన భూమికగా వర్ణించే సమ్మిళిత విద్యా సాధనా లక్ష్యం నెరవేరుతుంది. విద్యా హక్కు చట్టం 2009లో పొందుపరచిన బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోనికి తీసుకురావడానికి మౌలిక వసతుల కల్పన, ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాల పెంపు తక్షణమే జరగాలి. 21వ శతాబ్దపు నైపుణ్యాలను పుణికి పుచ్చు కొనేలా విద్యా వ్యవస్థను బలపరచాలనేదే మూల సూత్రంగా, ఉండాలి. ఈ విద్యా విధాన అమలులో ప్రభుత్వం, ప్రభుత్వేతర సంస్థలు తలిదండ్రులు పాఠశాల యాజమాన్యాలు కలసికట్టుగా కృషి చేయడమే మనందరి ముందున్న ప్రధాన కర్తవ్యం. ●

యుద్ధాలతో తల్లడిల్లుతున్న ప్రపంచం

కనుమ ఎల్లారెడ్డి

నేడు విశ్వం యుద్ధాలతో చాలా భయానక వాతావరణం తలపిస్తోంది. రష్యా, ఉక్రెన్ యుద్ధం ఒక ప్రక్క సాగుతుండగా, మరోప్రక్క ఇజ్రాయెల్, అమెరికా దేశాలు సంయుక్తంగా ఇరాన్పై దాడులతో భయకంపితుల్ని చేస్తోంది. ఇరాన్లో అంతా మరు భూమిని తలపిస్తోంది. అమెరికాకు తోడుగా బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ తోడుగా నిలిచాయి. ఇరాన్ ప్రక్క హెజ్బొల్లా, ఇరాకీ మిలిషియా అండగా నిలిచాయి. ఇవి లెబనాన్లోని తీవ్రవాద సంస్థలు. ఇందులో హెజ్బొల్లా భయంకరమైన సంస్థ. ఆకస్మాతుగా ఇజ్రాయెల్పై దాడి చేసింది. ఈదాడులు ఇజ్రాయెల్ తిప్పి కొట్టినా నష్టం జరిగిపోయింది. ఇలా దాడులు, ప్రతి దాడులతో విశ్వం అతలాకుతల మవుతోంది. ఆయా దేశాలలోని పౌరులు ఏ క్షణనా ఏమి జరుగుతుందో అని బిక్కుబిక్కుమంటున్నారు. ఇప్పుడు రష్యా, ఉక్రెన్ యుద్ధం కంటే ఇరాన్పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు ఎక్కువగా చర్చించుకుంటున్నారు. అటు ఇరాన్ కూడా వెనక్కి తగ్గడం లేదు. ఈ పరస్పర దాడులతో మధ్యలో కువైట్, సౌది, ఖతార్ తీవ్రంగా నష్టపోతున్నాయి. ఫలితంగానే సౌదిలోని ఆరామ్కో చమురు కేంద్రంపై ఇరాన్ దాడి చేసి తీవ్ర నష్టం కలిగించింది. ఇలా పరస్పర దాడులతో ఏం సాధిస్తాయో అర్థం కావడం లేదు. అసలు తప్పంతా అమెరికా, ఇజ్రాయెల్ దాడులతోనే వచ్చింది. ముందు నుంచి ఇరాన్ను మెత్తగా మచ్చిక చేసుకుని మీ అణు స్థావరాలు వాటిలోని నిల్వలను ధ్వంసం చేసివుంటే ఏ తగాదా ఉండేది కాదు. దీనికి తోడు ఇరాన్ భద్రత మండలి సెక్రటరీ మేము చర్చలకోసం ప్రయత్నం చేయడం లేదు అనడం గమనార్హం. ఒక విధంగా చుస్తే ఖమేని లక్ష్యంగా ఇది కొనసాగింది. ఇజ్రాయెల్ అత్యంత సాంకేతికతతో 'మోసద్' అనే క్షిపణితో ఇరాన్ అధినేతను మట్టు పెట్టింది. రంగంలోకి హెజ్బొల్లా రాకపోయి ఉంటే బాగుండేది. ఎందుకంటే ఏడాది క్రితమే ఇజ్రాయెల్, హెజ్బొల్లా మధ్య కాల్పుల ఒప్పందం జరిగింది. ఇదే విషయం లెబనాన్ చెప్పినా కూడా హెజ్బొల్లా వెన్నక్కి తగ్గలేదు. కాని ఖమేని మృతితో ఇజ్రాయెల్పై దాడి చేసింది. ఇప్పుడు యుద్ధం భీకర రూపం దాల్చుతోంది. ఇరాన్ దాడిలో ఇజ్రాయెల్, అమెరికాకు కూడా నష్టం వాటిల్లుతోంది. అయితే ఇవి ఆ దేశాలు లెక్కచేయవు. మొత్తం ఇరాన్ పూర్తిగా మరు భూమిగా మారాలనిఅమెరికా, ఇరాన్పై అత్యాధునిక ఆయుధాలు వినియోగిస్తోంది. ఇది ఇలాఉండగా ఇజ్రాయెల్ ప్రకటన మా దాడిలో ఇరాన్ పగ్గాలు చేపట్టిన ఆయాతుల్లా ఆలీ రెజా కూడా మరణించారని వార్త హల్చల్ చేసింది. అయితే ఇరాన్ దీన్ని ధ్రువీకరించలేదు. ఇలా దేశ నాయకులు చంపుకుంటూపోతే ప్రగతి ఏ దేశామైన ఏమి సాధించలేదు. ఈ యుద్ధాలతోనే వేగలేకపోతుంటే పాక్,ఆఫ్ఘనిస్థాన్ యుద్ధంమరో కోణంలో జరుగుతోంది. పాక్లోనిబెలూ చిస్థాన్ కూడా పాక్పై గుర్రుగా ఉంది. ఇప్పుడు దేశాల మధ్యశాంతి కావాలి,అంతర్జాతీయ చట్టాలు అన్నిదేశాలు పాటించాలి. శాంతిసంస్థ ఐక్యరాజ్యసమితి మధ్యవర్తిత్వంతో దేశాలు యుద్ధంముగించి శాంతి పరిమళాలుకురిపించాలి. ఇది ఏస్థాయికి పోతుందో చెప్పలేం. యుద్ధం ఆపడమా,చర్చలు చేయడమా అనేది నాయకులే తేల్చుకోవాలి. ●

సమాజం బాగుపడాలంటే ఓటరు ఆలోచన మారాలి!

డాక్టర్ టి. సేవకుమార్

మనదేశంలో ఓటరు ద్వారా ఎన్నుకోబడిన రాజకీయ పార్టీల పరిపాలన వ్యవస్థలు ఏ విధంగా ఉన్నాయో ప్రతి ఒక్క ఓటరు విశ్లేషించుకోవలసిన అవసరం ఉంది. ప్రజాస్వామ్యయుత పార్లమెంటరీ పరిపాలన విధానంలో ఓటు విలువ నేడు చాలా మందికి తెలిసిందే. అయినా ఓటర్లు అనేక ప్రలోభాలకు లొంగిపోయి ఓటు హక్కును వినియోగించుకుంటున్నారనడంలో ఎంత మాత్రం సందేహం అక్కర్లేదు. నేడు ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థులుగాని, చిన్న పార్టీల అభ్యర్థులు గాని ఎక్కడా మూడు అంకెల ఓట్లైనా పొందిన దాఖలాలు కనబడవు. వీరిలో ఎంతమంచివారున్న, నిత్యసంఘ సేవకులు,నిజాయితీపరులు, నిస్వార్థపరులున్న, దేశం, రాష్ట్రం పాడైపోతున్నదన్న ఆవేదనతో, ఆందోళనతో సొంత డబ్బునే ఖర్చు పెట్టుకుని, ఎంత ప్రచారం చేసినా ఫలితాలు ఎంత అన్యాయంగా ఉంటున్నాయో ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. గతంలో దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా కొంతమంది అయినా స్వతంత్ర అభ్యర్థులు, స్థానిక పార్టీల అభ్యర్థులు గెలిచేవారు. చట్టసభలలో వారి గళం గట్టిగా వినిపించేవారు. ఈవేళ ఆ పరిస్థితులు లేవు. అందుకు గల కారణాలను నేడు ప్రతి ఒక్క ఓటరు విశ్లేషించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుత అధికార, ప్రతిపక్షపార్టీల పరిపాలన నేడు ఏ విధంగా ఉందో తెలిసికూడా వారు ఎలాంటి అభ్యర్థులను నిలబెట్టినా ఆ పార్టీలకే ఓటు వేయాలనుకోవడం ఎంతవరకు సమంజసమో ప్రతి ఓటరు ఆలోచించాలి. నేటి ఓటర్లు పార్టీలుగా, మతాలుగా, కులాలుగా విడిపోయి తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవడం దేశానికి, రాష్ట్రాలకు ఎంత మాత్రం మంచిది కాదు. చదువుకున్న, విజ్ఞానవంతులైన వారు అనుకున్నవారు , ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పరిపాలన విధానాలపైస్పష్టమైన అవగాహన ఉన్నవారు కూడా ఆయా పార్టీల ప్రలోభాలకులోనై ఓటు వేయడం వల్ల ఇప్పుడు ఏమి జరుగుతుందో తెలుస్తోంది గదా! మధ్యతరగతి, పేదవారు ప్రత్యక్షంగా డబ్బు, మద్యం, సంక్షేమ పథకాల రూపంలో వారి బ్యాంకు ఎకౌంట్లో వేస్తున్న డబ్బులకు దాసోహమై ఓటు వేస్తుంటే వీరిని ఎవరు మార్చాలి? అభ్యర్థులు ఎన్నికలలో ఖర్చు పెడుతున్న కోట్ల రూపాయల ధనం,వారికి, బ్యాంకు ఖాతాలలో అధికారికంగా సంక్షేమ పథకాల పేరుతో వేస్తున్న ప్రజాధనం ప్రభుత్వానికి ఎక్కడి నుంచి వస్తుందో ఓటర్లకు తెలియదా? తెలుసుకోవలసిన అవసరం లేదా?కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు కూడా రాష్ట్ర, దేశ భవిష్యత్తు గురించి ఆలోచించకుండా తమ బాగోగుల విషయంలో అపరితమైన, అసాధ్యమైన హామీలు గుప్పించిన వారికే ఓట్లు వేస్తున్నారు. తర్వాత వాటిని అమలు చేయకపోతే ఉద్యమాలకు దిగుతున్నారు. ఓడిస్తామని బెదిరిస్తున్నారు. కానీ ప్రజాధనం నెల నెలా జీతంగా తీసుకుంటూ వారి ఉద్యోగ ధర్మంపై ఆధార పడ్డ ప్రజల పనుల విషయంలో ఏం చేస్తున్నారో తెలియనిది ఎవరికి? ప్రభుత్వ ఆఫీసుల్లో ఫైలు కదలాలంటే ఎన్ని పాట్లు పడాలో అనుభవం లేనిదిఎవరికి? ఇందుకుప్రభుత్వం

లో అత్యున్నత స్థాయిలో ఉండే బ్యూరోక్రాట్లు కూడా ఎంత మాత్రం అతీతులు కారు. అత్యధికులు రాజకీయ పార్టీలకు వత్తాసులుగా మారి ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. అంతేకాక ఓటర్లను తప్పుదారి పట్టిస్తున్నవారు కూడా కొందరు ఉంటున్నారు. అంతేకాక ప్రస్తుత పరిస్థితులలోచాలా మంది తమ ఓటు హక్కు వినియోగించుకోవడంపై రకరకాల వ్యాఖ్యానాలు చేస్తుంటారు. కథనాలు చెప్తుంటారు. కొందరు వివాదాలకూ దిగుతుంటారు. అభ్యర్థి ఎవరైనా సరే గెలిచే వారికే మేము ఓటు వేస్తాం. మా ఓటును ఆ విధంగానే సద్వినియోగం చేసుకుంటామని కొందరుఅంటే, మరికొందరు గెలవని వారికి ఓటువేస్తే మా ఓటు వృధా అవుతుంది అంటున్నారు. ఇంకొందరు ఎవరికి ఓటు వేసిన మనకు ఒరిగేది ఏమిలేదు. ఎవరో ఒకరికి వేస్తాం. లేకపోతే ఓటే వేయం అంటున్నారు. కొందరు ఆ పార్టీ ప్రభుత్వాన్ని పడగొట్టాలని, తమ పార్టీ వారినే గెలిపించుకోవాలని ఓట్లు వేసుకుంటామంటున్నారు. అంతేగాని మంచి పరిపాలన అందించే అభ్యర్థులకే ఓట్లు వేస్తామని చెప్పేవారు లేకపోవటం చాలా దురదృష్టకరం. ఇదే ఇప్పుడు ఈ దేశానికి పెట్టిన అతిపెద్ద దౌర్భాగ్యం. ప్రతి లోక్సభ, శాసనసభ నియోజకవర్గంలలో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా(ఈసీఐ) గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర పార్టీలతో పాటు ఆయా రాష్ట్రాలలో రిజిస్టరైన,ఈసీఐ గుర్తింపు పొందని పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు మొత్తం మీద 30 నుంచి 40 మంది అభ్యర్థుల పేర్లు బ్యాలెట్ పేపర్లో ఉంటున్నాయి. అయితే అందులో ఒక పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు,ప్రత్యర్థి పార్టీ ఓట్లు చీల్చేందుకు పోటీ చేస్తున్న అభ్యర్థులు లేకపోలేదు. నిజానికి ఈ దశాబ్దాపు ఎన్నికలలో వీరి బెడద ఎక్కువగానే ఉందని చెప్పవచ్చు. ప్రధాన పార్టీలు తమ అభ్యర్థులకుపరోక్షంగాచేదోడు వాదోడుగా ఉండేందుకు కొందరు అభ్యర్థులను వివిధ చిన్న పార్టీల తరఫునగాని,స్వతంత్రంగా గాని పోటీకి దించుతున్నాయి. ఈ విధంగా మన ఎన్నికల వ్యవస్థ, రాజ్యాంగబద్ధ ఈసీఐ నిబంధనకు లోబడే ఎవరు ఏమి చేయలేని విధంగా 'వెర్రి తలలు' వేస్తోంది. ఎన్నికలపై

భారత పంచాంగానిది గొప్ప చరిత్ర

ఉగాది వేడుకలలో మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం, మార్చి 18 (ప్రభాతవార్త) : భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో గొప్పవని, మనకు గొప్ప చరిత్ర ఉందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బచ్చుపేట శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపం లో జిల్లా యంత్రాంగం తరపున దేవాదాయ ధర్మాదాయ



శాఖ ఆధ్వర్యంలో శ్రీ పరాభవనామ సంవత్సర ఉగాది వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జనసేన అధినేత బండి రామకృష్ణ, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, డిఆర్ఓ చంద్రశేఖర రావులతో కలిసి మంత్రి రవీంద్ర జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి రవీంద్ర మాట్లాడుతూ పూర్వకాలంలో మన ఋషి పుంగవులు పంచాంగం తయారు చేసి వాటి ద్వారానే వాతావరణ పరిస్థతులు, పంటల పరిస్థితులు, కరువు, అనావృష్టి పరిస్థితులను అంచానా ఖచ్చితమైన పద్ధతిలో తెలిపేవారని వివరించారు. ఆ ప్రకారం మహారాజులు ప్రజలను అప్రమత్తం చేయడం జరుగుతుండేదన్నారు. ప్రస్తుత నాగరికత ప్రపంచంలో శాస్త్ర విజ్ఞానం అభివృద్ధి చెందినప్పటికీ భారతీయుల విధానాల ద్వారానే విపత్కర పరిస్థితులను అధిగమించడం జరుగుతుందన్నారు.

ముస్లిం సోదరులకు దేవ భక్తుని రంజాన్ తోఫా పంపిణీ

కంకిపాడు మార్చి 19 ప్రభాతవార్త : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పెనమలూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త దేవ భక్తుని చక్రవర్తి నియోజకవర్గ స్థాయిలో

రంజాన్ కిట్లను ముస్లిం సోదరులకు అందజేశారు. రంజాన్ సందర్భంగా నియోజకవర్గంలోని 75 మసీదులకు 13000 రంజాన్ తోఫా బాక్సులను పంపిణీ చేశారు. గురువారం ముస్లిం ప్రార్థనా మందిరాలకు వెళుతున్న తోఫా బాక్సుల ఆటోలను కంకిపాడు వైకాపా మండల అధ్యక్షురాలు మధు శ్రీహరి రాణి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవభక్తుని చక్రవర్తి మాట్లాడుతూ ముస్లిం సోదరులకు ఏకైక ముఖ్యమైన పండుగ పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు సోదరీమణులకు ఈద్ ముబారక్ తెలియజేశారు. ఈ పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులు సోదర భావంతో ఒకరికి ఒకరు సహాయం చేసుకుంటూ పండుగ సంతోషాన్ని పంచుకుంటారని పేదవారు కూడా తమతో పాటుగా పండుగను జరుపుకునేలా చూసుకుంటారని పవిత్ర గ్రంథం అయిన ఖురాన్ జకాత్ రూపంలో సహాయం చేయడమే ఈ రంజాన్ యొక్క విశిష్టత అని తెలియజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా కంకిపాడు మాజీ జడ్పిటిసి బాకీ బాబు, మండల అధ్యక్షురాలు మధు శ్రీహరి రాణి, వైకాపా మైనార్టీ నాయకులు మహమ్మద్ అష్రఫ్ పాల్గొన్నారు

జాబ్ క్యాలెండర్ విడుదలపై డా.ఎన్ మారేష్ హర్షం

విజయవాడ, మార్చి 19, ప్రభాతవార్త : నిరుద్యోగులు ఎప్పటి నుండో ఎదురుచూస్తున్న జాబ్ క్యాలెండర్ ఉగాది కానుకగా విడుదల చేసిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం ధన్యవాదాలు తెలియచేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నామని సంఘ నేత డా ఎన్ మారేష్



తెలిపారు.10,060 పోస్టుల నోటిఫికేషన్‌తోపాటు జాబు క్యాలెండర్ విడుదల చేయటం వల్ల నిరుద్యోగులకు తమ ఎన్నికల హామీ అమలు చేసిన నారా లోకేష్‌కి నిరుద్యోగులు పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జక్క శ్రీనివాసరావు, సందీప్, ఎల్లబాబు, ఆకునూరు సుబ్బారావు, వీరబాబు, కుమార్ రాజా మొదలైన వారు పాల్గొన్నారు.

వైభవంగా ఉగాది వేడుకలు

ఎ కొండూరు, మార్చి 19, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో శ్రీ పరాభవనామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని గురువారం

ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామంలోని శ్రీకోదండ రామాలయంలో వెలసిన శ్రీసీతారామచంద్రస్వామివారికి గ్రామ ప్రముఖులు టిడిపి సీనియర్ లీడర్ మండల పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి రోజారాణి దంపతులు పాల్గొని అర్చకులు లక్ష్మీనారాయణ చార్యులు వారిచే ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని మొక్కుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు గడ్డి కృష్ణారెడ్డి రోజారాణి దంపతులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందచేసి ఆశీర్వచనాలు పొందారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఒంటేరు రామారావు, కుప్పాల బాబు, కొప్పుల లక్ష్మీనారాయణ, తుళ్ళూరు కృష్ణ, ఉప్పెన కృష్ణారెడ్డి, దాసరి యుగేందర్ రెడ్డి, వీరంకి వెంకటేశ్వరరావు, చోడుబోయన సురేష్, రామాలయం అర్చకులు మేడూరి లక్ష్మీనారాయణాచార్యులు, గ్రామస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

వేణుగోపాల స్వామికి ప్రత్యేక పూజలు

గంపలగూడెం, మార్చి 19, ప్రభాతవార్త: గంపలగూడెం మండలం, నెమలి గ్రామములో వేంచేసియున్న శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో ఉగాది పర్వదిన సందర్భంగా శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు. స్వామివారికి ప్రాతః కాలార్చన, అభిషేకము నిర్వహించారు. అనంతరం నెమలి గ్రామ పురోహితులు శ్రీ ఇంగువ శివ ప్రసాద్ వారిచే పంచాంగ శ్రవణం చేశారు. గంపలగూడెం గ్రామానికి చెందిన శ్రీ సీతారామ స్వామి వారి దేవాలయ అర్చకులు డీ శ్రీదరాచార్యులు ను

సన్మానించి రూ. 10,116 లు సంభావన సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధాన అర్చకులు టీ గోపాలచార్యులు, దేవాలయ కార్యనిర్వహణాధికారి, సహాయ కమీషనర్ శ్రీమతి ఎన్ సంధ్య, గ్రామ పెద్దలు బెల్లం మధుసూదన్ రావు, వనమా చిన్న అనంత రామయ్య తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించిన సిపి రాజశేఖరబాబు దంపతులు

విజయవాడ కార్పొరేషన్,మార్చి 19,ప్రభాతవార్త : ఆనవాయితీ ప్రకారం అమ్మవారికి సిపి రాజశేఖరబాబు దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. తొలుత ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నందు గురువారం నుండి ఈ నెల 27 వరకు జరిగే ఉగాది-వసంత నవరాత్రి మహోత్సవాల వేడుకలను పురస్కరించుకొని గురువారం సాయంత్రం ఒన్ టౌన్ పోలీస్‌స్టేషన్ ఆవరణ లోని రావి చెట్టు వద్ద సిపి రాజశేఖరబాబు దంపతులు ఆనవాయితీ ప్రకారం చెట్టు వద్ద ప్రత్యేక పూజాదికాలను నిర్వహించారు. అనంతరం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్లు వెండి రథంపై ఊరేగింపుగా అమ్మవారి పుట్టిల్లు అయిన ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు రాగా సిపి రాజశేఖరబాబు దంపతులు పోలీసు అధికారులతో కిలసి సాంప్రదాయం ప్రకారం మేళతాళాలతో శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్లను అంగరంగ వైభవంగా ఆహ్వానం పలికి వేద పండితుల నడుమ పూజలు జరిపి అమ్మవారికి పసుపు, కుంకుమ,పువ్వులు,పండ్లు,పట్టు వస్త్రాలను (సారె) సమర్పించారు. ఈ నేపథ్యంలో ఒన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భరత నాట్యాలు,డప్పు కళాకారుల బృంద నృత్యాలు,వివిధ

సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో డిడిసిపిలు షిరీన్ బేగం,కెజివి సరిత,కె.కృష్ణప్రసన్న,ఎబిటిఎస్ ఉదయరాణి, ఎస్‌విడి ప్రసాద్,ఏడిసిపి జి.రామకృష్ణ,ఏడిసిపిలు,పశ్చిమ ఎసిపి ఎస్‌వి దుర్గారావు,ఏసిపిలు,సిఐలు,ఎస్ఐలు,పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

మచిలీపట్నం మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్

మచిలీపట్నం, మార్చి 18 (ప్రభాతవార్త) : మచిలీపట్నం నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ గురువారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. నగరపాలక సంస్థ పాలకవర్గ పదవీకాలం పూర్తి కావడంతో ఆరు నెలల పాటు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిన విషయం తెలిసిందే. ఉగాది పర్వదినం సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, సహాయ కమిషనర్ గోపాలరావు, రెవిన్యూ అధికారి వెంకటేశు జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పన్నులు సకాలంలో చెల్లించి మచిలీపట్నం నగర అభివృద్ధికి తోడ్పడాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక పాలన అధికారి డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ నెల మార్చి మాసంతో ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న దృష్ట్యా ప్రజలందరూ వారికి సంబంధించిన పన్నులను అన్నింటినీ చెల్లించి నగరపాల సంస్థకు సహకరించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాలని కోరారు. ముఖ్యంగా ప్రతి ఇంట్లో తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి నగరపాలక సంస్థ సిబ్బందికి అందజేయాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఎల్ ఆర్ ఎస్ పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఎవరైనా అనధికార లేఔట్లలో స్థలం కొనుగోలు చేసి ఉంటే వాటిని నగరపాలక సంస్థలో క్రమబద్ధీకరణ పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

భాజపా రాష్ట్ర కార్యాలయంలో కాలచక్ర డైరీ ఆవిష్కరణ

విజయవాడ, మార్చి 19, ప్రభాతవార్త : పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని, విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ..''కాలచక్ర డైరీ 2026-27 ను ముఖ్య అతిథి బిజెపి

రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, పార్టీ నాయకులు, ఆధ్యాత్మిక ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. డైరీని రచయిత డా మానేపల్లి వి.వి.ఎస్.ఎన్.మూర్తి, ఎస్ఎఫ్ఎస్.,డిఎఎస్సి, పిహెచ్‌డి,ప్రస్తుతం ఎంబీసీ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తూ,నిరుద్యోగ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా,అలాగే బీసీ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులుగా సేవలందిస్తున్నారు. ఈసందర్భంగా పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ "పరాభవ నామ సంవత్సర ఉగాది ప్రతి కుటుంబానికి శుభసంకల్పాలు, విజయాలు తీసుకురావాలని, కలచక్ర డైరీ ప్రతి ఇంటికి చేరి సంస్కృతి వెలుగులు విరజిమ్మాలని ఆశిస్తున్నాము" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ కల్చరల్ యాక్టివిటీస్ ఓబీసీ మోర్చా బిజెపి ఇంచార్జ్ బి శివకుమార్ పట్నాయక్, బిజెపి స్టేట్ సెక్రటరీ పవన్, బిజెపి డిస్ట్రిక్ ప్రెసిడెంట్ ఎన్టీఆర్ జిల్లా అడ్డూరి శ్రీరామ్ మరియు బీజేపీ సీనియర్ లీడర్స్ అమ్మోరు శ్రీనివాస్ కట్ట సుబ్బారావు, నగర ప్రముఖులు, ఆధ్యాత్మిక వేత్తలు, ప్రఖ్యాత రచయితలు, వాస్తు శాస్త్ర నైపుణ్య నిపుణులు, పలువురు అవధానులు, పాల్గొన్నారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై నిందలు,అవినీతి ఆరోపణలు మానుకోవాలి

కంచికచర్ల మార్చి19 ప్రభాతవార్త: కంచికచర్ల పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం వైసీపీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి

మల్లికార్జునరావు, పట్టణ అధ్యక్షులు వేమా సురేష్ బాబు, నందిగామ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కోటి బాబు, నాయకులు వెలగలేటి బాబు, రాయల నరసింహారావు, బుడ్డి సత్యనారాయణ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెసలు కొనుగోలులో రైతుల వద్ద నుంచి క్వింటాకు రూ.700, మరియు శనగలు లకు రూ.350 వసూలు చేస్తున్నారని ఆరోపణలు చేశారు. మీ అనుకూల పత్రికలో వచ్చిన కథనాలను ఖండించాల్సింది పోయి వైసీపీ నేతలపై నిందలు మోపడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. నందిగామలో షాడో ఎమ్మెల్యే అనేపదాన్ని ప్రవేశపెట్టింది టిడిపి నాయకులే నని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి పంటకు సరైన మద్దతు ధరకే సకాలంలో పండిన పంటను కొనుగోలు చేసి రైతులను ఆదుకున్న ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంటను కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం 22 నెలల పరిపాలన కాలంలో స్థానిక ఎమ్మెల్యే కానీ, కూటమి ప్రభుత్వం కానీ ప్రజలకు, రైతులకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. రైతులు కష్టపడి పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేయలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని ఆరోపించారు. తెలుగుదేశం నాయకులపై మీ అనుకూల పత్రికలో వచ్చిన అవినీతి ఆరోపణలు, పలు కథనాలను ఖండించే దమ్ము ధైర్యం లేక వైసీపీ నాయకులు పై బుద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అసలు మీ వైఖరి ఏంటో మీ విధానాలు ఏంటో ప్రజలందరూ గమనిస్తూన్నారనే విషయాన్ని మర్చి పోవద్దని సూచించారు. తెలుగుదేశం నాయకులు వారి అవినీతి మరకలను కప్పిపుచ్చుకునేందుకే మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన రావు, ఎమ్మెల్సీ అరుణ్ కుమార్, లపై అసత్య ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. పత్రికలో వచ్చిన కథనాలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే, స్థానిక మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కూటమి నాయకులుపై ఉందని సూచించారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తే ధైర్యంగా ఎదుర్కొంటామని, మీరు ఎన్ని అక్రమ కేసులు పెట్టినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భయపడేది లేదని, ప్రజలు, రైతుల పక్షాన నిలబడి వారికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని తెలియజేశారు.

గోద్రెజ్ జెర్సీ ఇండియా 202526 ఆర్థిక సంవత్సరం లాక్టోగ్రాఫ్ ఫలితాలు

విజయవాడ, మార్చి 19, ప్రభాతవార్త : భారతదేశంలో పాలతో ఉన్న అనుబంధం గోద్రెజ్ జెర్సీ విడుదల చేసిన లాక్టోగ్రాఫ్ నివేదిక ప్రకారం.. భారత దేశంలో 75.8 శాతం మంది ఇప్పుడు యాక్టివ్ డైరీ వినియోగదారులుగా ఉన్నారు. అంటే వీరు కేవలం పాలు మాత్రమే కాకుండా పెరుగు, పనీర్, నెయ్యి, వెన్న, లస్సీ, యోగర్ట్, చీజ్ వంటి రకరకాల పాల ఉత్పత్తులను క్రమం తప్పకుండా వాడుతున్నారు. యాక్టివ్ డైరీ వినియోగదారులలో జాతీయ స్థాయిలో వంటల్లో, భోజన అనుబంధ పదార్థాలుగా, చిరుతిళ్లుగా మరియు వేడుకలలో డైరీ పోషిస్తున్న పాత్రను ఈ విస్తృత వినియోగం నొక్కి చెబుతోంది.

దేశవ్యాప్త ఇసుజు ఐకేర్ ప్రీసమ్మర్ క్యాంప్ ను ప్రకటించిన ఇసుజు మోటార్స్

విజయవాడ, మార్చి 19, ప్రభాతవార్త : ఇసుజు మోటార్స్ ఇండియా తన ఇసుజు డిమ్యాక్స్ పిక్ అప్స్, ఎస్ యువీలకు ఒక దేశవ్యాప్త ఇసుజు ఐ కేర్ ప్రీసమ్మర్ క్యాంప్‌ను నిర్వహిస్తుంది. దేశవ్యాప్తంగా సమస్యలులేని డ్రైవింగ్ అనుభవము కొరకు నిర్వహణ పరీక్షలను అందించడం ఈ సేవా శిబిరం లక్ష్యం. ఇసుజు కేర్ ప్రయత్నం అయిన ఈ ప్రీసమ్మర్ క్యాంప్ అన్ని ఇసుజు అధీకృత డీలర్ సర్వీస్ అవుట్ లెట్స్ లో 2328 మార్చ్ 2026 మధ్యలో (రెండు రోజులు కలుపుకొని) నిర్వహించబడుతుంది.

నిరుద్యోగులకు నిజమైన ఉగాది కానుక 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల

-మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు, మార్చి 19, ప్రభాతవార్త : ఉగాది పండుగ సందర్భంగా నిరుద్యోగ యువతకు మంత్రి నారా లోకేష్ జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం హర్షణీయ మని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గ



టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయకత్వంలో, మంత్రి లోకేష్ చొరవతో ఒక వైపు రాష్ట్రానికి కొత్త పరిశ్రమలను తీసుకువస్తూ, మరో వైపు జాబ్ క్యాలెండర్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. జాబ్ క్యాలెండర్‌లో ముఖ్యంగా విద్య, పోలీస్ శాఖలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం ప్రభుత్వ సంకల్పాన్ని స్పష్టంగా చూపిస్తోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన ఎమ్మెల్యే, ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి జగన్‌రెడ్డి యువతను మోసం చేశారని, కమిషన్ల కోసం ఉన్న పరిశ్రమలను కూడా రాష్ట్రం నుంచి వెళ్లగొట్టారని ఆరోపించారు. దీంతో నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా కట్టుబడి పనిచేస్తోందని, నిరుద్యోగులకు నారా లోకేష్ పెద్దన్నలా అండగా నిలుస్తున్నారని తెలిపారు. 2026 జాబ్ క్యాలెండర్ విడుదల ద్వారా యువత ఆశలకు అనుగుణంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఇది కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని చెప్పారు. రాష్ట్రంలో 10,060 ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్ విడుదల కావడం శుభ పరిణామమని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండు సంవత్సరాల్లో సుమారు 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు.

సెలవుదినాలలో కూడ పన్ను చెల్లింపు కోసం క్యాష్ కౌంటర్లు : కమీషనర్ ధ్యానచంద్ర

విజయవాడ కార్పొరేషన్,మార్చి 19,ప్రభాతవార్త : సెలవుదినాలలో కూడ పన్ను చెల్లింపులకు క్యాష్ కౌంటర్లు అందుబాటులో ఉంటాయని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆస్థి పన్నుపై 50 శాతం వడ్డీ మాఫీ ప్రకటించిన నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని చిట్టినగర్ కలరా హాస్పటల్,హెచ్‌బి కాలని,విఎంసి ప్రధాన కార్యాలయం, సత్యన్నారాయణపురం ఎకెటిపి స్కూల్,సిబిగ్‌నగర్ రైతుబజార్,పాయకాపురం అపనా బజార్,పటమట సర్కిల్ కార్యాలయం,ఈఎస్ఐ హాస్పటల్ దగ్గర,బివిఆర్ కాంప్లెక్స్,పటమట,సాయిబాబా గుడి వద్ద,కృష్ణలంక ఎపిఎస్ఆర్ఎం స్కూల్ వద్ద ఉన్న క్యాష్ కౌంటర్లు సెలవు దినాలలో కూడ ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. కావున ప్రజలందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా ఆయన కోరారు.

పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

పెనమలూరు మార్చి 19 ప్రభాతవార్త : ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో సహాయకరంగా తోడ్పాటుగా ధైర్యంగా అండగా ఉందని పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడేప్రసాద్ అన్నారు గురువారం పోరంకి తెదేపా పార్టీ కార్యాలయంలో తాడిగడప మున్సిపాలిటీ కానూరు గ్రామానికి చెందిన వీరంకి సాంబశివరావు కు గుండె ఆపరేషన్

చేయాలని వైద్యులు తెలియపరచడంతో స్థానిక శాసనసభ్యులు బోడె ప్రసాద్ గారి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మూడు లక్షల 45 వేల రూపాయలను హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం అనగా ఆపరేషన్ కు అయ్యే ఖర్చును ఎల్ఓసి చెక్కును ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేక అనారోగ్య సమస్యలతో బాధపడే వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఆసరాగా వారి జీవితాలకు ఉపశమనం కలిగిస్తుందని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు, కానూరు తెదేపా నాయకులు పాల్గొన్నారు

ఆర్డీవోను మర్యాదపూర్వకంగా కలిసిన తెదేపా నాయకులు

తిరువూరు, మార్చి 19, ప్రభాతవార్త : ఎన్టీఆర్ జిల్లా తిరువూరు టౌన్ రెవిన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డివో)గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏ కుమార్‌ను కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన పట్టణ తెదేపా నేతలు వారిని శాలువాలు

పూల బొకేలతో సత్కరించిన పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లెల శ్రీనివాస్ రాష్ట్ర బీసీ సెల్ నాయకులు కందిమళ్ళ శేషగిరిరావు శ్రీ సీతారామలింగేశ్వర దేవస్థానం చైర్మన్ జంగాల మురళీ శ్రీ వెంకటాచల స్వామి వారి దేవస్థానం చైర్మన్ పర్వతం శ్రీనివాసరావు రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి కొత్తపల్లి ఆనంద్ స్వరూప్ మీనుగు శ్రీనివాసరావు విశ్వనాధుని మాధవచారి చీపి ప్రభాకర్ రావు షేక్ హుస్సేన్ కందిమళ్ళ సాయి సుమత్ తదితరులు స్థానికంగా ఉన్న రెవిన్యూ సమస్యలపై ఆర్డీవోతో చర్చించారు.

ఫ్యాబ్ ఇండియాతో ఉగాది కలెక్షన్‌తో కొత్త ఆరంభాల వేడుక

అమరావతి, మార్చి 19, ప్రభాతవార్త : నూతన ఆరంభాలు సంపద తో కూడిన పంటకు ప్రతీక ఉగాది పండుగ. ఈ పండుగను పురస్కరించుకుని ఫ్యాబ్ ఇండియా తమ ప్రత్యేకమైన ఉగాది కలెక్షన్ ను తీసుకువచ్చునట్లు వెల్లడించింది. సంప్రదాయాలలో, ఆనందకరమైన ప్రారంభాల కోసం రూపొందించబడిన ఈ క్యూరేటెడ్ శ్రేణి మొత్తం కుటుంబానికి పండుగ సంతోషాలను అందిస్తుంది, వీటిలో పురుషులు, మహిళలు , పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన దుస్తులు పండుగ స్ఫూర్తిని అందంగా ప్రదర్శిస్తాయి. మహిళల శ్రేణిలో హ్యాండ్‌బ్లాక్ ప్రింటెడ్ చీరలు, సిల్క్ ఎంబ్రాయిడరీ కుర్తాలు , బనారసి , చికంకరి దుపట్టాల యొక్క కాలాతీత అందం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. శక్తివంతమైన హ్యాండ్‌బ్లాక్ ప్రింటెడ్ చోలి లెహెంగా సెట్లు ఉన్నాయి.

వినియోగదారుల న్యాయ ర్యాంకింగ్‌లో పెద్ద రాష్ట్రాల్లో మొదటి స్థానంలో ఆంధ్రప్రదేశ్

అమరావతి, మార్చి 19, ప్రభాతవార్త : భారతదేశంలో మొట్టమొదటిసారిగా వివాదాల పరిష్కార కమిషన్ సామర్థ్యాలను పరిశీలించిన ఇండియా జస్టిస్ రిపోర్ట్ (ఐజెఆర్) కన్స్యూమర్ జస్టిస్ రిపోర్ట్ (వినియోగదారుల న్యాయ నివేదిక 2026)ను విడుదల చేసింది. భారతదేశ వ్యాప్తంగా 19 పెద్ద మరియు మధ్య తరహా (ఒక్కొక్కటి కోటి కంటే ఎక్కువ జనాభాతో) రాష్ట్రాల జాబితాలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత మధ్యప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు ఆ తరువాత స్థానాలలో నిలిచాయి. సమాచార హక్కు చట్టం కింద చేసిన విచారణలు, పార్లమెంటరీ ప్రతిస్పందనల ద్వారా పొందిన పబ్లిక్ డేటాను ప్రధానంగా ఉపయోగించి చేసిన ఈ అధ్యయనం బడ్జెట్లు, మౌలిక సదుపాయాలు, మానవ వనరులు, పనిభారం, వైవిధ్యం అనే ఫిల్టర్‌ల ద్వారా రాష్ట్ర పనితీరును అంచనా వేసింది. వినియోగదారుల రక్షణ చట్టం, 2019 ప్రకారం చట్టబద్ధమైన బాధ్యతలను నెరవేర్చడానికి రాష్ట్రాలు ఎంత బాగా సన్నద్ధమయ్యాయో ఈ ర్యాంక్ సూచిస్తుంది.

పండగ షాపింగ్ తెచ్చిన అమెజాన్

**అమరావతి, మార్చి 19, ప్రభాతవార

ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దుతో జగన్, వైసీపీనేతల భూ కబ్జా కుట్రలకు పాతరేసిన కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, మార్చి 19, ప్రభాతవార్త: ల్యాండ్ టైటిల్ యాక్ట్ చట్టం రద్దుతో జగన్..వైసీపీనేతల భూ కబ్జా కుట్రలు, ఆలోచనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆదిలోనే పాతరేసిందని, ప్రజల భూములన్ని కాపాడిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.బుధవారం రాత్రి ఆయన యడ్లపాడు మండలం సొలసలో నిర్వహించిన "రైతన్నా మీకోసం – రైతన్న సేవలో మనమంచి ప్రభుత్వం" కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా గ్రామంలోని రైతుల ఇళ్లకు వెళ్లి, ప్రభుత్వ ప్రచార కరపత్రాలు పంపిణీ చేసి, ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన సాగువిధానాలను వారికి వివరించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ప్రత్తిపాటి మాట్లాడారు. ప్రజలకు ఏది కావాలో తెలుసుకొని మరీ పనిచేయడంలో చంద్రబాబు ఎంతో ముందుచూపుతో పనిచేస్తున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. సాంప్రదాయ పంటల సాగుకు స్వస్తిచెప్పి, కొత్త వాటిపై రైతులు దృష్టిసారించాల్సిన సమయం వచ్చిందని, కేంద్ర..రాష్ట్ర ప్రభుత్వాల సాగు రాయితీలు, ప్రోత్సాహకాల్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు.

కూటమిప్రభుత్వ పాలన నిత్య పండుగను తలపిస్తోందని, ప్రజల జీవన విధానంలో ఎంతో మార్పు వచ్చిందన్నారు. పత్తి, మిర్చి, పొగాకు వంటి పంటల సాగుకు అలవాటుపడిన రైతులు..ఇతర పంటల సాగుపై అవగాహన పెంచుకునేలా వ్యవసాయ అధికారులు, సిబ్బంది నిత్యం పనిచేయాలన్నారు. వ్యవసాయంతో పాటు.. గేదెలు, మేకల, గొర్రెలు, కోళ్ల పెంపకంతో అదనపు ఆదాయం పొందవచ్చని, వాటి పెంపకానికి కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఆర్థికసాయం అందిస్తున్నాయని ప్రత్తిపాటి చెప్పారు.

కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు మద్దూరి శ్రీనివాస రెడ్డి, కందిమల్ల రఘురామారావు, పిచ్చి రెడ్డి, అగ్రికల్చర్ అధికారులు, హార్టికల్చర్ అధికారులు, ఎమ్మార్వో, ఎంపీడీవోలు, గ్రామ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అసిస్ట్ డైరెక్టర్ రంగారావుకు కళారత్న పురస్కారం : సిఎం చంద్రబాబు చేతుల మీదుగా అవార్డు ప్రదానం

చిలకలూరిపేట, మార్చి 19, ప్రభాతవార్త: పల్నాడు జిల్లా చిలకలూరిపేట గడ్డపై మరో కీర్తి కిరీటం చేరింది. ప్రముఖ స్వచ్ఛంద సంస్థ అసిస్ట్

డైరెక్టర్ జాష్టి రంగారావును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక కళారత్న (హంస) పురస్కారంతో గౌరవించింది. ఉగాది పురస్కారాల్లో భాగంగా సాంఘిక సేవా విభాగంలో ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ మేరకు విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రంగారావు ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

అర్ధ శతాబ్దపు సేవ ప్రస్థానం గత 50 ఏళ్లుగా అసిస్ట్ సంస్థ ద్వారా రంగారావు గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా అలుపెరగని కృషి చేస్తున్నారు. కేవలం ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కృష్ణా జిల్లాలతో పాటు తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా పరిధిలోని 351 గ్రామాలలో తన సేవా ముద్ర వేశారు.

విస్తృత సేవా కార్యక్రమాలు:

నీటి వనరులు: గ్రామాల్లో సాగు మరియు తాగునీటి సమస్య పరిష్కారానికి పెద్ద ఎత్తున చర్యలు.

మహిళా సాధికారత: పేదరిక నిర్మూలనలో భాగంగా ఒంటరి మహిళలకు ఆర్థిక చేయూత.

సామాజిక భద్రత: వృద్ధులకు అండగా నిలవడంతో పాటు, యువతకు స్వయం ఉపాధి మరియు ఉద్యోగ అవకాశాల కల్పన.

రోటరీ సేవలు: 2004-05 కాలంలో రోటరీ జిల్లా 3150 గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించి, తెలుగు రాష్ట్రాల్లో అనేక సేవా కార్యక్రమాలకు నేతృత్వం వహించారు.

జాష్టి రంగారావుకు ఈ పురస్కారం లభించడం పట్ల పట్టణ ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిరంతర సేవకు దక్కిన సరైన గుర్తింపు ఇదని కొనియాడారు.

విద్యార్థినికి లాప్ టాప్ అందించిన యాస్మిన్

చిలకలూరిపేట, మార్చి 19, ప్రభాతవార్త: ప్రతిభ కలిగిన పేద విద్యార్థినికి లాప్ టాప్ ను ప్రముఖ వ్యాపారస్థులు లక్కీ రోడ్ లైన్స్ అధినేత యూసుఫ్ అలీ, కరీమాల కుమార్తె ఒయాసిస్ సంస్థ సభ్యురాలు యాస్మిన్ బుధవారం అందజేశారు.

చిలకలూరి పేట పట్టణానికి చెందిన తోట గాయిత్రి ఆర్ వి ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్ 3వ సంవత్సరం చదువుతుంది. ప్రతిభ కలిగిన విద్యార్థినికి పేదరికంతో తన ఉన్నత చదువుకు ఇబ్బంది కలగకుండా ఉపయోగపడే లాప్ టాప్ ను అందించటం జరిగిందని ఒయాసిస్ సంస్థ అధ్యక్షకార్యదర్శులు డాక్టర్ కందిమళ్ల జయమ్మ, కరణం విజయలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా తోట గాయిత్రికి సహాయసహకారాలు అందించిన యూసుఫ్ అలీ కుటుంబసభ్యులను ఒయాసిస్ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శైలజ, సంధ్య, కరణం సాయి తన్మయి తదితరులు పాల్గొన్నారు.

రుజుమార్గం చూపే గ్రంథం అవతరించిన నెల రంజాన్

చిలకలూరిపేట, మార్చి 19, ప్రభాతవార్త: రుజుమార్గం చూపే గ్రంథం అవతరించిన నెల రంజాన్ అని, మైస్ కంప్యూటర్స్

అధినేత షేక్. ఆదం షఫీ అన్నారు. గురువారం స్థానిక రహమత్ నగర్లో ఒక ప్రైవేటు కార్యక్రమంలో 45 మంది ముస్లిం పేదలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ ప్రత్యేకతకు కారణం ఖురాన్ అవతరించిందని, అలాగే విశ్వ నాగరికతకు విశిష్ట సేవలు అందించింది ఇస్లాం అని, ఇస్లాం మత పవిత్ర సాంప్రదాయాలకు ప్రతీకక జరుపుకునే మహత్తరమైన పండుగ రంజాన్ అని అన్నారు. తన వంతు సహాయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించానని అన్నారు.

నవఉషస్సులు, షడ్రుచుల కలబోతే ఉగాది

-ఈ సంవత్సరాది రాష్ట్ర ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలి: ప్రత్తిపాటి

చిలకలూరిపేట, మార్చి 19, ప్రభాతవార్త: నవ ఉషస్సులు, షడ్రచుల సమ్మేళనాల కలబోత అయిన ఈ తెలుగు కొత్త సంవత్సరాది ఉగాది ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, ముఖ్యంగా రైతులకు ఈ ఏడాది పంటలు సమృద్ధిగా

పండి కలిసి రావాలని, మహిళలు.యువత ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆకాంక్షించారు.

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం ఆయన తన నివాసంలో సతీసమేతంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తోట బ్రహ్మస్వాములు ఆధ్వర్యంలో పండితులతో ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణాన్ని ఆలకించి, తనను కలిసేందుకు వచ్చిన నాయకులు, కార్యకర్తలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. పట్టణంలోని శ్రీ పద్మావతి గోదాదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ప్రత్తిపాటి దంపతులు, ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, పంచాంగ శ్రవణంలో పాల్గొని అర్చకుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి మందిరంలో ప్రత్యేక పూజలు

కారంపూడి, మార్చి 19 ప్రభాతవార్త: తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని కారంపూడి సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. షిరిడి సాయి సత్యసాయి మందిరంలో స్వామివారికి నగర సంకీర్తన, అభిషేక పూజలు చేశారు. స్వామి విగ్రహం ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. పండుగ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

గెలుపు, ఓటములకు అతీతంగా ప్రజలకోసం పోరాడే పార్టీ తెదేపా : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, మార్చి 19, ప్రభాతవార్త: పట్టణం నుంచి గెలుపొందిన టీడీపీ కౌన్సిలర్లు అందరూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నారని, ప్రజా భిమానం ఆదరణ పొందిన నాయకులను వారు ఎప్పుడూ గుర్తుంచుకుంటారని మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లా రావు తెలిపారు. గడచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టణం నుంచి తెలుగుదేశం కౌన్సిలర్లుగా గెలుపొంది, ప్రస్తుతం పదవీకాలం పూర్తయిన వారికి ఉగాది పండుగను పురస్కరించుకొని టీడీపీ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ప్రత్తిపాటి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

పదవులకు అతీతంగా స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపుకై సమిష్టిగా పనిచేయండి.. పురపాలికల్లో ప్రత్యేక అధికారుల పాలన వచ్చినప్పటికీ, కౌన్సిలర్లు ప్రజా సమస్యల పరిష్కారంలో మునుపటిలానే సమర్థంగా పనిచేయాలని, 5, 6 నెలల్లో రాబోయే స్థానిక సంస్థలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటినుంచే పార్టీ గెలుపుకోసం సమిష్టిగా పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు. టీడీపీ తరుపున గెలిచి, గత ప్రభుత్వంలో నాటి పాలకుల అరాచకాలపై కౌన్సిలర్లు అందరూ ధైర్యంగా పోరాడారని ప్రత్తిపాటి కొనియాడారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు, వేధింపులు.. కక్షసాధింపులు సహజమని, అన్నిటినీ తట్టుకొని మనల్ని ఆదరించిన పార్టీ, ప్రజలకోసం పనిచేయడమే నిజమైన నాయకత్వమని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

కష్టకాలంలో పార్టీని, ప్రజల్ని విడవ కుండా నిలిచేవారే ఎప్పటికైనా రాజకీయాల్లో మనుగడ సాధించగలరని చెప్పారు. తాను అధికారంలో కంటే ప్రతిపక్షంలోనే ఎక్కువ సమయం ప్రజలకోసం నిలిచానని, ఉమ్మడి గుంటూరు జిల్లాలో పార్టీ పటిష్టత కోసం విరామం లేకుండా శ్రమించానని ప్రత్తిపాటి

తెలిపారు. ప్రస్తుత కౌన్సిలర్ అభ్యర్థులే వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారని, ఎవరూ అధైర్యపడాల్సిన పనిలేదని ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు. పార్టీల గుర్తులతో, పార్టీలతో సంబంధం లేకుండా జరిగే ప్రతి ఎన్నికలో టీడీపీ విజయమే లక్ష్యంగా అందరూ కష్టపడి పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు.

కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ నాయకులు మురకొండ మల్లిబాబు, కొత్త కోటేశ్వరరావు, ముల్లా కరీముల్లా, షేక్ మస్తాన్ వలి, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రత్తిపాటి సమక్షంలో తెదేపాలో చేరిన 40 వైకాపా కుటుంబాలు

చిలకలూరిపేట, మార్చి 19, ప్రభాతవార్త: ఉప్పరపాలెం గ్రామానికి చెందిన 40 వైసీపీ కుటుంబాలు గురువారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి సమక్షంలో టీడీపీలో చేరారు.గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రత్తిపాటి వారికి టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ ఆవిర్భావం నుంచి అదే పార్టీని నమ్ముకొని ప్రతి ఎన్నికలో గెలుపుకోసం

కష్టపడి పనిచేశామని, తమ ప్రభుత్వంలో గ్రామాన్ని అభివృద్ధి చేయాలనుకున్న తమ ఆలోచనలు కార్యరూపం దాల్చ నందునే వైసీపీని వీడి, టీడీపీలో చేరామని ఉప్పరపాలెం గ్రామ మాజీ వైసీపీ కార్యకర్తలు తెలిపారు. గ్రామాభివృద్ధికి తగిన సహాయ సహకారాలు అందిస్తానని, కూటమిప్రభుత్వంలో గ్రామస్తులు అందరూ పార్టీలు, వర్గాలకు అతీతంగా గ్రామాభివృద్ధికి పాటుపడాలని ఈ సంధ్భంగా ప్రత్తిపాటి సూచించారని తాజాగా టీడీపీలో చేరిన వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, కళ్యాణ చక్రవర్తి, వీర్ల అంకమ్మ, దేరంగుల శంకర్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వంటగ్యాస్ సమస్య లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి: సీపీఐ ఏరియా కార్యదర్శి

మాచర్ల, మార్చి 19 ప్రభాతవార్త: ఇజ్రాయిల్ – ఇరాన్ యుద్ధ ప్రభావంతో ఇబ్బందికరంగా మారిన వంట గ్యాస్ సమస్యలను అధిగమించేలా వెంటనే ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సీపీఐ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వంట గ్యాస్ సకాలంలో దొరకక మాచర్లతోపాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలపారు. మాచర్లలో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను పట్టణంలోని ఫాతిమా గ్యాస్ డీలర్‌తోపాటు మరికొంతమంది హోటళ్లకు గ్యాస్‌ను బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తున్నట్లు ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు సకాలంలో వంటగ్యాస్‌ను అందించాల్సిన డీలర్లు, వచ్చిన సిలిండర్లను బ్లాక్ చేయడం

బాధాకరమన్నారు. సిలిండర్లను అధిక రేట్లకు బ్లాక్‌లో కొనుగోలు చేస్తున్నామంటూ హోటల్ యజమానులు తినుబండారాలను అమాంతంగా ధరలు పెంచుతున్నారన్నారు. నియంత్రించాల్సిన అధికారులు దృష్టి సారించకపోవడంతో గ్యాస్ డీలర్లు, హోటల్ యజమానుల ఇష్టారాజ్యమైందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్యాస్ బుకింగ్‌కు 45 రోజులు గడువును తగ్గించి 30 రోజులకు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. సిలిండర్లను బ్లాక్‌లో విక్రయాలు జరుపుతున్న ఫాతిమా గ్యాస్ డీలర్‌పై చర్యలు

జాబ్ క్యాలెండర్ నిర్ణయం చారిత్రాత్మకం : ఎమ్మెల్యే భాష్యం

పెదకూరపాడు,మార్చి 19 ప్రభాతవార్త: యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం తీసుకున్న జాబ్ క్యాలెండర్ నిర్ణయం చారిత్రాత్మకమని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు.నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర యువతకు బంగారు భవిష్యత్ అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ప్రకటించడం హర్షణీయమన్నారు.యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, ఇప్పటికే కేవలం 20 నెలల్లోనే 6,28,347 ఉద్యోగాలను అందించడం ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనమన్నారు. అదేవిధంగా రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులతో 25 లక్షల ఉద్యోగ అవకాశాలు సృష్టించేలా ప్రముఖ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చు కోవడం రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు.జాబ్ క్యాలెండర్‌లో భాగంగా విద్య, పోలీస్ శాఖలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలిపారు. మెగా

డీఎస్సీ ద్వారా ఇప్పటికే పెద్దఎత్తున టీచర్ పోస్టులను భర్తీ చేయగా, మరోసారి డీఎస్సీతో పాటు జూనియర్ లెక్చరర్ పోస్టుల కోసం 3,000 ఖాళీలు భర్తీకి చర్యలు తీసుకుంటున్నా మన్నా రు. విశ్వవిద్యాల యాల్లో ఖాళీగా ఉన్న 1,500 అధ్యాపక పోస్టులను భర్తీ చేయడం ద్వారా ఉన్నత విద్యను బలోపేతం చేయనున్నట్లు చెప్పారు.ఇంకా పరిపాలనా విభాగంలో గ్రూప్1, గ్రూప్2 పోస్టులకు దాదాపు 600 ఖాళీలు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం 1,000 పోలీస్ కానిస్టేబుల్, 400 ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు.జాబ్ క్యాలెండర్ ప్రత్యేకతగా పారదర్శకతకు పెద్దపీట వేయడం జరిగిందని, నోటిఫికేషన్ విడుదల నుండి నియామక ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రతి దశకు స్పష్టమైన గడువులు నిర్ణయించడం అభ్యర్థులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.రాష్ట్ర యువత అందరూ ఈ జాబ్ క్యాలెండర్‌ను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పిలుపునిచ్చారు.

యువతకు ఉగాది కానుకగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన కూటమి ప్రభుత్వం

-రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి వక్కంటి అజయ్ కుమార్

సత్తెనపల్లి, మార్చి 19, ప్రభాతవార్త: యువగళం పాదయాత్రలో టిడిపి జాతీయ అధికార ప్రతినిధి, ప్రస్తుత మంత్రి లోకేష్ రాష్ట్రంలోని నిరుద్యోగ

యువతీ,యువకులకు మాట ఇచ్చారో 20 లక్షల ఉద్యోగ కల్పన చేస్తామని రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి వక్కంటి అజయ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, అ దిశగానే కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. 20 నెలల కూటమి పరిపాలనలో 6,28,347 ఉద్యోగాలు యువతకి అందించడం జరిగిందన్నారు. వీటితో పాటు రాష్ట్రానికి 23 లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకు రావడం జరిగిందని తెలిపారు. జాబ్ క్యాలెండర్ లో ముఖ్యంగా విద్యా, పోలీస్ శాఖలకు పెద్దపీట వేయడం జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే మెగా డిఎస్సీ ప్రకటించి భారీగా టీచర్ పోస్టులు భర్తీ చేయడం తో పాటు నేడు మరో సారి డిఎస్సీని జూనియర్ లెక్చరర్ పోస్టుల కోసం 3000 ఖాళీలను ప్రకటించడం జరిగిందని గుర్తుచేవారు. .ఉన్నత విద్యను బలోపేతం చేసే దానికి వివిధ యూనివర్సిటీ ల్లో ఉన్న అధ్యాపక 1500 పోస్టులు భర్తీ చేస్తుందన్నారు. పరిపాలన విభాగంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రూప్ 1 గ్రూప్ 2 ఉద్యోగాల కోసం 600 పోస్టులతో పాటు శాంతి భద్రతల పరిరక్షణ కోసం 1000 కానిస్టేబుల్ పోస్టులు 400 ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ ఇస్తుందన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు విద్యార్థి, యువతకు అన్ని విధాలుగా అండగా నిలిస్తే, గతంలో సిఎంగా జగన్ రెడ్డి మాత్రం తన అవినీతి అరాచక పాలనతో విద్యార్థి, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను లేకుండా చేసి యువత బవిష్యత్ ప్రశ్నార్థకం చేశారని దుయ్యబట్టారు.

పేదలకు ఉచితంగా భోజనం వితరణ చేసిన 'దివ్వెల' యువతకు స్ఫూర్తిదాయకం

-పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు చిల్లంచర్ల కళ్యాణ్

సత్తెనపల్లి, మార్చి 19, ప్రభాతవార్త: భరతమాత అన్నప్రసాద వితరణ పథకం ద్వారా దాతల సహకారంతో నిరుపేదలకు ఉచితంగా భోజనం నిరంతరం అందిస్తున్న దివ్వెల శ్రీనివాసరావు యువతకు

స్ఫూర్తి అని సత్తెనపల్లి పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు చిల్లంచర్ల కళ్యాణ్ పేర్కొన్నారు. సత్తెనపల్లి పట్టణంలోని యానాది కాలనీలో గురువారం మధ్యాహ్నం 2 గంటలకు భరతమాత అన్నప్రసాద వితరణ పథకం 783 రోజుగా సత్తెనపల్లి పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు చిల్లంచర్ల కళ్యాణ్ మేనత్త కొత్త మీనాక్షమ్మ పుణ్య తిది సందర్భంగా ఆమె ఆత్మకు సద్గతులు కలగాలని కోరుతూ వారి ఆర్థిక సహాయంతో 121మంది నిరుపేదలకు ఉచితంగా భోజనం అందించారు. ఈ సందర్భంగా దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి కార్యక్రమ దాతకు వీరి కుటుంబ సభ్యులకు , కార్యక్రమంలో సేవలు అందించిన దమ్మాలాపాటి బాల వెంకటేశ్వర్లు, ఆయన కుమారుడు, షేక్ బుడేకు, గ్యాస్ కొరత ఉన్నా కట్టెల పొయ్యి మీద అదే ధరకు రుచి, శుచి కరమైన భోజనం అందించిన క్యాటరింగ్ ఓగిబోయిన కొండలుకు హృదయ పూర్వక ధన్యవాదాలు అని తెలిపారు.

ఉచిత మంచినీటి చలివేంద్రం ప్రారంభించిన వైకాపా నేత సుధీర్ భార్గవ్ రెడ్డి

రాజుపాలెం,మార్చి 19, ప్రభాతవార్త: మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో షేక్ అక్బర్ స్మారకార్థం కుమారులు కమల్ బాషా చలివేంద్రం ఏర్పాటు చేయగా, సత్తనపల్లి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి గురువారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవికాలం రాబోతున్న సందర్భంగా ప్రజలకు ఇబ్బంది

కలగకుండా మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అక్బర్ కుమారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దొంతి రెడ్డి సునీత శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు, ఎస్ కే బుడే, సుభాని, బక్కలి సైదా, డి కోటేశ్వరావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గురజాల మండలంలో చలివేంద్రాలు ప్రారంభం

గురజాల, మార్చి 19 ప్రభాతవార్త : రానున్న వేసవి దృష్టిలో ఉంచుకొని గురజాల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యాన గురజాల మండలంలో 14

చలివేంద్రాలను ఉగాది పర్వదినమైన గురువారం ప్రారంభించారు. పట్టణంలోని బ్రహ్మనాయుడు కూడలి, గాంధీ బొమ్మ సెంటర్, మాదుగుల రోడ్డు, కారంపూడి రోడ్డు, హైస్కూల్ సెంటర్‌లలో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. అలాగే మండలంలోని ఐదు గ్రామాల్లో కూడా చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్‌చార్జి చైర్మన్ బడేజాని, నేలవల్లి బొల్లయ్య, చాగంటి శ్రీను, నవులూరి శ్రీరామ్మూర్తి, శరమాల హనుమంతురావు, అడపా శ్రీనివాసరావు, చీతిరాల సుబ్బారావు, పెరుమాళ్ల ప్రభాకరరావు, చిన్ని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో కురిసిన వర్షం దాటికి ముంపుకు గురైన 3వంతెనల ప్రాంతం

5వపేజీ తరువాయి

గురైన ప్రభావానికి మెకానిక్ షెడ్ కు మరమ్మతుల నిమిత్తం తీసుకొని రావలసిన పరిస్థితి ఏర్పడింది. వర్షం పడినప్పుడల్లా తమకు ఈ నరకం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అర్ధగంట పాటు కురిసిన వర్షం ప్రభావానికి అటుగా ప్రయాణించాలంటే కనీసం మూడు గంటల పాటు ఆగాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.

అనుకున్నదొక్కటి... అయినది మరొకటి ఇలా మూడు వంతుల ఏరియా...?

రైల్వే శాఖ అధికారులు ఏదో తమ పాటికి తాము మూడు వంతులకు అదనంగా మరో రైల్వే ట్రాక్ నిమిత్తం నిమిత్తం మరో కానును ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకొని పనులు ప్రారంభించారు. దీనిని అవకాశం గా తీసుకున్న గుంటూరు నగర మేయర్, తూర్పు, పశ్చిమ ఎమ్మెల్యేలు, అప్పటి నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, పలువురు టిడిపి నేతలు ఈ క్రెడిట్ మనం కొట్టేద్దామని ఉద్దేశంతో ఈ మాటలకు ఆఖరికి కేంద్ర సహాయ మంత్రి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ డొంక రోడ్డు 3 వంతెనల ప్రాంతంలో వర్షం పడినప్పుడు వర్షపు నీటితో ముంపుకు గురవుతుందని, చుక్క నీరు లేకుండా చేస్తామని ప్రగల్భాలు పలికారు. అయితే గతం కంటే ఈ మధ్యకాలంలో చిన్నపాటి వర్షానికి కూడా ముంపుకు గురైన మురుగునీరులో ప్రయాణించాల్సిన పరిస్థితి దాపురించిందని అనేకమంది ప్రజలు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. ఈమధ్య వరుసగా గతంలో కంటే ఎక్కువగా ముంపుకు గురి కావటం, గంటల తరబడి మురుగునీరు నిల్వ ఉండటం జరుగుతూనే ఉంది. ఇప్పుడు వారంతా ఏదో క్రెడిట్ కొట్టేద్దామని మనం చెప్పిన మాటలకు, ఇక్కడ జరిగే పనులకు పొంతన లేకుండా పోయిందని తలలు పట్టుకుంటున్నారు. అనుకున్నదొక్కటయితే.... అయినది మరొకటిలా 3 వంతెనల ఏరియా ప్రాంతం తయారయిందని వర్షం పడినప్పుడల్లా కార్పొరేషన్ అధికారులు తీవ్ర భయ

పల్నాడు జిల్లా వార్త



చందన అలంకరణలో కళ్యాణ వెంకటేశ్వరస్వామి దర్శనం

సత్తెనపల్లి, మార్చి 19, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణంలో వడ్డవల్లి కూరగాయలు మార్కెట్ వద్ద ఉన్న శ్రీ రామాలయం, వేంకటేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో గురువారం తెలుగు నూతన సంవత్సరం పరాభవ ఉగాది నామ సంవత్సర సందర్భంగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారికి చందనత్సవం గంధం అలంకరణ చేశారు.స్వామివారిని గంధం అలంకరణతో చూసేందుకు ఉగాది పర్వదిన సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.. శ్రీరామచంద్రమూర్తిని కూడా ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వాసవీ అమ్మవారికి ప్రత్యేకాలంకరణ

సత్తెనపల్లి, మార్చి 19, ప్రభాతవార్త: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సత్తెనపల్లి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఉదయం నుంచి భక్తులు పెద్దఎత్తున ఆలయానికి విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఉగాది పర్వదినం సందర్భంగా అమ్మవారికి జరిపిన విశేష అలంకరణ భక్తులను ఆకట్టుకుంది.స్థానిక పెద్దలు, ఆర్యవైశ్య ప్రముఖులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

రంజాన్ తోఫా పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట మార్చి 19 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా వైఎస్ఆర్సిపి వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. స్థానిక రామిరెడ్డి పేట లోని అమెరికా బజార్లో గురువారం వైఎస్ఆర్సిపి నాయకులు ఖాజావలి మాస్టార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రంజాన్ తోఫా ఉచిత నిత్యవసర వస్తువుల పంపిణీకి డాక్టర్ గోపిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది క్రమం తప్పకుండా పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందించడం ఖాజావలి మాస్టారు నిర్వహిస్తున్నారని తెలిపారు. ముస్లిం సోదరులకు అతిపెద్ద పండుగ రంజాన్ రోజున ఏ పేద కుటుంబం ఆకలితో ఉండకూడదని ఈ కార్యక్రమా న్ని ఎన్నో ఏళ్లుగా నిర్వహించటం సంతోషమన్నారు. నిత్యవసర సరుకులు ధరలు ఆకాశంలో ఉండటంతో ఏ పండుగ జరుపుకోలేని పరిస్థితి పేద కుటుంబాలకు ఉందన్నారు. పెద్ద మనసుతో పండుగ అందరూ జరుపుకోవాలని ఈ కార్యక్రమాన్ని వైఎస్సార్సీపీ నాయకులు ఖాజావలి మాస్టారు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులోనూ వారు చేసే సేవా కార్యక్రమాలకు తమ వంతు ప్రోత్సాహం ఉంటుందని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలతో పాటు పేద ముస్లిం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడను కలిసిన తెదేపా నాయకులు



నరసరావుపేట టౌన్, మార్చి 19 ప్రభాతవార్త: శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబును గురువారం నియోజకవర్గ టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పలనాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రాయల శ్రీనివాసరావు కార్యక్రమంలో పాల్గొని మిఠాయిలను అందజేశారు. పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా రాయల శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగువారికి నూతన సంవత్సరం ఉగాదితో ప్రారంభం కావడం తో పాటు సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. నరసరావుపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు నాయకత్వంలో కొత్త సంవత్సరం మరింత మేలు నియోజకవర్గ ప్రజలకు జరగాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమా లను ప్రజలకు పెద్ద ఎత్తున అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. తనకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా పార్టీ అధికార ప్రతినిధి రాయల శ్రీనివాసరావు నాయకులు రంగశెట్టి రామకృష్ణ,పొత్తూరి ప్రసాద్ కు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అభినందనలు తెలిపారు

యువతకు జాబ్ క్యాలెండర్ హామీ నెరవేర్చాం : ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ

వినుకొండ,మార్చి19,ప్రభాతవార్త: యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన ప్రతి ఒక్క హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు అన్నారు. గురువారం పట్టణంలోని చీఫ్‌విప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో జీ.వీ మాట్లాడుతూ ఉగాది కానుకగా రాష్ట్ర ప్రభుత్వ జాబ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ జాబ్ క్యాలెండర్ ద్వారా ఉన్నత విద్య విభాగంలో 1500 పోస్టులు,గ్రూప్ 1,గ్రూప్2,హోమ్ శాఖ,పాఠశాల,ఇంటర్ విద్య శాఖల ద్వారా మొత్తం 10,060 పోస్టులను భర్తీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. యువతకు ఉపాధి కల్పనలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటోందని స్పష్టం చేశారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీల మేరకు నారా లోకేష్ చెప్పిన విధంగా ఇప్పటికే 6,25,300 ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. అదే విధంగా మెగా డీఎస్సీ ద్వారా 16,500 పోస్టులను భర్తీ చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రానికి దావోస్‌లో జరిగిన పెట్టుబడుల సదస్సులో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని,రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,నారా లోకేష్ సమిష్టిగా కృషి చేస్తున్నారని అన్నారు. జాబ్ క్యాలెండర్‌ను దృష్టిలో పెట్టుకుని నిరుద్యోగ యువత పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినం,రంజాన్ పండుగల శుభాకాంక్షలను ప్రజలకు తెలియజేశారు.

బొల్లా అసత్య ప్రచారాలు మానాలి : ఐదేళ్లు వైసిపి పాలనలో అరాచక సృష్టించిన బొల్లా బ్రహ్మనాయుడుకు నియోజకవర్గ ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పారని అయినా పద్ధతి మార్చుకోని బొల్లా అసత్య ప్రచారాలు చేస్తున్నారని జీ.వీ మండిపడ్డారు. ప్రజలను తప్పుదారి పట్టించేలా వైకాపా విష ప్రచారం చేస్తోందని ఆరోపించారు. వైసీపీ హయాంలో రైతులకు జరిగిన నష్టాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం భర్తీ చేస్తుందన్నారు. పల్నాడు జిల్లాలో 50 వేల ఎకరాల్లో హార్టికల్చర్ పంటలను ప్రోత్సహించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. పల్నాడు జిల్లాకు హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో టీడీపీ పట్టణ అధ్యక్షుడు బొంకూరి రోశయ్య,టీడీపీ నాయకులు పెమ్మసాని నాగేశ్వరావు,పీవీ సురేష్,వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పనితీరులో నిర్లక్ష్యాన్ని, ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొచ్చే దురాలోచనల్ని సహించను : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, మార్చి 19, ప్రభాతవార్త: వేసవిలో ఎక్కడా తాగునీటి, విద్యుత్ సమస్యలు తలెత్తడానికి వీల్లేదని, ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే బాధ్యులైన ప్రభుత్వ సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. పట్టణాభివృద్ధి, ప్రజా సమస్యలపై చిలకలూరిపేట మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు, మాజీ కౌన్సిలర్లతో మున్సిపల్ కౌన్సిల్ హాల్లో ప్రత్తిపాటి సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొచ్చే దురాలోచనను ఉపేక్షించను ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొందరు సిబ్బంది పనితీరుపై ప్రజల నుంచి అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని, పద్ధతి మార్చుకుంటారని ఒకటిరెండు సార్లు చెప్పి చూశామని, వారి పనితీరులో మార్పురాలేదని అసహనం వ్యక్తం చేశారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల్ని నిర్లక్ష్యం చేయడం ద్వారా తమకు, ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావచ్చనే దురాలోచన చేసేవారిని ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని ప్రత్తిపాటి హెచ్చరించారు. వేసవిలో ప్రజలు ఎదుర్కొనే ప్రధాన సమస్యలైన తాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుధ్య నిర్వహణలో యంత్రాంగం ఉత్తమ పనితీరు కనబరచాలని, సమస్యల్ని ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ, క్షేత్రస్థాయి పరిశీలనతో సమస్య మూలాల్ని ముందే పసిగట్టి చక్కదిద్దాలని ప్రత్తిపాటి అధికారులు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలిచ్చారు. విద్యుత్ సరఫరాలో సమస్యలు ఉత్పన్నమైతే స్థానిక లైన్ మెన్లే బాధ్యులవుతారని, కిందిస్థాయి సిబ్బందితో పనిచేయించడం చేతకాకుంటే ఉద్యోగాలు వదిలేయవచ్చని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. ప్రజల్ని దృష్టిలో పెట్టుకొని సిబ్బంది అభిప్రాయబేధాలు వీడి, ఐక్యంగా పనిచేయాలని, ఇందులో ఎవరు హద్దులు మీరినా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తాగునీటి సరఫరాతో పాటు, పారిశుధ్య నిర్వహణపైనా మున్సిపల్ యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.

ప్రజల మెప్పుతోనే నిజమైన ఉద్యోగ సంతృప్తి.. ఉద్యోగ భద్ర త మున్సిపాలిటీ పరిధిలో జరిగే అభివృద్ధి పనుల్ని ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేయాలన్నారు. తాగునీటి సరఫరా, పారిశుధ్యం. విద్యుత్ సరఫరాల్లో ప్రజల నుంచి చిన్న ఫిర్యాదు వచ్చినా సహించేది లేదని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. ప్రజలు మెచ్చుకున్నప్పుడే ఏ ఉద్యోగికైనా నిజమైన ఉద్యోగ సంతృప్తి, భద్రత లభిస్తుందన్నారు.

సమీక్ష సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, టీడీపీ నేతలు మద్దిబోయిన శివ, ముల్లా కరిముల్లా, కొత్త కోటేశ్వరరావు, షేక్ మస్తాన్ వలి, ఎమ్మార్వో హుస్సేన్, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, డిఇ అబ్దుల్ రహీమ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, శానిటరీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మాకంటూ ఒకరోజు వస్తుంది : మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి

మాచర్ల, మార్చి 19 ప్రభాతవార్త: మాకంటూ ఒకరోజు వస్తుంది: మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అక్రమ కేసులు బనాయించిన ప్రతి ఒక్కరినీ చట్టం ముందు నిలబెడతామని ఆయన హెచ్చరించారు. గుండ్లపాడు జంట హత్య కేసులో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లికి బెయిల్ మంజూరై ఇంటికి చేరుకున్న పిన్నెల్లి మీడియా సమావేశంలో మాట్లాడారు. గుండ్లపాడు టీడీపీ నేతల జంట హత్యల కేసుతో మాకు ఎలాంటి సబంధం లేదు. ఉద్దేశపూర్వకంగా మమ్మల్ని టార్గెట్ చేసి జైలుకు పంపారు. మాకంటూ ఒకరోజు వస్తుంది. ఆ రోజు కుట్రలో ఉన్న వారిని వదిలిపెట్టమని పేర్కొన్నారు.

ఆటో కార్మికుల సంక్షేమానికి అండగా ఉంటాం

-ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

నరసరావుపేట, మార్చి 19 ప్రభాతవార్త : స్థానిక ఆర్టీసీ బస్టాండు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన "పల్నాడు యూనియన్ ఆటో స్టాండ్" ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఆటో స్టాండ్ ను రిబ్బన్ కత్తిరించి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ సమాజంలో సామాన్యుల రవాణా వ్యవస్థలో ఆటో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమైనదని కొనియాడారు. రాత్రి పగలు తేడా లేకుండా కష్టపడే శ్రమజీవు లైన ఆటో కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రతి ఆటో డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చి నరసరావుపేట పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. యూనియన్ సభ్యులందరూ ఐక్యమత్యంతో ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని, ప్రభుత్వ పరంగా కార్మికులకు అందాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తామని ఈ సందర్భంగా చదలవాడ అరవింద బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు యూనియన్ ఆటో స్టాండ్ నాయకులు, సభ్యులు, స్థానిక కూటమి నాయకులు వాసిరెడ్డి రవి,అల్లంశెట్టి మోహన్ రావు,మరియు పెద్ద సంఖ్యలో ఆటో కార్మికులు పాల్గొని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబును ఘనంగా సత్కరించారు.

జిల్లా అగ్నిమాపక శాఖ కార్యాలయం అవినీతిపై విచారణ జరపాలి

నకరికల్లు, మార్చి 19 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా అగ్నిమాపక శాఖ కార్యాలయం అవినీతిపై విచారణ జరపాలని ఎంహెచ్పీఎస్ నాయకులు మస్తాన్ వలి బుధవారం విజ్ఞప్తి చేశారు. స్థానిక కార్యాలయంలో వారు మాట్లాడుతూ డిఎఫ్ఓ కార్యాలయంలో ఎన్ఓసి కావాలన్నా భారీగా లంచాలు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. కార్యాలయంలోని కంప్యూటర్ ఆపరేటర్, ఫైర్ మాన్లు ఎన్ఓసీలకు సంబంధించి లంచాలు డిమాండ్ చేస్తున్నారని విమర్శించారు. కార్యాలయంలో జరుగుతున్న అవినీతికి సంబంధించి ప్రభుత్వ ఉన్నతాధికారులు విచారణ చేయాలని ఎం హెచ్ పి ఎస్ నాయకులు మస్తాన్వలి తదితరులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

నాడు రంగులు, హంగులు..

నేడు 'కూటమి'పాలనలో ఉన్నత బోధన,ఉత్తమ సౌకర్యాలు : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, మార్చి 19, ప్రభాతవార్త: గత ప్రభుత్వంలో నాడు.. రాష్ట్ర విద్యారంగం రంగులు.. అర్భాటపు హంగులకు పరిమితమై, దేశ విద్యావ్యవస్థకే మాయని మచ్చగా నిలిచిందని, నేడు కూటమి పాలనలో మంత్రి లోకేశ్ నేతృత్వంలో ఉన్నత భోధన.. ఉత్తమ సౌకర్యాలు.. మెరుగైన ఫలితాలతో దేశానికే ప్రామాణికంగా నిలుస్తోందనిఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. కోమటినేని వారి పాలెం ప్రభుత్వ ఉన్నతపాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని రుచిచూసి, స్వయంగా విద్యార్థులకు వడ్డించిన ప్రత్తిపాటి.. భోజనం ఎలా ఉందని, ఏ రోజు ఎలాంటి పదార్థాలు వడ్డిస్తున్నారని విద్యార్థుల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యాశాఖ మంత్రిగా లోకేశ్ పనితీరు నచ్చిందా అని విద్యార్థుల్ని ప్రశ్నించగా.. వారంతా ముక్తకంఠంతో చాలా బాగుందని ప్రత్తిపాటికి చెప్పడం గమనార్హం. లోకేశ్ రాష్ట్ర విద్యాశాఖను దేశానికే ప్రామాణికంగా నిలిపారు... ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ.. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంలో ఎక్కడా ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని ప్రతి విద్యార్థి, క్రమం తప్పకుండా ఇంట్లో మాదిరే భోజనం చేయడానికి ఆసక్తి చూపాలని భోజన నిర్వాహకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. బోధన, బోధనేతర సిబ్బందితో పాటు.. విద్యార్థుల బాగోగుల్ని కూడా విద్యాశాఖ మంత్రి లోకేశ్ తన బాధ్యతగా తీసుకొని కసి, పట్టుదలతో పనిచేస్తారని ప్రత్తిపాటి చెప్పారు. ఆయన చేపట్టిన శాఖలన్నీ జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతులు పొందాయని, రాష్ట్ర విద్యాశాఖ కూడా దేశానికే ప్రామాణికంగా నిలవనుందనిప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు.

రాష్ట్రంలో నిరుద్యోగులకు సీఎం చంద్రబాబు ఉగాది బహుమతి ఇచ్చారు



నరసరావుపేట, మార్చి 19 ప్రభాతవార్త : తెలుగువారి నూతన సంవత్సరం ఉగాది రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంచి బహుమతి ప్రకటించారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు సౌరయ్య అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తెలుగువారి నూతన ఏడాది ఉగాది శుభాకాంక్షలు పల్నాడు జిల్లా ప్రజలకు తెలియజేశారు. ఎన్నో ఏళ్లుగా నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూపులు చూస్తున్నారు అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వారి కలలను నిజం చేస్తూ పదివేలకు పైగా ప్రభుత్వ పోస్టులకు నోటిఫికేషన్ల విడుదల తేదీలను ప్రకటించడం జరిగిందన్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం నిరుద్యోగ యువతను నిలువున మోసం చేసింది అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబు అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులతో సహా వేలాదిమందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలను కల్పించారన్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం నిరుద్యోగ యువతను ఉద్యోగాలు ఇవ్వకుండా నిలువునా మోసం చేశారని గుర్తు చేశారు. వారి ప్రభుత్వ హయాంలో యువత ఉపాధి లేక వలసలు పోయారన్నారు. సీఎం చంద్రబాబు ఒకవైపు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడంతోపాటు మరో వైపు పరిశ్రమల స్థాపనతో, యువ పారిశ్రామికవేత్తను ప్రోత్సహిస్తూ ఉపాధి అవకాశాలను పెంపొందిస్తున్నారని వివరించారు. ముఖ్యంగా మే నెలలో ఉన్నత విద్యకు సంబంధించి 1500, ఆగస్టులో గ్రూప్ 1 హోంశాఖ ఇతర శాఖలకు సంబంధించి మూడు వేలకు పైగా ప్రకటించనున్నారని అన్నారు.సెప్టెంబర్ లో గ్రూప్ 2 ఇంజనీరింగ్,ఇతర శాఖలకు సంబంధించి రెండు వేల కు పైగా ఉద్యోగాలు అక్టోబర్లో పాఠశాల ఇంటర్ విద్యకు సంబంధించి 3000 ఉద్యోగాలను ప్రకటిస్తారని తెలిపారు.మొత్తం మీద పదివేలకు పైగా ఉద్యోగాలు నిరుద్యోగ యువతకు రికార్డు స్థాయిలో కల్పించడం చంద్రబాబు కు నిరుద్యోగ యువతపై ఉన్న ప్రేమకు, బాధ్యతకు నిదర్శనమని రాష్ట్ర టిడిపి కార్యదర్శి నాగోతు సౌరయ్య అన్నారు.

రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు

వినుకొండ,మార్చి19,ప్రభాతవార్త: రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ ఆధ్వర్యంలో ఉగాది పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వినుకొండ ప్రాంత ప్రముఖులకు పురస్కారాలు అందజేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు యేరువ వెంకటనారాయణ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా సీనియర్ న్యాయవాది పి.జె లూకా పాల్గొని ప్రసంగించారు. పురస్కారాలు అందుకున్న వారిలో డాక్టర్ కాసుల పార్వతి డాక్టర్ లక్ష్మి నరసింహారావు (వైద్యరంగం),జాజుల మాల్యాద్రి (ఆధ్యాత్మిక సేవ),బొడ్డపాటి మల్లిఖార్జునరావు (విద్య రంగం),నల్లా వెంకటేశ్వరరావు (కళా రంగం),మేడిశెట్టి అంకారావు (ఆతిథ్య రంగం),అమృతపూడి దివ్యశ్రీ (నృత్య కళాకారిణి)ఉన్నారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి బాజీ,కోశాధికారి నవీన్ పొత్తూరి,రోటరీ జిల్లా ప్రముఖులు ఆలా శ్రీనివాసరావు, రోటరీ క్లబ్ అడ్మిస్ట్రేటర్ కూచి రామాంజనేయులు,చిరుమామిళ్ల కోటేశ్వరరావు,ముత్తినేని గిరిబాబు,రోటరీ డైరెక్టర్లు బెజవాడ వెంకట నాగేశ్వరరావు,కరిముల్లా,షేక్ మస్తాన్,గుమ్మా శ్రీకాంత్ రెడ్డి,బత్తుల శ్రీనివాసరావు,దావులూరి శ్రీనివాసరావు,నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

డా.లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో సివిల్స్‌కు ఉచితశిక్షణ

వినుకొండ,మార్చి19,ప్రభాతవార్త: ప్రతిభావంతులైన పేద,వెనుకబడిన వర్గాలకు చెందిన యువతను సివిల్స్ సర్వెంట్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా వెంకటపతి విద్యా దీవెన కార్యక్రమం ద్వారా డా.లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ,సీవీఆర్ అకాడమీ,పార్డ్,ఎన్జీవోల సంయుక్త ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత సివిల్స్ శిక్షణా కార్యక్రమాని సద్వినియోగం చేసుకోవాలని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,వినుకొండ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. గురువారం విజయవాడ నందు డాక్టర్ పారా లక్ష్మయ్యతో కలిసి విద్యార్థినుల ఎంపిక జాబితాను జీ.వీ విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పారా లక్ష్మయ్య మాట్లాడుతూ డా.లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ,సీవీఆర్ అకాడమీ,పార్డ్,ఎన్జీవోల సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణ కాలం మూడు సంవత్సరాల పాటు పూర్తి ఉచితంగా బోర్డింగ్,లాడ్జింగ్ (వసతి),కోచింగ్‌తో పాటు మెటీరియల్ కూడా అందించబడుతుందని పేర్కొన్నారు. మొత్తం సీట్లు 200 కాగా (100 మంది బాలురు,100 మంది బాలికలు) కేటాయించబడిందన్నారు. బాలికలకు విజయవాడ కేంద్రం,బాలురుకు వినుకొండ కేంద్రం నందు శిక్షణ అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆర్థిక స్థోమత లేక కార్పొరేట్ కోచింగ్ సెంటర్లకు వెళ్లలేని ప్రతిభావంతులైన విద్యార్థులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. పురుష అభ్యర్థులు ఏప్రిల్ 3వ తేదీన పీపీఆర్ ఎడ్యుకేషన్ సిటీ వద్దగల డాక్టర్ పారా లక్ష్మయ్య విద్యాసంస్థ వద్ద పరీక్షకు హాజరవ్వాలన్నారు. పార్డ్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ భాగవతుల రవికుమార్ మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలతో పాటు ప్రతిభావంతులకు సివిల్స్ ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఉచిత శిక్షణకు సంబంధించి పోస్టర్‌ను చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు చేతుల మీద విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పారా అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ (పార్డ్) ప్రతినిధులు భాగవతుల రవికుమార్,చెన్ను రమేష్,ముసిరిక వెంకటరెడ్డి,నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు సంవత్సరాదిలో సుఖసంతోషాలతో ప్రజలు ఉండాలి

కారంపూడి, మార్చి 19 ప్రభాతవార్త: శ్రీపరాభవ నామ సంవత్సరంలో ప్రజలు, రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని స్థానిక చెన్నకేశవ దేవాలయంలో పంచాంగ శ్రవణాన్ని అర్చకులు గురువారం తెలిపారు. ఈ ఏడాది పాడిపంటలు సమృద్ధిగా పండుతాయని, వర్షాలు సకాలంలో కురుస్తాయని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఉంటుందని వ్యాపారులు అభివృద్ధి చెందుతారని అర్చకులు తెలిపారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారన్నారు. పంచాంగ శ్రవణాన్ని గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు పిడుగు తరుణ్ చెన్నకేశవ, ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ బడిగొడుగుల లక్ష్మీనారాయణ, దేవస్థాన కమిటీ సభ్యులు బొమ్మిన శ్రీను, పలిశెట్టి కోటేశ్వరరావు, బొమ్మిన శేషగిరిరావు, నాగారపు రాముడు, జక్కా నరసింహారావు, సిరిగిరి మణికంఠ, కిల్లా మార్కొండయ్య, నూనె శ్రీనివాసరావు, శెట్టి నారాయణ, వెచ్చా వాసు, పలిశెట్టి కొండ, తోట అబ్బాయి, దేవాదాయ శాఖ సిబ్బంది, పెద్దలు పాల్గొన్నారు.

శ్రీ అడివి పేరంటాలమ్మ తిరుణాళ్ళ ఉత్సవాల్లో పాల్గొన్న జీవీ,మక్కెన

20-3Pg8exHMNWJQE 8 VJA_20-3Pg8exHMNWJQE.qxd 20/Mar/26 12:31 AM Page 1

ఫీజుల భారాన్ని ఈ ఏడాది కూడా మోయాల్సిందేనా?

- ప్రైవేటు స్కూల్స్ ఫీజు నియంత్రణ చట్టంపై పూర్తికాని మార్గదర్శకాలు
- బడ్జెట్ సమావేశాల్లో బిల్లుపెట్టే అవకాశం నిల్
- ప్రతి రెండేళ్లకు 8 శాతం పెంచుకోవచ్చనే ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపిన విద్యాశాఖ
- పూర్తిస్థాయి మార్గదర్శకాల రూపకల్పనలో రాష్ట్ర సర్కార్
- విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి చట్టం వచ్చే అవకాశం లేనట్టే!

హైదరాబాద్, మార్చి 19 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణ చట్టం 2026-27 విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి వచ్చేలా కనిపించడం లేదు. బిల్లుకు సంబంధించిన మార్గదర్శకాలు ఇప్పటి వరకు సిద్ధం కానట్టు తెలుస్తోంది. చట్టం చేయడానికి అవసరమైన మార్గదర్శకాలు సిద్ధంగా ఉండి ఉంటే ఈ నెల 16 నుంచి ప్రారంభమైన బడ్జెట్ సమావేశాల్లో ప్రైవేటు స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణ బిల్లును ప్రవేశ పెడతామనే విషయాన్ని ఇప్పటికే ప్రభుత్వ వర్గాలు చెప్పి ఉండేవి. కానీ ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఫీజునియంత్రణ చట్టం బిల్లుపై ఎటువంటి స్పష్టత ఇవ్వలేదు. అంటే 2026-27 విద్యా సంవత్సరంలో కూడా ఫీజు నియంత్రణ చట్టం వచ్చే అవకాశం లేనట్టు తెలుస్తోంది. ఫీజుల నియంత్రణ చట్టం రాకపోతే ఈ ఏడాది కూడా రాష్ట్రంలోని సుమారు 11వేల ప్రైవేటు స్కూల్స్‌లో చదువుతున్న సుమారు 32 లక్షల మంది విద్యార్థులు తిరిగి లక్షల్లో ఫీజులను చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడనుంది. ప్రైవేటు స్కూల్స్‌లో ఫీజుల వసూలులో హైదరాబాద్ నగరం రెండో స్థానంలో ఉన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీ తరువాత ప్రైవేటు స్కూల్స్‌లో అడ్మిషన్లకు లక్షల్లో డొనేషన్లను వసూలు చేస్తుండటమే కాకుండా.. ఏడాది ఫీజు సైతం లక్షల్లో ఉంటుంది. ఇద్దరు పిల్లలను ప్రైవేట్ స్కూల్‌లో చదివించాలంటే ఉద్యోగస్తులు తాము సంపాదిస్తున్నదాంతో సగం వారి పిల్లల ఫీజులకే ఖర్చు చేయాల్సి వస్తోంది. తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణ కోసం 2017లో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రొఫెసర్ తిరుపతి రావు ఛైర్మన్‌గా కమిటీని ఏర్పాటు చేసింది. తిరుపతి రావు కమిటీ తమ ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించింది. వాటిల్లో 10 శాతం లోపు ఫీజులను యాజమాన్యాలు పెంచుకోవడానికి ప్రతిపాదించగా.. 15 శాతం కంటే ఎక్కువ అయితే ప్రభుత్వం నిర్ణయించాల్సి ఉంటుందని ప్రతిపాదిస్తూ కమిటీ తన నివేదికను 2020లో ప్రభుత్వానికి సమర్పించింది. ఈ ప్రతిపాదనలపై అప్పటి ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా పెండింగ్‌లో పెట్టింది. కాంగ్రెస్ పార్టీ 2023 డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలోని ప్రైవేటు స్కూల్స్‌లో ఫీజులు భారీగా ఉన్నాయని వాటిని నియంత్రించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగంగానే ప్రకటించారు. ఫీజుల నియంత్రణ అంశంపై 2024 జూలైలో మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క, పొన్నం ప్రభాకర్‌లతో కూడిన మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటైంది. కమిటీ సుదీర్ఘ చర్చలు జరిపిన అనంతరం తెలంగాణ విద్యా కమిషన్ తెలంగాణ ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ స్కూల్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ ముసాయిదా బిల్లు -2025ను ప్రభుత్వానికి సమర్పించింది. ఫీజు నియంత్రణ కోసం విద్యా శాఖ కొన్ని ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించింది. రెండేళ్లకోసారి 8 శాతం ఫీజులను పెంచుకోవడానికి స్కూల్ యాజమాన్యాలకు అనుమతి ఉండాలని.. అంతకంటే ఎక్కువగా 9 శాతం అంతకంటే ఎక్కువగా ఫీజులను పెంచుకోవాలంటే ప్రభుత్వ అనుమతి అవసరం ఉండాలని ప్రతిపాదించింది. ఫీజుల నిర్ధారణలోనూ పలు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని ప్రతిపాదనల్లో విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రైవేట్ స్కూళ్లు ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచే ఆనవాయితీకి బ్రేక్ వేయాలని, శాస్త్రీయంగా ఫీజులను నిర్ణయించే ప్రక్రియకి విద్యాశాఖ అధికారులు కసరత్తు ప్రారంభించారు. రాష్ట్రంలోని ప్రైవేట్ స్కూల్స్‌లో ప్రస్తుతం వసూలు చేస్తున్న ఫీజులు, గత మూడేళ్ల ఆదాయ, వ్యయాల వివరాలను సేకరించాలని విద్యా శాఖ అధికారులు నిర్ణయించారు. ఎంఈవోలు, డీఈవోల ద్వారా ఏ స్కూల్‌లో ఎంత ఫీజు ఉంది? ఏ ఏ క్లాసులకు ఎంతెంత ఫీజు తీసుకుంటున్నారు? అనే వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. గత మూడేళ్ల ఆడిట్ రిపోర్టులు, టీచర్ల జీతాలు, ఇతర నిర్వహణ ఖర్చులను పరిగణలోకి తీసుకోనున్నారు. ఈ లెక్కల ఆధారంగానే ఒక బేసిక్ ఫీజును నిర్ణయిస్తారు. దానికి తగ్గట్టుగా తర్వాతి రెండేళ్ల ఫీజు డిసైడ్ చేయనున్నారు. విద్యా శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొద్దిరోజుల క్రితం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణకు విశ్రాంత న్యాయమూర్తి, ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. నిబంధనలకు మించి ఫీజులు వసూలు చేస్తే అనుమతి రద్దు చేయడంతో పాటు సంబంధిత సొమ్మును విద్యా సంస్థల నుంచి తిరిగి రాబట్టేలా చూడాలని అధికారులకు సీఎం సూచించారు. ఫీజుల నియంత్రణకు సంబంధించిన సిఫార్సులను ప్రజాభిప్రాయం కోసం వెబ్‌సైట్‌లో ఉంచాలని సూచించారు. ఫీజుల నియంత్రణ చట్టం చేయాలంటే నేటి నుంచి ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాల్లో బిల్లు పెట్టకపోతే 2026-27 విద్యా సంవత్సరంలో చట్టం రూపొందే అవకాశాలు తక్కువగా ఉంటాయనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. రాష్ట్రంలో త్వరగా చట్టం తీసుకొచ్చి ఫీజుల భారాన్ని తగ్గించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, విద్యార్థిసంఘాలు కోరుతున్నాయి.

మాతా ఆలయం చెట్టువద్ద

కొండచిలువల గుంపు

భయంతో పరుగులుతీసిన స్థానికులు

సిమ్లా, మార్చి 19: హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రా జిల్లాలో ఓ ఘటన స్థానికులను భయాందోళనలకు గురిచేసింది. ఓ ఆలయం సమీపంలో ఏకంగా ఐదారు భారీ కొండచిలువల గుంపు కనిపించడం కలకలం రేపింది. గష్లియాన్ ప్రాంతంలోని ప్రసిద్ధ కాళోతారే వాలీ మాత ఆలయం వద్ద ఈ సంఘటన చోటుచేసుకుంది. మొదట నేల మీద చెట్టు వేర్లు ఉన్నాయని స్థానికులు భావించారు. దాని ఆకారం వింతగా ఉన్నప్పటికీ ఎవరూ అనుమానించలేదు. కొందరు వ్యక్తులు సరదాగా ఆ గుంపుపై రాయి విసరడంతో అసలు విషయం బయటపడింది. ఆ గుంపు ఒక్కసారిగా కదలడంతో అక్కడున్న వారంతా షాక్‌కు గురయ్యారు. అది చెట్ల వేర్ల గుంపు కాదని, ఒకదానితో ఒకటి పెనవేసుకుని ఉన్న భారీ కొండచిలువల గుట్ట అని గ్రహించి భయంతో పరుగులు తీశారు. సుమారు 5 నుంచి 6 భారీ కొండచిలులువలు ఆ గుంపులో ఉన్నాయి. జనం గమనించిన కొద్దిసేపటికే అవి వేగంగా చెల్లాచెదురై సమీపంలోని పొదల్లోకి జారుకున్నాయి. ఈ భయానక దృశ్యాన్ని అక్కడున్న వారు తమ మొబైల్ ఫోన్లలో రికార్డ్ చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో క్షణాల్లో వైరల్‌గా మారింది. ఇంత పెద్ద సంఖ్యలో కొండచిలువలు ఒకేచోట గుంపుగా కనిపించడం చాలా అరుదని వన్యప్రాణి నిపుణులు చెబుతున్నారు. ఈ ఘటనతో ఆలయానికి సమీపంలో, అటవీ ప్రాంతాలకు దగ్గరగా నివసించే ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. ఈ ఘటనపై స్థానికులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సాధారణంగా కొండచిలులువలు మనుషుల జోలికి రావని, తమంతట తాముగా దాడి చేయవని వన్యప్రాణి నిపుణులు చెప్పారు. వాటిని రెచ్చగొట్టినా, ఇబ్బంది పెట్టినా లేదా వాటికి అపాయం ఉందని భావించినా అవి ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో స్థానికులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

గేట్-2026 ఫలితాలు విడుదల

ఫలితాలు విడుదల చేసిన ఐఐటీ గువాహాటి

హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త: దేశంలోని ప్రతిష్టాత్మక సంస్థలైన ఐఐటీలు, ఐఐఐఎస్‌టిల్లో ఎంటెక్, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్(గేట్)-2026 ఫలితాలు విడుదలయ్యాయి. ఇందుకు సంబంధించిన ఫలితాలను ఐఐటీ గువాహాటి గురువారం ప్రకటించింది. గేట్-2026 పరీక్షలు ఫిబ్రవరి 7, 8, 14, 15 తేదిల్లో నిర్వహించారు. ఇప్పటికీ ప్రకటించిన ప్రాథమిక కీపై అభ్యంతరాలను స్వీకరించిన ఐఐటీ గువాహాటి.. అభ్యంతరాలను పరిశీలించి గురువారం ఫైనల్ కీతోపాటు తుది ఫలితాలను వెల్లడించింది. ఇందుకు సంబంధించిన ఫలితాలను గేట్2026ఐఐటీజి.ఏసీ.ఇన్ వెబ్‌సైట్‌లో చూడవచ్చని ప్రకటించింది.

23 వరకు ఐసెట్ దరఖాస్తు గడువు పెంపు

మే 13, 14న పరీక్ష

హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ఎంబిఏ, ఎంసిఏ కోర్సుల్లో చేరేందుకు నిర్వహించే ఐ సెట్-2026కి సంబంధించిన దరఖాస్తు గడువును పెంచుతూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అపరాధ రుసుం లేకుండా ఈ నెల 16 వరకు దరఖాస్తులకి తుది గడువుగా.. దానిని కాస్త ఈ నెల 23 వరకు పొడిగిస్తున్నట్టు ఐ సెట్-2026 అధికారులు ప్రకటించారు. ఫిబ్రవరి 6న నోటిఫికేషన్ వెలువడగా.. ఫిబ్రవరి 12 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించడం ప్రారంభించారు. ఐ సెట్-2026 పరీక్షను మహాత్మాగాంధీ యూని వర్సిటీ నిర్వహించనుంది.

నోటిఫికేషన్ వెలువడిన తరువాత ఫిబ్ర వరి 12 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించడం ప్రారంభించారు. నోటిఫికేషన్‌లో మార్చి 16 వరకు దరఖాస్తుల స్వీకరకు తుది గడువుగా ప్రకటించారు. అయితే అభ్యర్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు దరఖాస్తు గడువును కాస్త ఈ నెల 23 వరకు పొడిగిస్తున్నట్టు ఐ సెట్ అధికారులు ప్రకటించారు. ఐ సెట్-2026 ఫీజుకు సంబంధించి.. ఎస్సీ, ఎస్టీ, పిహెచ్ (దివ్యాంగ) అభ్యర్థులకు రూ. 550 ఫీజు కాగా ఇతరులకు రూ. 750గా నిర్ణయించారు. మే 13, 14న పరీక్షలను నిర్వహించనున్నారు.

ఏప్రిల్ 6న ఇంటర్ ఫలితాలు!

18తో ముగిసిన ఇంటర్ పరీక్షలు

హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఫిబ్రవరి 25 నుంచి ఈ నెల 18 వరకు జరిగిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫలితాలను ఏప్రిల్ 6న విడుదల చేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇంటర్ పరీక్షలు ఈ నెల 18తో ముగిసిన నేపథ్యంలో ఫలితాలను త్వరగా విడుదల చేయడానికి ఇంటర్ బోర్డు ప్లాన్ చేసింది. ఏప్రిల్ 6న ఇంటర్ ఫలితాలను విడుదల చేసి మే మొదటి వారంలో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించి నెలాఖరు నాటికి వాటి ఫలితాలను కూడా ఇవ్వాలనే యోచనలో ఇంటర్ బోర్డు పక్కా ప్లానింగ్‌తో ఉంది. ఈ ఏడాది మొత్తం 9,97,075 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లించారు. వారిలో పరీక్షలకు సుమారు 95 శాతం మంది హాజరయ్యారు. ఈ నెల 15న మొదటి విడత స్పాట్ వాల్యూయేషన్ ప్రారంభించగా.. మొత్తం ఇంటర్ పరీక్షలు ముగిసిన 18న రెండో విడత మూల్యాంకనాన్ని ప్రారంభించారు. ఈ నెల 20న మూడో విడత మూల్యాంకనం ప్రారంభం కానుంది.

అనుమానాస్పదస్థితిలో బిటెక్ విద్యార్థిని ఆత్మహత్య

హైదరాబాద్ (ఉప్పల్), మార్చి 19, ప్రభాతవార్త : నారపల్లిలోని ఒక ప్రైవేట్ హాస్టల్‌లో ఉండి బీటెక్ చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. దేవుని తండా, సంగూల, చందుర్తి మండలం, రాజన్నసిరిసిల్ల జిల్లాకు చెందిన బానోతు తేజ కుమార్తె బానోతు నందిని (19) మేడిపల్లి ప్రాంతంలో ఉన్న సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల 3వ సంవత్సరం చదువుతూ స్థానికంగా ఉన్న టి.ఎస్.ఆర్ ఎగ్జిక్యూటివ్ పి.జి హాస్టల్‌లో నివాసం ఉంటోంది. అయితే ఈనెల 18వ తేదీన రాత్రి నందిని హాస్టల్ గదిలో చున్నీతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దీంతో విషయం గమనించిన హాస్టల్ నిర్వహకులు బంధువులకు తెలిపారు. దీంతో వారు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. తమ కుమార్తెపై అనుమానం ఉందని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పిల్లి మృతిని తట్టుకోలేక విద్యార్థిని ఆత్మహత్య

హైదరాబాద్ (సరూర్‌నగర్), మార్చి 19, ప్రభాతవార్త: ఎంతో ఇష్టంగా పెంచుకుంటున్న పెంపుడు పిల్లి మృతిని తట్టుకోలేని ఓ డిగ్రీ విద్యార్థిని పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషాదకర సంఘటన హైదరాబాద్ మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. డిగ్రీ చదువుతున్న బడంగ్‌పేట్ వెంకటాద్రి నివాస్‌కు చెందిన హిమబిందు (20) అనే యువతి ఓ పెంపుడు పిల్లిని పెంచుకుంటున్నది. అయితే అనుకోకుండా పిల్లి మృతి చెందింది. దీంతో తీవ్ర వేదనకు గురైన హిమబిందు జీవితంపై విరక్తి చెంది ఇంట్లో పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేసింది. అయితే కుటుంబ సభ్యులు గమనించి వెంటనే ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచింది. సమాచారం అందుకున్న మీర్‌పేట్ పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు.

పాక్, సౌదీ ఒప్పందంపై కారుమేఘాలు

పశ్చిమాసియా యుద్ధ ప్రభావాలేనని నిపుణుల అంచనా

ఇస్లామాబాద్; మార్చి 19: పశ్చిమాసియాలో రాజుకుంటున్న సంక్షోభం, సౌదీ అరేబియా పాకిస్తాన్ మధ్య ఉన్న వ్యూహాత్మక సైనిక రక్షణ ఒప్పందం (ఎస్ఎండీఏ) బలాన్ని, విశ్వసనీయతను ప్రశ్నార్థకం చేస్తోంది. ఒకప్పుడు అత్యంత దృఢమైనదిగా ప్రచారం పొందిన ఈ బంధంలో తాజా పరిణామాలు తీవ్రమైన బీటలను బహిర్గతం చేశాయి. ఇరాన్, సౌదీ అరేబియా, పాకిస్తాన్ చుట్టూ అల్లుకున్న ఈ వ్యవహారం, ఇస్లామాబాద్ విశ్వసనీయతపై అంతర్జాతీయంగా చర్చకు దారితీసింది. దక్షిణాఫ్రికాకు చెందిన ద స్టార్ మీడియా సంస్థ తన కథనంలో ఈ ఒప్పందం కుదిరినప్పుడు ఇరు దేశాలు గొప్పగా ప్రచారం చేసుకున్నాయి. బయటి శక్తుల నుంచి ముప్పు వాటిల్లితే ఒకరికొకరు అండగా నిలవాలన్నది దీని ప్రధాన ఉద్దేశం. ఒకరిపై దాడి జరిగితే, అది ఇద్దరిపై జరిగినట్టుగా భావించి సంయుక్తంగా ప్రతిస్పందించే నాటో తరహా కూటమిగా విశ్లేషకులు దీనిని అభివర్ణించారు. సంపన్న గల్ఫ్ దేశానికి, దక్షిణాసియా భాగస్వామి అయిన పాకిస్తాన్ భద్రతాపరంగా అండగా నిలుస్తుందనే భరోసా ఈ ఒప్పందం కల్పించింది. అయితే, 2026 ఫిబ్రవరి 28న పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. ఇరాన్‌లోని సైనిక, రాజకీయ మౌలిక సదుపాయాలపై అమెరికా, ఇజ్రాయెల్ సమన్వయంతో దాడులు చేశాయి. దీనికి ప్రతీకారంగా ఇరాన్.. సౌదీ అరేబియాతో సహా పలు గల్ఫ్ దేశాలపై దాడులకు దిగింది. ఒప్పందం ప్రకారం, ఈ క్లిష్ట సమయంలో పాకిస్తాన్ సైనికపరంగా సౌదీకి మద్దతుగా నిలవాలి. కానీ, పాకిస్తాన్ నుంచి ఎలాంటి సైనిక సహాయం అందలేదు. దీంతో నమ్మకమైన భాగస్వామిగా పాక్ పాత్రపై సందేహాలు మొదలయ్యాయి. సౌదీ అరేబియాకు మద్దతు ప్రకటించాల్సింది పోయి, పాకిస్థాన్ తన సొంత సమస్య అయిన ఆఫ్ఘనిస్థాన్‌తో సరిహద్దు ఘర్షణపైనే పూర్తి దృష్టి సారించింది. ఈ ఉద్రిక్తతలను సాకుగా చూపి, సౌదీతో ఉన్న ఒప్పంద బాధ్యతల నుంచి తెలివిగా తప్పుకుంది. పాకిస్థాన్ తీసుకున్న ఈ వ్యూహాత్మక నిగ్రహం వెనుక దేశీయ రాజకీయ ఒత్తిళ్లు, అంతర్జాతీయ సైనిక భాగస్వామ్యాలపై దాని పునరాలోచన ధోరణి స్పష్టంగా కనిపిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. సంవత్సరాలుగా సౌదీ భద్రతకు తాము ఒక వ్యూహాత్మక అండగా ఉంటామని చెబుతూ వచ్చిన పాకిస్థాన్, తీరా అవసరం వచ్చినప్పుడు మాట తప్పడం గమనార్హం. ఇది సౌదీ అరేబియాకు తీవ్ర నిరాశ కలిగించే అంశం. ఈ ఒప్పందంపై సౌదీ దౌత్యపరంగా, వ్యూహాత్మకంగా ఎంతో పెట్టుబడి పెట్టింది. ప్రాంతీయ ముప్పులను ఎదుర్కోవడంలో పాక్ విశ్వసనీయతకు ఇదే నిదర్శనమని సౌదీ అధికారులు పదేపదే చెబుతూ వచ్చారు. కానీ ప్రస్తుత సంక్షోభం, పాక్ మద్దతు కేవలం మాటలకే పరిమితమని, చేతల్లో శూన్యమని తేల్చి చెప్పింది. పాకిస్థాన్ వైఖరి వల్ల సౌదీ తన రక్షణ భాగస్వామ్యాలపై పునరాలోచనలో పడింది. పాక్ నుంచి ఏర్పడిన లోటును భర్తీ చేసుకునేందుకు పశ్చిమ దేశాలతో సహా ఇతర భాగస్వాములతో సంబంధాలను బలోపేతం చేసుకునే అవకాశాలున్నాయి. మరోవైపు, ఈ పరిణామం పాకిస్థాన్ దౌత్య పరపతిని కూడా దెబ్బతీస్తుంది. భవిష్యత్తులో ఏదైనా సంక్షోభం వస్తే పాకిస్థాన్‌ను నమ్మవచ్చా లేదా అని ఇతర దేశాలు ప్రశ్నించే పరిస్థితి తలెత్తింది. ఇది ప్రాంతీయంగా దాని వ్యూహాత్మక పలుకుబడిని గణనీయంగా తగ్గిస్తుందని ఖిద స్టార్‌ఖి తన కథనంలో అభిప్రాయపడింది.

ప్రైవేటు వ్యాపారుల చేతిలో మక్క రైతుల నిలువు దోపిడీ

కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో అధికారుల తీవ్రజాప్యం

క్వింటాల్‌కు గరిష్టంగా రూ.1,900లే చెల్లిస్తున్న వ్యాపారులు

ఫలితంగా క్వింటాపై రూ.600 దాకా నష్టపోతున్న అన్నదాతలు

హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త: అష్టకష్టాల కోర్చి పండించిన పంటను మార్కెట్‌కు తీసుకొస్తే మద్దతు ధర రాకపోవడంతో మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వ్యవసాయ మార్కెట్‌కు పంటను తీసుకొచ్చి రోజుల తరబడి మద్దతు ధర కోసం నిరీక్షిస్తున్నారు. ఈ ఏడాది మార్క్‌ఫెడ్ మక్క కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయక పోవడంతోపాటు మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేపట్టకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో ఇదే అదనుగా ప్రయివేటు వ్యాపారులు, దళారులు క్వింటాల్ మొక్కజొన్నకు రూ.1700 నుంచి రూ.1900 లోపు ధర పెడుతూ రైతులను నిలువుదోపిడీ చేస్తున్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా ప్రాథమిక సహకార కేంద్రాల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను మక్కలను కొనుగోలు చేయడంలో జాప్యం జరుగుతుండడంతో రైతులు క్వింటాకు రూ.600 కు తక్కువగా ప్రయివేటు వ్యాపారులకు అమ్ముకుని ఆర్థికంగా చితికిపోతున్నారు. గతేడాది మార్క్‌ఫెడ్ ద్వారా మక్కలను క్వింటాల్‌కు రూ.2400 మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేశారు. అయితే ఈసారి కూడా మంచి ధర వస్తుందని ఆశించినా రైతులకు నిరాశే ఎదురవుతోంది. రాష్ట్రంతో ఈ యాసంగి సీజన్‌లో మక్కల సాగు పలు జిల్లాల్లో పెరిగింది. అధికారిక గణాంకాల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 14 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగవుతోంది. రాష్ట్రంలో రబీలోదాదాపు 16 లక్షల టన్నుల మక్కల దిగుబడి వస్తోంది. ఎకరాకు సుమారు 12 క్వింటాళ్ల మక్కల దిగుబడి వస్తోంది. మొక్కజొన్న పంట కేవలం ఆహార పంటగానే కాకుండా బహుళ ప్రయోజనాలున్న పంటగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. మక్కలను దాణా రూపంలో పౌల్ట్రిరంగంలో, పశువులకు మేతగా, వివిధ ఆహార పరిశ్రమల్లో ముడి సరుకుగా (స్టార్చ్ తయారికి) వినియోగించడం తోపాటు పేలాలు, తీపి కండె, బెబికార్న్ వంటి ఆహార పదార్థాల తయారీకి ఉపయోగిస్తారు. మార్కెట్‌లో మక్క పంటకు డిమాండ్ ఉన్నప్పటికీ ఆ పంటను పండించిన రైతులకు మాత్రం కనీస మద్దతు ధర రాకపోవడంపై వ్యవసాయ నిపుణులు, రైతు సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

ఆ వార్నింగ్ కాంగ్రెస్ సీనియర్లకే.. సిఎం భాష బాధాకరం

అధికారంలోకి వస్తే వందేమాతరం

గుర్తుండేలా చేస్తాం : కేంద్రమంత్రి బండి సంజయ్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. గురువారం కరీంనగర్‌లో మీడియా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలతో కలిసి ఉగాది వేడుకల్లో పాల్గొన్న ఆయన, రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు అసమ్మతి రాగాలు వినిపిస్తుండటంతో, వారిని హెచ్చరించేందుకే తొక్కు కుంటూ వచ్చా.. ఇంకా తొక్కుతాఖి అనే భాష రేవంత్ రెడ్డి వాడుతున్నారని విమర్శించారు. ప్రజలు ఆశీర్వదిస్తే పదవి వచ్చిందని చెప్పాల్సింది పోయి, ఇలాంటి అహంకార పూరిత భాష వాడటం ప్రజలు అసహ్యించు కుంటున్నారనీ తెలిపారు. వందే మాతరం వివాదంపై మోనం ఎందుకు? శాసనసభలో వందేమాతరం గేయ ఆలాపనను ఎంఐఎం ఎమ్మెల్యేలు బహిష్కరించడాన్ని బండి సంజయ్ ఖండించారు. జాతీయ గేయాన్ని అవమానించినా స్పీకర్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.బీజేపీ అధికారంలో ఉంటే ఎంఐఎం నేతల మెడలు వంచి వందేమాతరం పాడించే వాళ్లమని సంచలన వాఖ్యలు చేశారు. భారతీయతను గౌరవించని వారిని కటకటాల్లోకి నెట్టేవాళ్లమని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు దాదాపు రూ.41,000 వేల కోట్లు బాకీ పడిందని వివరించారు..ఒక్కో రైతుకు ఎకరాకు రూ.30,000, వ్యవసాయ కూలీలకు రూ.36,000 చొప్పున ప్రభుత్వం ఇవ్వాల్సి ఉందన్నారు. తక్షణమే ఈ బకాయిలను రైతుల ఖాతాల్లో జమ చేయాలని, లేదంటే కాంగ్రెస్ మంత్రులను, ఎమ్మెల్యేలను నిలదీ యాలని రైతులకు పిలుపునిచ్చారు.

మూసీ ప్రక్షాళనపై వైఖరి

మూసీ నది పునరుజ్జీవానికి బీజేపీ వ్యతిరేకం కాదని, కానీ పేదల ఇళ్లను కూల్చడాన్ని సహించబోమని బండి సంజయ్ పునరుద్ఘాటించారు. గుజ రాత్‌లోని సబర్మతి తరహాలో బాధితులకు ఇళ్లు కట్టించి, అన్ని హామీలు నెరవేర్చిన తర్వాతే ప్రక్షాళన చేపట్టాలని డిమాండ్ చేశారు.

తనకు కేటాయించిన శాఖపై మంత్రి శ్రీధర్‌బాబు చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తూ.. కేంద్రంలో హోంశాఖ అత్యంత కీలకమైనదని, ప్రధాని మోదీ తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు ఇచ్చారని చెప్పారు. బీసీ,ఎస్సీ, ఎస్టీలకు సముచిత స్థానం కల్పించిన ఘనత బీజేపీదేనని ఆయన పేర్కొన్నారు.

మళ్లీ థియేటర్లలో పార్కింగ్ ఫీజు

సింగిల్ జడ్జి ఉత్తర్వులకు సవరణ

హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త: తెలంగాణలోని మున్సిపల్ ప్రాంతాల్లో ఉన్న సింగిల్ స్క్రీన్ థియేటర్ల యజమానులకు ఊరట లభించింది. థియేటర్లలో పార్కింగ్ ఫీజు రద్దు విషయంలో గతంలో ఉన్న ఉత్తర్వుల సవరిస్తూ హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవరిస్తూ పార్కింగ్ ఫీజు వసూలు నిలిపివేత ఆదేశాలు కేవలం ఒక్క థియేటర్‌కే పరిమితమని స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వందలాది సింగిల్ స్క్రీన్ థియేటర్లలో యథావిధిగా పార్కింగ్ ఫీజు వసూలు చేసుకునే అవకాశం ఏర్పడింది. సాధారణంగా మల్టీప్లెక్స్‌లు, షాపింగ్ మాళ్లలో పార్కింగ్ ఫీజు వసూలు చేయకూడదనే నిబంధన ఉంది. అయితే, సింగిల్ స్క్రీన్ థియేటర్ల ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం, వీటికి మినహాయింపునిస్తూ జీవో 121ని జారీ చేసింది. ఈ జీవ

20-3Pg5exHMNWJQE 9_20-3Pg5exHMNWJQE.qxd 19/Mar/26 11:50 PM Page 1

ఇంధన సంక్షోభం

- సౌదీ, ఖతార్ అతిపెద్ద రిఫైనరీలపై ఇరాన్ క్షిపణి దాడులు
- అమెరికా ప్రముఖుల ఇళ్లపై డ్రోన్ల కదలికలతో నిఘా అప్రమత్తం
- ఖతార్ చమురు హబ్‌పై ఇరాన్ దాడి: ట్రంప్ సీరియస్
- ఇలాగే కొనసాగితే ఇరాన్‌పై సైనిక చర్యకు దిగుతాం: సౌదీ అల్టిమేటమ్
- యుద్ధాన్ని మేమే ముగిస్తాం: రక్షణమంత్రి పీట్ హెగ్సెత్

టెహ్రాన్, టెల్‌అవీవ్, వాషింగ్టన్, మార్చి 19: మధ్యప్రాచ్యంలో యుద్ధం మరింత ఉధృతం అవుతోంది. ఇపుడు ఇరాన్ తన యుద్ధ వ్యూహాన్ని మార్చి గల్ఫ్‌దేశాల్లోని చమురు క్షేత్రాలపైనే దాడులుచేసింది. ఖతార్ జీవనాడి అయిన చమురుకేంద్రం, సౌదీలోని ఆరామ్‌కో కంపెనీపైనా మళ్లీ దాడులు చేసింది. ఇదిలా ఉంటే హర్ముజ్ సమీపంలోని క్షిపణి కేంద్రాలను ధ్వంసంచేసేందుకు అమెరికా ఇప్పటికీ తనవంతుగా బాంబులు కురిపిస్తూనే ఉంది. అంతేకాకుండా భూతల దాడులకోసం వేలాదిగా సైనికులను పంపిస్తోంది. ఇరాన్ తీరప్రాంతమే లక్ష్యంగా యుఎస్ తన సైనికబలగాలను తరలిస్తోంది. 120 నౌకలు ధ్వంసంచేసామని, 7800 లక్ష్యాలపై దాడులుచేసినట్లుగా అమెరికా సెంట్‌కామ్ చెపుతోంది. ఖతార్‌లోని అతిపెద్ద గ్యాస్‌క్షేత్రం రాస్ లఫాన్‌పై దాడిచేయడంతో ఇపుడు ప్రపంచదేశాలకు గ్యాస్ సరఫరాపై ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇదే కొనసాగితే ఇక ఇరాన్‌పై సైనికచర్యలు చేపడతామని సౌదీ అరేబియా ఇప్పటికే హెచ్చరికలు పంపించింది. అమెరికాకు సహకరించే ఎలాంటి దేశం అయినా తమకు శత్రువేనని ఇరాన్ చెపుతోంది. అందుకోసమే గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలే లక్ష్యంగా దాడులు చేస్తామని కూడా వెల్లడించింది. దాడులు మరింతగా ఉధృతం అవుతాయని కూడా సుప్రీంకమాండర్ మొజ్తబా ఖమైనీ పేరిట హెచ్చరికలు వెలువడ్డాయి. అంతేకాకుండా ఇరాన్ ఇపుడు తన వ్యూహాన్ని కూడా మారుస్తోంది. సముద్రగర్భంలోని ఇంటర్నెట్ కేబుళ్లపై దృష్టిసారించింది. అదే జరిగితే పశ్చిమాసియాతోపాటుయూరోప్‌లోని సగం దేశాలకు ఇంటర్నెట్ బంద్ అవుతుందన్న ఆందోళన పెరుగుతోంది. ఇదిలా ఉంటే ఇరాన్‌కోసమే ప్రత్యేకంగా తరలించిన యుద్ధనౌక గెరాల్డ్ ఫోర్డ్ యుద్ధంనుంచి వైదొలగింది. గ్రీస్‌లోని నాటోస్థావరం క్రెటేకు మరమ్మతులకోసం బయలుదేరింది. నౌక తీవ్రస్థాయి అగ్ని ప్రమాదానికి లోనుకావడంవల్లనే యుద్ధం నుంచి వైదొలిగిందని అమెరికా చెప్పుకుంటున్నది. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో అమెరికా లోని ప్రముఖ నేతల ఇళ్లపై డ్రోన్ల కదలికలు కనిపించడంతో యుఎస్ నిఘా వ్యవస్థ అప్రమత్తం అయింది. ఈ డ్రోన్లు ఎలా వచ్చాయి. ఎక్కడినుంచి వచ్చాయన్న అంశంపై ఆదుర్దాపెరిగింది. రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్, విదేశాంగమంత్రి మార్కోరుబియోల ఇళ్లపై నే ఈ డ్రోన్లకదలికలు పదేపదే కనిపించడంతో అమెరికా రక్షణ యంత్రాంగం అప్రమత్తం అయింది. అయితే యుద్ధక్షేత్రంలో నిర్వహణ కడు భారం అవుతోందని, 18 లక్షలకోట్లు ఇవ్వాలని అమెరికా రక్షణ వ్యవస్థ పెంటగాన్ ట్రంప్ సర్కారుకు నివేదిక ఇచ్చింది. ఖరీదైన ఆయుధ సామగ్రి వినియోగంతోరోజురోజుకూ వ్యయభారం పెరుగుతోందని పెంటగాన్ చెపుతోంది. ఇదిలా ఉంటే ఖతార్ జీవనాడి అయిన గ్యాస్ క్షేత్రం రాస్‌ల ఫాన్‌పై ఇరాన్ దాడిచేయడంపట్ల అమెరికా అధ్యక్షుడుట్రంప్ సీరియస్ అయ్యారు. ఇరాన్ సౌత్‌పార్స్ గ్యాస్ కేంద్రంపై ఇజ్రాయెల్‌మాత్రమే దాడిచేసిందని, అమెరికాకుగానీ, ఖతార్‌కు గానీ ఎలాంటి సంబంధం లేదన్నారు. ఇరాన్ గ్యాస్‌దాడిపై అమెరికాకు ఎలాంటి సమాచారంలేదని, ఖతార్‌కు అసలు సంబంధమే లేదని ట్రూత్‌సోషల్‌మీడియాలో వెల్లడించారు. మరోసారి ఖతార్‌ను లక్ష్యంగాచేసుకుని దాడిచేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్ హద్దులుమీరితే ఇజ్రాయెల్ ప్రమేయం లేకుండానే సౌత్‌పార్స్ మైదానంపై అత్యంత శక్తివంతమైన బలప్రయోగంచేస్తుందని ఆయన అన్నారు. ఇదిలా ఉంటే సౌదీలోని అతిపెద్ద ఆయిల్ రిఫైనరీ ఆరామ్‌కోపై ఇరాన్‌మరోసారి క్షిపణి దాడులుచేయడంతో సౌదీ ఆగ్రహావేశాలు వ్యక్తంచేసింది. అలాగే ఖతార్ అతిపెద్ద సహజవాయుకేంద్రం రాస్ లఫాన్‌పై ఇరాన్‌దాడిచేయడాన్ని కూడా గల్ఫ్ కూటమి తీవ్రంగాపరిగణిస్తోంది దీనితో ఇపుడు అమెరికామద్దతు ఉన్నా లేకున్నా ఇరాన్‌పై సైనిక చర్యకు దిగాల్సి ఉంటుందని సౌదీ అరేబియా హెచ్చరించింది. సౌదీతో పాటు యునైటెడ్ ఆరబ్ ఎమిరేట్స్ సైతం ఇదే దోరణిలో హెచ్చరికలుచేయడం ఇరాన్‌పై ముప్పేట దాడి వెనుక అమెరికా వ్యూహం ఉందనే స్పష్టం అవుతోంది. ఇరాన్‌పై యుద్ధంలో తాము అనుకున్న లక్ష్యాలన్నీ సాధించామని, యుద్ధం మేమేముగిస్తామని అమెరికా రక్షణమంత్రి పీటిహెగ్సెత్ అన్నారు. ఖతార్, సౌదీలపై దాడికి ఇరాన్ భారీ మూల్యం చెల్లించుకుంటుందని, ఇప్పటికే ఇరాన్‌లోని ఆయుధ వ్యవస్థలు, నౌకాదళ వ్యవస్థలన్నింటినీ నాశనంచేసామని, 11 జలాంతర్గాములను ధ్వంసంచేసామని ఆయన అన్నారు. ఏ లక్ష్యంతో యుద్ధం ప్రారంభించామో అన్నీ సాధించి అనుకున్న మిషన్ పూర్తిచేస్తామని అమెరికా రక్షణ మంత్రి స్పష్టంచేయడాన్ని చూస్తే యుద్ధం మరికొంతకాలం అనివార్యం అని తెలుస్తోంది.



యుద్ధం కోసం రూ. 18 లక్షల కోట్లివ్వండి! : పెంటగాన్

వాషింగ్టన్, మార్చి 19: ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై భీకర యుద్ధం చేస్తోన్న అమెరికా.. ఇందుకోసం భారీగా ఖర్చుపెడుతోంది. ఇప్పటికే రూ. వేలాది కోట్ల విలువైన ఆయుధాలను వినియోగించగా.. రానున్న రోజుల్లో దీనిని కొనసాగించేందుకు భారీ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటోంది. ఈ క్రమంలో 200 బిలియన్ డాలర్లకుపైగా నిధులు కోరినట్లు అమెరికా పార్లమెంట్‌కు చేసిన ప్రతిపాదనను ఆమోదించాలని పెంటగాన్ కోరినట్లు తెలిసింది. ఈ మేరకు వాషింగ్టన్ పోస్టు కథనాన్ని ప్రచురించింది. దీనిపై ఇరాన్ స్పందిస్తూ.. ఇజ్రాయెల్ అజెండాను అమలు చేసేందుకు సొంత పౌరులపైనే అమెరికా భారం మోపుతోందని విమర్శలు గుప్పించింది. 'ఇరాన్, అమెరికాలపై రుద్దిన ఈ యుద్ధం మొదలై మూడు వారాలు మాత్రమే అయ్యింది. 200 బిలియన్ డాలర్లు అనేది చిన్న మొత్తమే. ఇజ్రాయెల్ అజెండా కోసం రూ. లక్షలాది కోట్లు ఖర్చు పెడుతున్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే ఈ చర్యల పట్ల ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు అమెరికన్ ప్రజలు కృతజ్ఞత చెప్పాలి' అని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ వ్యంగ్యంగా స్పందించారు. ఈ యుద్ధంలో పాల్గొనడం అమెరికాకు ఇష్టం లేదని అరాగ్చీ ఇటీవల పేర్కొన్న విషయం తెలిసిందే. అమెరికాను నెతన్యాహు ఇందులోకి లాగారని అన్నారు. అమెరికాలోని కొందరు అధికారుల కారణంగా అక్కడి పౌరులు ఈ యుద్ధ భారాన్ని మోస్తున్నారని అన్నారు. మరోవైపు, ఇరాన్ గ్యాస్ క్షేత్రాలపై దాడి గురించి ఇజ్రాయెల్ తమకు చెప్పలేదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు.

రంగంలోకి నరేంద్ర మోడి

ప్రపంచ దేశాధినేతలతో ప్రధాని ఫోన్‌ఛాట్!

న్యూఢిల్లీ, మార్చి 19: పశ్చిమాసియా యుద్ధం తీవ్రరూపం దాల్చుతున్న వేళ భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచ నేతలతో మాట్లాడారు. సౌదీ అరేబియాలోని గ్యాస్ కేంద్రాలపై దాడులతో ప్రపంచ దేశాలకు గ్యాస్ కొరత ఏర్పడనున్న నేపథ్యంలో అందరూ అప్రమత్తం కావాలని మోడీ కోరారు. పశ్చిమాసియాలో తక్షణమే శాంతి స్థాపనకు చొరవ చూపాలని ఆయన గురువారం ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మన్యుయేల్ మక్రాన్, మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, ఒమన్ సుల్తాన్‌లకు విజ్ఞప్తి చేశారు. ఇజ్రాయేల్, అమెరికా దాడులకు ప్రతిచర్యగా సౌదీ అరేబియాలోని గ్యాస్ రిఫైనరీ కేంద్రాలపై ఇరాన్ విరుచుకుపడుతోంది. ఫలితంగా ముడి చమురు ధర.. లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ ధరలు ఆకాశాన్నంటేలా ఉన్నాయి. యుద్ధం ఇలానే కొనసాగితే గ్యాస్ సంక్షోభాన్ని ఎదుర్కొవాల్సిన ముప్పు తప్పేలా లేదు. దాంతో తక్షణమే పశ్చిమాసియాలో శాంతి, సుస్థిరత స్థాపనకు కృషి చేయాలని భారత ప్రధాని ప్రపంచ నేతలను కోరారు. ఇదే అంశంపై గురువారం ఆయన ఫ్రాన్స్ అధ్యక్షుడు, మలేషియా ప్రధాని, ఒమన్ సుల్తాన్‌తో ప్రత్యేకంగా మాట్లాడారు. నా ప్రియమైన స్నేహితుడు ఎమ్మాన్యుయేల్ మక్రాన్‌తో పశ్చిమాసియా యుద్ధం గురించి మాట్లాడాను. తక్షణమే యుద్ధ తీవ్రతను తగ్గించాల్సిన అవసరముందని, చర్చల ద్వారా సమస్యకు పరిష్కారం చూపాలనే విషయంమై ఆయనతో చెప్పాను. ఆ ప్రాంతంలో శాంతి స్థాపనకు, సుస్థిరత నెలకొనేందుకు అవసమరమైన సాయం చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని వివరించానని మోడీ తన సోషల్‌మీడి ఆ పోస్ట్‌లో వెల్లడించారు. నా స్నేహితుడు, మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో మాట్లాడాను. హరి రయా ఐదిల్‌ఫిత్రి పండుగను పునస్కరించుకొని ఆయనకు, మలేషియా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశాను. ప్రపంచాన్ని కలవరపరుస్తున్న పశ్చిమాసియాలో యుద్ధం గురించి ద్దరం చర్చించాం. చర్చల ద్వారా, రాయబారం ద్వారా ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలను తగ్గించడానికి, వీలైనంత తొందరగా శాంతి స్థాపనకు, సుస్థిరత నెలకొల్పడానికి కృషి చేయాల్సిన అవసరముందని ఇరువురం భావించాం అని మోడీ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. నా సోదరుడు సుల్తాన్ హైథమ్ బిన్ తారీఖ్‌తో సంభాషణ అర్థవంతంగా సాగింది. ఒమన్ ప్రజలకు ఈద్ శుభాకాంక్షలు తెలియజేశాను. పశ్చిమాసియాలో శాంతి స్థాపన అత్యవసరమని, అక్కడ సుస్థిరత ఏర్పాటు గురించీ మాట్లాడుకున్నాం. ఒమన్ సార్వభౌమత్వాన్ని దెబ్బతీసేలా దాడులు చేయడాన్ని భారత్ ఖండిస్తుందనే విషయాన్ని మరోమారు తెలియజేశాను. భారతీయులతో పాటు వేలాది మందిని సురక్షితంగా తరలించినందుకు ఒమన్ ప్రభుత్వం కృషిని అభినందించాను. హర్ముజ్ జలసంధి గుండా సురక్షితంగా, స్వేచ్ఛగా రాకపోకలు జరగాలనే మాటకు భారత్, ఒమన్ కట్టుబడి ఉన్నాయ్యి అని మోడీ వెల్లడించారు.

ప్రముఖుల నివాసాలపై డ్రోన్‌ల కదలికలు

ఆందోళనలో అమెరికా నిఘా వేగులు

వాషింగ్టన్, మార్చి 19: అమెరికా ప్రభుత్వంలో ప్రధాన బాధ్యతలు నిర్వహిస్తున్న నేతల నివాసాలపై డ్రోన్లు సంచరించడం తీవ్ర కలకలం రేపుతోంది. విదేశాంగ మంత్రి మార్కో రూబియో, రక్షణ మంత్రి పీట్ హెగ్‌సెత్‌ల నివాసాల పరిసరాల్లో ఈ డ్రోన్లు కనిపించడంతో నిఘా వర్గాలు ఉలిక్కిపడ్డాయి. కొన్ని రోజులుగా వర్జీనియాలోని లాంగ్లీ ఎయిర్ ఫోర్స్ బేస్ వంటి అత్యంత కీలకమైన సైనిక స్థావరాల వద్ద కూడా రాత్రి సమయాల్లో ఈ డ్రోన్లు చక్కర్లు కొడుతున్నాయి. సుమారు 20 డ్రోన్లు గుంపులుగా ఏర్పడి, తక్కువ ఎత్తులో ఎగురుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ డ్రోన్లను ఎవరు, ఎక్కడి నుంచి ఆపరేట్ చేస్తున్నారనేది అధికారులకు అంతుచిక్కడం లేదు. ఇవి సాధారణ వాణిజ్య డ్రోన్ల కంటే చాలా వేగంగా ప్రయాణిస్తుండటంతో, వాటిని అడ్డుకోవడం సవాలుగా మారింది. ఈ ఘటనలపై ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగరేషన్ (ఎఫ్ బీఐ), పెంటగాన్ ఉన్నత స్థాయి దర్యాప్తు ప్రారంభించాయి. కీలక నేతల కదలికలపై నిఘా పెట్టేందుకు ఇరాన్ లేదా ఇతర విదేశీ శక్తులు ఈ డ్రోన్లను ప్రయోగిస్తున్నాయా అనే కోణంలో అధికారులు విచారిస్తున్నారు.

రిపబ్లిక్‌డే వేడుకలు జెండా వందనాలకే పరిమితం చేసిన పాకిస్తాన్

ఇస్లామాబాద్, మార్చి 19: ఆర్థిక సంక్షోభం కోరల్లో చిక్కుకున్న పాకిస్థాన్, తన రిపబ్లిక్ డే (మార్చి 23) వేడుకలు కేవలం జెండా ఆవిష్కరణలకే పరిమితమని పాక్ షరీఫ్ సర్కారు ప్రకటించింది. దేశంలో నెలకొన్న విపత్కర పరిస్థితుల దృష్ట్యా ఈ ఏడాది అధికారిక వేడుకలను రద్దు చేస్తున్నట్లు ప్రధాని షెహబాజ్ షరీఫ్ కార్యాలయం ప్రకటించింది. ఆడంబరాలకు పోకుండా కేవలం జెండా ఆవిష్కరణకే ఈ వేడుకలను పరిమితం చేయాలని నిర్ణయించారు. గల్ఫ్ ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, ప్రపంచవ్యాప్తంగా ఆకాశాన్నంటుతున్న చమురు ధరల నేపథ్యంలో పాక్ ప్రభుత్వం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. సాధారణంగా అట్టహాసంగా జరిగే సైనిక కవాతు, 31గన్ సెల్యూట్, భారీ సాంస్కృతిక ప్రదర్శనలను ఈసారి పూర్తిగా నిలిపివేశారు. ప్రభుత్వ శాఖలన్నీ నిరాడంబరంగా వ్యవహరించాలని, అనవసర ఖర్చులకు తావు లేకుండా గౌరవప్రదంగా ఈ సందర్భాన్ని పాటించాలని ప్రధాని ఆదేశించారు.

మెగాస్టార్ చిరుకు ఎన్టీఆర్ అవార్డు

- హైదరాబాద్ ఎంతో సురక్షితమైన ప్రాంతం
- ప్రపంచ సినీ పరిశ్రమకు హైదరాబాద్ కేంద్రం
- గద్దర్ అవార్డుల కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 19 ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: సినీ పరిశ్రమను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని తమ ప్రభుత్వం నిర్ణయించుకుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ సినీ పరిశ్రమ హైదరాబాద్‌లో ప్రవేశించేందుకు సింగిల్ విండో ద్వారా అనుమతి ఇవ్వాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ఐటీ, ఫార్మా ఇండస్ట్రీతో సమానంగా సినిమా ఇండస్ట్రీని కూడా ప్రోత్సహిస్తున్నామని, టాలీవుడ్ ఎంతో ఎదగాలని, పాటు బాలీవుడ్, హాలీవుడ్ కూడా హైదరాబాద్‌కు తరలి రావాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ హాల్‌లో గద్దర్ అవార్డుల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై సినీ ప్రముఖులకు అవార్డులన అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ ఎంతో సురక్షితమైన ప్రాంతమని, గద్దర్ స్ఫూర్తితోనే సామాజిక రుగ్మతలను పోగొట్టేందుకు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చైతన్యవంతమైన సినిమాలు తీయాలని కోరారు. ఇప్పుడు దుబాయిలో బాంబులు పడుతున్నాయని, కానీ ఇదే సమయంలో హైదరాబాద్‌లో సినిమా అవార్డుల కార్యక్రమం జరుపుకుంటున్నామన్నారు. సరిహద్దులో పాకిస్తాన్ దాడులను తిప్పికొడుతూ ఆపరేషన్ సింధూర్ మన జవాన్లు నిర్వహిస్తున్న సమయంలో హైదరాబాద్‌లో ప్రపంచ సుందరి పోటీలను నిర్వహించుకున్నామన్నారు. తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డులను ఇవ్వడం మా ప్రభుత్వం బాధ్యతగా భావించిందన్నారు. హైదరాబాద్ అంటే కేవలం ఐటీ హబ్, బిర్యానీ మాత్రమే కాదు.. ఇదొక సినిమా హబ్ కు కేరాఫ్ హైదరాబాద్ కు చార్ మినార్ లోని చార్ మినార్స్ లాగా ఎన్టీఆర్, ఏఎన్నార్, రామానాయుడు, కృష్ణ నలుగురు సినీ పరిశ్రమను ఉన్నత స్థాయికి తీసుకెళ్లారని చెప్పారు. రామోజీ రావు ఫిల్మ్ సిటీ ఏర్పాటు చేసి హైదరాబాద్‌ను సినీ పరిశ్రమ అభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు. ప్రభాకర్ రెడ్డి సినీ కార్మికుల కోసం తన సొంత స్థలాన్ని ఇచ్చి ఆదుకున్నారని, ఆనాడు సినీ రంగంలో ఏ సమస్య వచ్చినా ముందుండే దాసరి నారాయణ రావును స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ ను గ్లోబల్ సినీ హబ్ గా తీర్చి దిద్దేందుకు మా ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఇటీవల నెట్ ఫ్లిక్స్ తమ సంస్థను హైదరాబాద్ లో ఏర్పాటు చేసింది నెట్ ఫ్లిక్స్ వచ్చిందంటే హైదరాబాద్‌కు హాలీవుడ్ వచ్చినట్టేనని చెప్పారు. గద్దర్ ఒక చైతన్యం.. ఒక స్ఫూర్తి తన పాటతో వేలాది మందిలో చైతన్యం తీసుకువచ్చిన ఆయన పేరుతో ఈ అవార్డులు ఇవ్వడం సంతోషకరన్నారు. సినిమా అనేది మోస్ట్ పవర్ ఫుల్ వెపన్ సినిమా సమాజాన్ని చైతన్యపరిచేందుకు సినిమాను సాధనంగా ఉపయోగించుకోవాలని చెప్పారు. సామాజిక బాధ్యతను గుర్తెరిగి గద్దర్ స్ఫూర్తితో సామాజిక సమస్యలను పరిష్కరానికి సినిమా ద్వారా సందేశం అందించాలని చెప్పారు. తెలంగాణ ఆత్మను ప్రపంచానికి పరిచయం చేసిన మహానీయుడు గద్దర్. ఆయన పేరిట అవార్డులు ఇవ్వడం అంటే ప్రభుత్వ ఆలోచన ఏమిటో ప్రపంచానికి చెప్పడమేనని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన డిప్యూటీ సిఎం మాట్లాడు తూ తెలుగు చిత్ర పరిశ్రమ హాలీవుడ్ స్థాయి కి ఎదిగింది అనేక సందేశాత్మక సినిమాలు వస్తున్నాయని, ప్రజల్లో మార్పునకు నాంది పలికాయని చెప్పారు. తెలుగు సినిమా తెలంగాణ రాష్ట్రానికే పరిమితం కాకుండా ప్రపంచానికే తలమానికం కావాలని సీఎం రేవంత్ రెడ్డి గద్దర్ పేరిట సినిమా అవార్డుల ను తిరిగి ప్రారంభించారని తెలిపారు. గత పాలకులు 10సంవత్సరాల పాటు సినిమా అవార్డులు ఇవ్వలేదని మండిపడ్డారు. గద్దర్ ఫిలిం అవార్డుల ఫంక్షన్ కోసం ఎంతో బిజీగా ఉండే ప్రముఖ నటులు హైద్రాబాద్ కు వచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలిపారు. సామాజిక సందేశాత్మక సినిమాలను పారదర్శకంగా ఎంపిక చేసిన ఫిలిం డెవలప్మెంట్ కౌన్సిల్, జ్యూరీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

మంటల్లో పశ్చిమాసియా

హార్ముజ్‌లో చిక్కుకున్న భారత్ 3.2 లక్షల టన్నుల గ్యాస్

దేశీయ నిల్వల నివేదికలివ్వాలని ఆయిల్ కంపెనీలకు కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ, మార్చి 19: పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు భారత్ గ్యాస్ నిల్వలపై మరింత ప్రభావం చూపించేప్రమాదం పొంచి ఉంది. ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య యుద్ధం కారణంగా హర్ముజ్ జలసంధిలో నౌకల రవాణాకు ఆటంకాలు ఏర్పడి భారత్‌కు రావాల్సిన సుమారు 3.2 లక్షల టన్నుల వంట గ్యాస్ (ఎల్పీజీ) సరుకు సముద్ర మార్గంలోనే నిలిచిపోయింది. కేంద్ర షిప్పింగ్ మంత్రిత్వ శాఖ వెల్లడించిన సమాచారం ప్రకారం, ప్రస్తుతం హర్ముజ్ జలసంధి సమీపంలో 22 నౌకలు చిక్కుకుపోయాయి. వీటిలో భారత్ కు ఎల్పీజీని తీసుకొస్తున్న భారీ నౌకలు కూడా ఉన్నాయి. యుద్ధ వాతావరణం నేపథ్యంలో భద్రతాపరమైన అనుమతులు లభించకపోవడంతో ఈ నౌకలు ముందుకు కదలలేని పరిస్థితుల్లో ఉన్నాయి. ఇరాన్, ఇజ్రాయెల్‌అమెరికా కూటమి మధ్య ఘర్షణలు 20వ రోజుకు చేరుకున్నా ఉద్రిక్తతలు తగ్గలేదు. యుద్ధం మరికొంత కాలం కొనసాగవచ్చన్న సంకేతాలతో అంతర్జాతీయ సరఫరా మార్గాలపై ఆందోళనలు పెరుగుతున్నాయి. భారత్ తన ఎల్పీజీ అవసరాల్లో సింహభాగం గల్ఫ్ దేశాల నుంచే దిగుమతి చేసుకుంటోంది. హర్ముజ్ మార్గంలో అంతరాయం ఇలాగే కొనసాగితే దేశీయంగా గ్యాస్ సరఫరా గొలుసు దెబ్బతినే ప్రమాదం ఉంది.

ఇజ్రాయెల్ చేసింది తప్పే: ట్రంప్

వాషింగ్టన్, మార్చి 19: ఇరాన్‌లోని కీలకమైన సౌత్ ఫార్స్ చమురు క్షేత్రంపై ఇజ్రాయెల్ దాడులకు దిగింది. ఈ దాడులకు ప్రతీకారంగా అంతకంటే విలువైన ఖతార్‌లోని రాస్ లఫాన్ ఆయిల్ హబ్‌పై ఇరాన్ క్షిపణులతో దాడి చేసింది. దీంతో అంతర్జాతీయంగా తీవ్ర నిరసన వ్యక్తమవు తోంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ, ఇజ్రాయెల్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఇజ్రాయెల్ చేసింది తప్పే. ఇది తమకు తెలియకుండా జరిగిన దాడి" అని ట్రూత్ సోషల్‌లో చేసిన పోస్టులో ట్రంప్ అంగీకరించారు. ఖతార్‌పై ఇరాన్ చేసిన దాడి కూడా తప్పేనని ట్రంప్ అన్నారు. మరోసారి ఖతార్ చమురు హబ్‌పై ఇరాన్ దాడి చేస్తే తామే ఆ దేశంలోని సౌత్ ఫార్స్ చమురు క్షేత్రంపై భారీ దాడి చేసి నాశనం చేస్తామంటూ ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. మధ్యప్రాచ్యంలో జరిగిన పరిణామాలపై ఆగ్రహంతో ఇజ్రాయెల్, ఇరాన్‌లోని సౌత్ పార్స్ గ్యాస్ ఫీల్డ్ అనే ఒక ప్రధాన కేంద్రంపై హింసాత్మకంగా దాడి చేసిందని, మొత్తం కేంద్రంలో ఒక్క చిన్న భాగం దెబ్బతిందని ట్రంప్ తెలిపారు. ఈ ప్రత్యేక దాడి గురించి అమెరికాకు ఏమీ తెలియదు. .

సౌదీ ఆరామ్‌కోపై ఇరాన్ మళ్లీ దాడి!

దుబాయి, మార్చి 19: సౌదీ అరేబియాలోని కీలక చమురు శుద్ధి కర్మాగారం లక్ష్యంగా ఇరాన్ దాడికి పాల్పడింది. గురువారం తెల్లవారుజామున సౌదీలోని అరామ్‌కో చమురు శుద్ధి కర్మాగారంపై డ్రోన్ దాడి జరిగినట్లు ఆ దేశ రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. నష్టాన్ని అంచనా వేస్తున్నట్లు వెల్లడించింది. ఎర్ర సముద్రంలోని యాన్బు పోర్టు సమీపంలో ఈ రిఫైనరీ ఉంది. డ్రోన్ దాడి కారణంగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగి, రిఫైనరీ స్వల్పంగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ఎవరైనా గాయపడ్డారా అనేది తెలియాల్సి ఉంది. ఇరాన్ అంతకుముందు ఖతార్ ఇంధన మౌలిక సదుపాయాలపై దాడి చేసింది. ఖతార్‌లోని అత్యంత కీలకమైన రస్ లాఫాన్ ఇండస్ట్రియల్ సిటీపై దాడికి పాల్పడింది.

పశ్చిమాసియాకు వేలాదిగా అమెరికా బలగాలు!

వాషింగ్టన్, మార్చి 19: అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం ఇప్పుడే సద్దుమణిగే అవకాశాలు కన్పించడం లేదు. ఇరాన్‌తో జరుగుతోన్న పోరును తదుపరి దశకు తీసుకెళ్లేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా వేలాది యుఎస్ బలగాలను పశ్చిమాసియాకు తరలించాలని యోచిస్తున్నట్లు సమాచారం అమెరికా అధికారులు ఈ విషయం తెలిపినట్లు రాయిటర్స్ తన కథనంలో పేర్కొంది. దాని ప్రకారం.. 'పశ్చిమాసియాలో తమ కార్యకలాపాలను బలోపేతం చేసేందుకు వేలాది మంది సైనికులను అక్కడ మోహరించాలని ప్రభుత్వం యోచిస్తోంది' అని ఆ అమెరికా అధికారి పేర్కొన్నారు. వైమానిక, నావికాదళాల ద్వారా హర్ముజ్ జలసంధి మీదుగా చమురు ట్యాంకర్ల రవాణాకు రక్షణ కల్పించే విషయంపైనా ప్రభుత్వం చర్చలు జరిపినట్లు వెల్లడించారు. అయితే, ఇందుకోసం ఇరాన్ తీర ప్రాంతంలో యుఎస్ సైన్యాన్ని మోహరించాల్సి రావచ్చన్నారు.

భవిష్యత్తు యుద్ధాలన్నీ సైబర్ వార్‌లే!

ఎఐ, సైబర్ దాడులు, డ్రోన్లదే భూమిక

వాషింగ్టన్, మార్చి 19: యుద్ధాల స్వరూపం భవిష్యత్తులో పూర్తిగా మారిపోతోంది. భారీ సైన్యాల స్థానంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ ఆపరేషన్లు, డ్రోన్లు వంటి స్వయంప్రతిపత్తి కలిగిన వ్యవస్థలు రానున్నాయి. అమెరికా కాంగ్రెస్ కమిటీ ప్రత్యేక ఆపరేషన్ బలగాలపై నిర్వహించిన విచారణలో ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. మారుతున్న సవాళ్లను ఎదుర్కొనేందుకు తన సైన్యాన్ని పునర్వ్యవస్థీకరిస్తున్న భారత్, ఈ పరిణామాలను అత్యంత నిశితంగా గమనిస్తోంది. యుద్ధ క్షేత్రం వేగంగా రూపాంతరం చెందుతోందని, టెక్నాలజీ అందరికీ అందుబాటులోకి రావడంతో దేశాలతో పాటు, దేశాలతో సంబంధం లేని చిన్న గ్రూపులు కూడా డ్రోన్లు, సైబర్ టూల్స్, ఏఐ ఆధారిత వ్యవస్థలను సులభంగా వినియోగించగలుగుతున్నాయని అమెరికా చట్టసభ సభ్యులు, సైనిక ఉన్నతాధికారులు అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ సభ్యుడు జాసన్ క్రో

20-3Pg6exHMNWJQE 10_20-3Pg6exHMNWJQE.qxd 19/Mar/26 11:24 PM Page 1

దేవాన్స్ పుట్టినరోజున భక్తులకు అన్నప్రసాదాల వితరణ (ఫైల్‌ఫోటో)

నేడు తిరుమలకు సిఎం చంద్రబాబు

కుటుంబంతో కలసి రేపు ఉదయం శ్రీవారి దర్శనం

మనవడు దేవాన్స్ పేరున అన్నప్రసాదం వితరణ

తిరుమల, మార్చి 19 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబంతో కలసి నేటి సాయంత్రం తిరుమలకు వస్తున్నారు. మనవడు నారా దేవాన్స్ పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులు నారాభువనేశ్వరి, కుమారుడు,రాష్ట్రమంత్రి నారాలోకేశ్, కోడలు నారాబ్రాహ్మణి, మనవడు దేవాన్స్‌తో కలసి శనివారం (రేపు) ఇంటిదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకోనున్నారు. అనంతరం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంకు చేరుకుని 44లక్షల రూపాయలు విరాళాలందిస్తారు. ఆ రోజంతా దేవాన్స్ పేరున భక్తులకు అన్నదానం చేస్తారు. అదే సమయంలో స్వయంగా సిఎం చంద్రబాబు కుటుంబం పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వితరణ చేయనున్నారు. తిరుమల పద్మావతి అతిథిగృహంలో సిఎం, ఆయన కుటుంబం బస చేయనున్నారు. ఇదే సమయంలో నేటి రాత్రికి తిరుమలలో పలు అభివృద్ధి పనులపై సిఎం చంద్రబాబు సమీక్షించే అవకాశం ఉంది. శనివారం ఉదయం తిరుమల నుండి తిరుగుప్రయాణం కానున్నారు.

అత్యంత సూక్ష్మస్థాయి కల్తీ పసిగట్టేలా!

తిరుమల, మార్చి 19 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగ ప్రత్యక్ష దైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి సమర్పించే నైవేద్యాల ప్రసాదాల నాణ్యత,ఆహారపదార్థాల వినియోగంలో కల్తీని కనిపెట్టేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం అత్యాధునిక పరికరాలతో పరిశోధనశాలను ఏర్పాటుచేసింది. ఈ పరిశోధనశాలలో రసాయన, మైక్రోబయాలజీ విభాగాలున్నాయి. ఈ ల్యాబ్ ఏర్పాటుతోఇకపై ప్రసాదాల తయారీకి వినియోగించే నెయ్యి, పాలు,పప్పుదినుసులు ముడిసరుకుల నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షించే సదుపా యం అందుబాటులోకి వచ్చింది. ఇప్పటికే కల్తీనెయ్యి బాగోతం కలకలం రేపిన తరువాత టిటిడి కల్తీని కనిపెట్టేందుకు అధునాతన పరిశోధన శాల ఏర్పాటుపై దృష్టి పెట్టింది. సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, పూర్వ ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్, ప్రస్తుత టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఈ పరిశోధనశాల ఏర్పాటుకు విశేష కృషి చేశారు. ప్రత్యేక చొరవచూపారు. తిరుమలలడ్డూ ప్రసాదంలో నెయ్యి కల్తీ అంశంతో అలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా పటిష్ఠ చర్యలు చేపట్టారు. శ్రీవారి ప్రసాదాల నాణ్యతను, స్వచ్ఛతను పర్యవేక్షించడమే భాగంగా దేశంలోనే తొలిసారిగా తిరుమలలో

అత్యాధునిక ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఎఐ) ఈ పరిశోధనశాలను ఏర్పాటు చేసింది. కేంద్ర ప్రభుత్వం అందించిన నిధులతో టిటిడి, రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ల సంయుక్త పర్యవేక్షణలో ఈ ల్యాబ్ పనులు పూర్తయ్యాయి. 12వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో 19.75 కోట్ల రూపాయల వ్యయంతో పరిశోధనశాల భవనాన్ని నిర్మించారు. జనరేటర్లు, ట్రాన్స్‌ఫార్మర్ల కోసం అదనంగా మరో 60 లక్షలు ఖర్చు చేశారు.ఈ ల్యాబ్ ఏర్పాటుతో ఇకపై ప్రసాదాల తయారీకి వాడే నెయ్యి, నూనె, పాలు, పప్పు దినుసులు వంటి ముడిసరకుల నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షి ంచే అవకాశం ఉంటుంది. ఈ ల్యాబ్‌లో అత్యంత సూక్ష్మస్థాయి కల్తీని కూడా గుర్తించేందుకు వీలుగా ఎల్సీ ఎంఎస్, ఐసీపీఎంఎస్, బాంబ్ కెలోరీమీటర్, అటామిక్ ఎబ్జార్షన్ స్పెక్ట్రోమీటర్ (ఏఏఎస్) వంటి అత్యాధునిక పరికరాలను అందుబాటులోకి తెచ్చారు. అలాగే తాగునీటిలోని క్లోరైడ్, సల్ఫేట్ వంటి రసాయనాల శాతాన్ని ఖచ్చితంగా పరీక్షించే వెసలుబాటు ఉంది.

వాసన, రుచిని బట్టి కల్తీ గుర్తించేలా

తిరుమలలో అత్యాధునిక పరిశోధనశాలకు అనుబంధంగా త్వరలో మరింత ఆధునిక సాంకేతికత అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు టిటిడి అధికారులు దృష్టి సారించారు. టిటిడి నుండి చేసిన విజ్ఞప్తితో 3 కోట్లు రూపాయలు కేంద్రప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. "ఈ నోస్, ఈ టంగ్" పేర్లతో ప్రత్యేక పరికరాలను కొనుగోలు చేయనున్నారు. ఈ పరికరాలు అమర్చితే దీనిద్వారా నెయ్యి నాణ్యత స్వచ్ఛత నమూనాలను పరీక్షి స్తే దాని వాసన, రుచి ఆధారంగా అది ఎంతవరకు స్వచ్ఛమైనది, కల్తీ జరిగిందనే వివరాలను క్షణాల్లో తేలిపోనుంది. ఈ పరిశోధనశాల త్వరలో పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుండటంతో ఇకపై శ్రీవారి ప్రసాదాల నమూనాల పరీక్షల కోసం బయటి పరిశోధనశాలలకు పంపాల్సిన అవసరం టిటిడికి తప్పనుంది.

మళ్లీ హథీరాంజీ మఠం

పాలన పగ్గాలు అర్జున్ దాస్‌కే

బాధ్యతలు చేపట్టిన మహంతు

తిరుమల,మార్చి 19 ప్రభాతవార్త ప్రతినిధి: దేశవ్యాప్తంగా కోట్ల రూపాయలు విలువైన భూములు, ఆస్తులు కలిగి ఉన్న హథీరాంజీమఠం సంస్థానం పాలన పగ్గాలు తిరిగి అర్జున్‌దాస్ మహంతుకే అందాయి. గతంలో ఆయనపై వచ్చిన ఆరోపణలతో ఆయనను కస్టోడియన్‌గా ప్రభుత్వం తప్పించింది. ఆ తరువాత ప్రభుత్వ దేవాదాయశాఖ అధికారుల అజమాయిషీలో నడుస్తోంది. దీనిపై అర్జున్‌దాస్ సుప్రీం కోర్టును ఆశ్రయించడంతో ధర్మాసనం వెలువడించిన తీర్పుతో తిరిగి అర్జున్‌దాస్‌కే హథీరాంజీమఠం పాలన బాధ్యతలు అప్పగించింది. ఆయన గురువారం ఉదయం తిరుమలకు చేరుకుని దేవదేవుడు శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయంవెలుపల ఆయన తనపై ఆ శ్రీవారే కరుణ చూపారని, తన నమ్మకాన్ని కాపాడుకుంటానని అన్నారు. మఠం ఆస్తులను తన ప్రాణంగా భావించి కాపాడుతానని అన్నారు. హాథీరాంజీ మఠం మహంతుగా తిరిగి నియమితులైన అర్జున్ దాస్ తిరుమలలోని మఠం ప్రాంగణంలో కొద్దిసేపు గడిపారు. ఆతరువాత తిరుపతిలోని మఠం కార్యాలయానికి వెళ్ళారు. అక్కడ అర్జున్‌దాస్‌కు కార్యాలయం అధికారులు ఆహ్వానం పలికారు.

ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాణాల ప్రకారం

లేకపోతే జరిమానా: ఏపీ హైకోర్టు

విజయవాడ, మార్చి19 ప్రభాతవార్త ప్రతినిధి: షిర్డీ సాయి సంస్థ సరఫరా చేసిన ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాణాల ప్రకారం లేకపోతే జరిమానా విధిస్తామని ఏపీ హైకోర్టు హెచ్చరించింది. 2021 నుంచి ట్రాన్స్‌ఫార్మర్ల టెండర్ కేటాయింపు, సరఫరాలో అవకతవకలు జరిగాయని దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని కోరుతూ రిటైర్డ్ ఐపీఎస్ ఏబీ వెంకటేశ్వరరావు పిల్ దాఖలు చేశారు. దీనిపై స్పందించిన ధర్మాసనం కౌంటర్లు వేయాలని ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. షిర్డీ సాయి సంస్థ సరఫరా చేసిన ట్రాన్స్‌ఫార్మర్లు, పరికరాలు ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నిపుణులతో పరిశీలన చేయిస్తామని ధర్మాసనం పేర్కొంది. ప్రమాణాలకు అనుగుణంగా లేకపోతే సంస్థకు జరిమానాలు విధిస్తామని తెలిపింది. పూర్తి వివరాలు సమర్పించేందుకు కొంత సమయం కావాలని ఏజీ కోరడంతో విచారణను కోర్టు వాయిదా వేసింది. అలానే దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శి, ఏపీ ట్రాన్స్‌కో సీఎండీ, ఏపీఎస్ పీడీసీఎస్ఎల్ సీఎండీ, షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు నోటీసులు ఇచ్చింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది.

కల్తీ ఏకసభ్య కమిటీ ఏం తేల్చనుందో?

- పదిరోజులు నిశితంగా రికార్డులు, ల్యాబ్ పరిశీలన
- పాపపు చిట్టాలో ఎవరి వాటా ఎంతో?

తిరుమల, మార్చి 19 ప్రభాతవార్త ప్రతినిధి: దేశవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులను ఆలోచన చేసే దిశగా మారిన తిరుమల లడ్డూలకు రసా యనాలు కల్తీచేసిన నెయ్యిసరఫరా చేసిన పాపంలో ఇప్పుడు ఏకసభ్య కమిటీ ఏం తేల్చ నుందనేది సర్వత్రా ఉత్కంఠగా మారింది. ఈ కల్తీనెయ్యి బాగోతంలో ఇప్పటికే విచారణకు నియమితులైన ఏకసభ్య కమిటీ విశ్రాంత ఐఎఎస్ అధికారి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్‌కుమార్ గత పదిరోజులుగా తిరుపతిలోనే ఉంటూ 2019-24 మధ్యకాలంలో టిటిడికి నెయ్యి సరఫరాకు సంబంధించిన రికార్డులు, కీలక దస్త్రాలు, టిటిడి కొనుగోళ్ళు, టెండర్లు తదితర అంశాలను క్షుణ్ణంగా ఆరా తీసింది. వాటన్నిటినీ టిటిడి ఉద్యోగుల సహకారంలో పరిశీలించిన దినేశ్‌కుమార్ బుధవారం తిరుమ లలో టిటిడి పరిశోధనా ల్యాబ్‌ను తనిఖీ చేయడం విశేషం. ఈ ల్యాబ్‌లో పరీక్షలు ఎలా చేస్తున్నారు, కల్తీని ఎలా కనుగొంటారనే విష యాలు తెలుసుకున్నారు.సేకరించిన సమగ్ర సమాచారంతో ఇకపై మరింత లోతైన దర్యాప్తు చేయడానికి ఉపక్రమిస్తున్నారు. నెయ్యి సరఫరాకు సంబంధించి అమలైన టిటిడి టెండర్ విధానం, నిబంధనలు ఉల్లంఘన, తదుపరి అప్పటి బోర్డుకు అనుకూలంగా మార్చుకుని నెయ్యి సరఫరా చేయించుకోవడం వంటివాటిపై ఇప్పటికే కీలక సమాచారం రాబట్టారు. తిరుమలకు నెయ్యి సరఫరా చేసిన డెయిరీలు, కాంట్రాక్టర్లు, సంస్థలు వంటి వివరాలు సేకరించుకుని ఆ దిశగా ఇప్పుడు దర్యాప్తు ప్రారంభించనున్నారు. లడ్డూప్రసాదాల తయారీకి పలురకాల రసాయనాలు కలిపిన నూనె, ఇతర శాఖాహారపదార్థాలతో కల్తీ నెయ్యిని సరఫరా చేశారనేది సిబిఐ సిట్ అధికారులు కూడా దాదాపు తేల్చేశారు. ఆ నివేదికలను రాష్ట్రప్రభుత్వం దినేశ్‌కుమార్‌కు అందించింది. ఆ అవినీతి నిగ్గు తేల్చేందుకు, అసలు సూత్రదారులు ఎవరనేది కనిపెట్టి వివరాలు బయటకు తేవడానికి ఏకసభ్యకమిటీ కీలకం కానుంది. కల్తీనెయ్యి బాగోతంలో సుమారు 237కోట్ల రూపాయలు వరకు అవినీతి జరిగిందనేది సిట్ నివేదిక. అయితే ఇందులో ఎవరెవరి పాత్ర కీలకం, టెండర్లు నిబంధనలు మార్చిందెవరు, దీనివెనుక ఎంత మొత్తంలో ఎవరెవరి నుండి ఎవరికి ఆర్థికంగా లబ్ధిపొందారనే ఆధారాలు కమిటీ తేల్చాల్సి ఉంది. ఆ తరువాత కల్తీనెయ్యిలో అసలు దోషు లు ఎవరనేది వెలుగుచూడనుంది. సిట్ అన్ని కోణాల్లో కీలక విచారణ చేపట్టి లడ్డూప్రసాదాల కల్తీనెయ్యి వాడకంపై పాత్రధారులను 36 మందిని గుర్తించింది. ఇందులో మరీ కొందరు అధికారుల ప్రమేయం కూడా ఉందనేది నివేదికలిచ్చారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న టిటిడి ఎఫ్ఏసిఎఒ బాలాజీ పాత్ర ఉండటం, ఆయన ఏకంగా స్వల్ప దీర్ఘకాలిక సెలవుపై వెళ్ళడం సంచలన మే. ప్రభుత్వం చర్యలు తీసుకోకముందే ఆయ నకు సెలవు మంజూరు చేసిన అధికారులెవరనేది ఈ కమిటీ గుర్తించింది. గత టిటిడి బోర్డు పెద్దలు, గత అధికారుల పనితీరుపై పలురకాల ఆరోపణలు, విమర్శల నేపథ్యంలో వారందరి నీ ఏకసభ్య కమిటీ రానున్నరోజుల్లో పిలిపించు కుని సమగ్ర దర్యాప్తు చేయడానికి అవసరమైన ఆదేశాలు కూడా అందుకున్నట్లు తెలుస్తోంది. 2019-24 కాలంలో లడ్డూల తయారీకి ఐదు మంది కాంట్రాక్టర్లు టెండర్లలో దక్కించుకున్న ఒప్పందం ప్రకారం సరఫరా చేయాల్సిన నాణ్య త ప్రమాణాలతో నెయ్యికి బదులు నాసిర కంగా, జంతువుల కొవ్వునూనె కలిపారనేది సిబిఐ సిట్ తేల్చింది. అవినీతి మర కల్లో అస లు దోషులు ఎవరనేది తెలియాలనేది ఏక సభ్య కమిటీ దర్యాప్తులో తేలిపోనుంది. రెండురోజుల తిరుమల పర్యటనకు విచ్చేస్తున్న సిఎం చంద్ర బాబును కమిటీ కలిస్తుందా లేదా అనేది అనుమానమే.

ఒంటిమిట్ట సీతారాముల కల్యాణానికి సీఎం

ఆహ్వాన పత్రిక అందజేసిన టిటిడి ఈవో రవిచంద్ర

ఆహ్వాన పత్రిక అందజేస్తున్న టిటిడి ఈవో

రాజంపేట, మార్చి 19 ప్రభాతవార్త: ఈనెల 27 నుంచి కడప జిల్లా ఒంటిమిట్టలో రాష్ట్ర ప్రభుత్వం అధికారి క లాంచనాలతో నిర్వహించే శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడును తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఆహ్వానించారు. ఈ మేరకు బ్రహ్మోత్స వాల ఆహ్వాన పత్రికలు సీఎంకు టీటీడీ ఈవో రవిచంద్ర అందజేశారు. ఏప్రిల్ 1న సీతారాముల కల్యాణానికి ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించ నున్నారు. అలాగే టిటిడి అధికారులు రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌ను కూడా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

కోకో గింజలు కొనుగోలు చేయాలి

ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్

విజయవాడ, మార్చి 19 ప్రభాతవార్త ప్రతినిధి: కోకో గింజలకు ప్రైస్ పాలసీపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని, కోకో రైతుల వద్ద ఉన్న కోకో గింజలు కొనుగోలుకు చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం ద్వారకాతిరుమల మండలంలోని పంగిడిగూడెంలోని కోకో తోటలను ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం నాయకులు పరిశీలించారు. కోకో గింజలు కొనుగోలు సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి అచ్చెన్నాయుడు ఏలూరులో జరిగిన కోకో కాంక్లేవ్ సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం ఆయిల్ పామ్ గెలల ధర మాదిరిగా కోకో గింజలకు ప్రైస్ ఫార్ములా ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వమే ధర నిర్ణయించాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మార్కెట్ ధర తగ్గిందనే పేరుతో కోకో గింజలకు కంపెనీలు ధర తగ్గించి వేయడం దారుణమని విమర్శించారు. గత సంవత్సరం అంతర్జాతీయ మార్కెట్ ధర కిలో కోకో గింజలకు రూ.900 ఉన్నప్పుడు ఆ ధరను కంపెనీలు రైతులకు చెల్లించలేదని గుర్తు చేశారు. ప్రస్తుతం కిలో కోకో గింజలకు రూ.300 కంపెనీలు ధర ప్రకటించినా రైతుల నుండి గింజలు కొనుగోలు చేయడం లేదన్నారు. ఈ ధరను మరింత తగ్గించి మోసం చేసే విధంగా కంపెనీలు సిండికేట్ గా మారి రైతులకు నష్టాన్ని కలిగిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ధరల పాలసీ పై మౌనంగా ఉండడం వలన కంపెనీలు రైతులను మరింతగా దోపిడీ చేస్తున్నాయని చెప్పారు. కోకో రైతులతో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి ప్రైస్ పాలసీ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కట్టా భాస్కరరావు, కోకో రైతుల సంఘం నాయకులు రుద్రరాజు సుబ్బరాజు మాట్లాడుతూ ప్రైస్ పాలసీ కమిటీలోకి కంపెనీలకు అధిక ప్రాతినిధ్యం కల్పించి కోకో రైతులకు తక్కువ మందికి ప్రాతినిధ్యం ఇచ్చారని చెప్పారు. కోకో రైతులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

ప్రియుడి మోజులో భర్తను చంపేసింది

నంద్యాల, మార్చి 19 ప్రభాతవార్తప్రతినిధి: వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడన్న నెపంతో ప్రియుడి కోసం తాళికట్టిన భర్తనే తలపై బండరాళ్లతో కొట్టి హత్య చేసిన మహిళ ఉదంతం విచారణలో తేలడంతో ప్రియురాలు, ప్రియుడు అడ్డంగా దొరికి పోయిన సంఘటన నంద్యాల పట్టణంలోని నూనెపల్లెలో చోటు చేసు కుంది. నంద్యాల పట్టణంలోని నూనెపల్లెకు చెందిన వ్యక్తి ఈ నెల 14వ తేదిన కుందూ నది వద్ద గుర్తు తెలియని శవంగా ముందు ఊహిం చారు. అటు తర్వాత అ శవం పెయింటరు హారీఫ్‌భాషదిగా గుర్తించారు. నూనెపల్లెకు చెందిన హారీఫ్ బాష పెయింటరు పని చేస్తు మద్యంకు అలవాటు పడ్డారు.దీనితో కుటుం బంలో నిత్యం కలహాలు జరిగేవి, అందులో భాగంగా ఈ నెల 14వ తేది ఇంటికి మద్య తాగు ఇచ్చి గొడవ పడి వెళ్లిపోయాడని శవమై కనిపించాడని భార్య అమీదాబీ పోలీసులకు చెప్పారు. అయితే మృతుడి సోదరి, తమ్ముడు మా అన్న అత్మహత్య చేసుకునే పిరికివాడు కాద ని ఎవరో హత్య చేశారని పోలీసు లకు పిర్యాదు చేశారు. నాడు అనుమాన స్పద మృతిగా పోలీ సులు బావించి విచారణ చేపట్టారు. ఎట్టకేలకు అత్మహత్యకాదు హత్యనే అంటు హంతకురాలు కట్టుకున్న బార్యనే అంటు పోలీసులు గుర్తిం చారు. దీనితో బార్య అమె ప్రియుడు ఇలియాస్ ఖాన్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా నిజం ఒప్పుకున్నట్తు మూడవ పట్టణ పోలీసుల చెప్పారు.

శివయ్య సేవలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

శ్రీకాళహస్తి,మార్చి 19 ప్రభాతవార్త: దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలను కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి కుటుంబసమేతంగా జరుపుకున్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కుటుంబసభ్యులతో రాగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ సారథ్యంలో ఘనస్వాగతం ఏర్పాటు చేసారు. బిజెపి వర్గాలతో ఘనస్వాగతం ఏర్పాటు చేసారు. దక్షిణ గోపురం వద్ద ఆలయాధికారులు ఇఓ బికె వెంకటేశు,ప్రోటోకాల్ ఎఇఓ మోహన్, ఎపిఆర్‌ఓ రవిలు వేదపండితులతో మేళ తాళాలతో స్వాగతం పలికారు. ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరగా వెంటనే కోలా ఆనంద్‌కుమార్ ఆలయాధికారులతో చర్చించి ఆలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి సహస్రలింగేశ్వరాలయం వద్ద ఏర్పాటు చేసారు. పూజల అనంతరం స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.

రేణిగుంట-గుంతకల్ రైలు

మార్గంలో నాలుగు లైన్ల ట్రాక్

కొత్తగా 3, 4 రైల్వే లైన్ల నిర్మాణానికి కేంద్ర రైల్వే బోర్డు గ్రీన్ సిగ్నల్

భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేసిన దక్షిణ మధ్య రైల్వే

ప్రాథమిక అంచనా వ్యయం రూ.5000 కోట్ల పై మాటే

రాజంపేట, మార్చి19 ప్రభాతవార్త: దక్షిణ మధ్య రైల్వేలో ఓ భారీ రైల్వే ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముంబై చెన్నై రైలు మార్గంలో అతి కీలకమైన రేణిగుంట గుంటకల్ మధ్య ప్రస్తుతం ఉన్న రైల్వే డబుల్ లైన్ ను నాలుగు లైన్ల ట్రాక్ నిర్మాణంగా చేపట్టేందుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు కొత్తగా 3, 4 రైల్వే లైన్ల నిర్మాణానికి కేంద్ర రైల్వే బోర్డు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో గురువారం నోటిఫికేషన్ జారీ అయింది. ప్రత్యేక రైల్వే ప్రాజెక్టుగా 307.97 కిలోమీటర్ల నూతన రైల్వే మార్గాన్ని భూసేకరణ చేపట్టేందుకు దక్షిణ మధ్య రైల్వే చీఫ్ ఇంజనీర్ హెచ్ కె భగోరియా నోటిఫికేషన్ జారీ చేశారు.202627 కేంద్ర బడ్జెట్‌లోనే ఈ కొత్త మూడు నాలుగు రైల్వే లైన్ల నిర్మాణానికి ఆమోదం లభించింది. తాజాగా భూసేకరణ నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో త్వరలోనే సమగ్ర సర్వే ప్రారంభం కానుంది. ప్రజా ప్రయోజనార్థం జాతీయ మౌలిక సదుపాయాలు కల్పించేందుకు భూసేకరణ చేపట్టినట్లు దక్షిణ మధ్య రైల్వే నోటిఫికేషన్ లో పేర్కొంది. నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుంచే భూసేకరణ ప్రక్రియ ప్రారంభం అవుతుందని నోటిఫికేషన్లో పేర్కొన్నారు. ఈ మేరకు రైల్వే మంత్రిత్వ శాఖ తరపున దక్షిణ మధ్య రైల్వే చీఫ్ ఇంజనీర్ ఉత్తర్వులు జారీ చేశారు. తిరుపతి, కడప, అనంతపురం జిల్లాల పరిధిలో భూసేకరణ ప్రక్రియ జరుగుతుంది. రైల్వే నోటిఫికేషన్లో అన్నమయ్య జిల్లాలో కూడా భూసేకరణ జరుగుతుందని పేర్కొన్న ప్రతిపాదనలు పంపే నాటికి అన్నమయ్య జిల్లా పరిధిలో కూడా సుమారు 100 కిలోమీటర్ల దూరం ఉండేది. తాజాగా రైల్వే కోడూరు నియోజవర్గంలోకి పుల్లంపేట, ఓబులవారిపల్లె, రైల్వే కోడూరు మండలాలు తిరుపతి జిల్లాకు చేరిన నేపథ్యంలో భూ సేకరణను కడప, తిరుపతి, అనంతపురం జిల్లా కలెక్టర్లు చూసే అవకాశం ఉంది. త్వరలో భూసేకరణ అధికారులను కూడా ప్రకటించనున్నారు. ఇప్పటికే రైల్వే బోర్డు దగ్గర పక్కా సమాచారం ఉంది.

శివయ్య సన్నిధిలో ఉగాది సంబరాలు

శ్రీకాళహస్తి,మార్చి 19 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో తెలుగుసంవత్సరాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. గురువారం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. పూల సొబగులు, విద్యుత్ దీపాలంకరణలతో ఆలయం దేదీప్యమానంగా మారింది. బెంగుళూరుకు చెందిన ప్రత్యేక పూల డెకరేషన్ కళాకారులచే ఆలయంలో ఏర్పాట్లు చేశారు. గత కొనేళ్ళుగా దేవాదాయశాఖ ఆంగ్ల సంవత్సరాదికి స్వస్తి చెప్పారు. ఆలయాల్లో తెలుగుసంవత్సరాదిని ఘనంగా నిర్వహించాలని సంప్రదాయ కళలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఇఓ బికె వెంకటేశు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాధ్ సూచనలతో ప్రత్యేక శ్రద్ధ వహించారు. తెలుగుసంవత్సరాది సందర్భంగా నాలుగుమాడావీధులతో పాటు అనుబంధ ఆలయాల్ని చక్కగా ముస్తాబు చేశారు. నాలుగు మాడావీధుల్లో తెలుగుతనం ఉట్టిపడే విధంగా నిత్యకళ్యాణం పచ్చతోరణంలా తీర్చిదిద్దారు. వీధుల్లో మామిడి తోరణాలు, అరటి చెట్లతో ముస్తాబు చేసారు. తెలుగుతనాన్ని ఉట్టిపడే విధంగా తీర్చిదిద్దారు. ఆలయంలోని బిక్షాల గాలిగోపురం, శివయ్యగోపురం,స్థుపద మండపం, దక్షిణ గోపురం, కంచుగడప వద్ద ప్రత్యేక ఏర్పాట్లు ముస్తాబులు చేపట్టారు.ఊరంతా మామిడితోరణాలు, అరటి చెట్లతో ముస్తాబు చేసి తెలుగుసంవత్సరాది సంబరాలకు సంబంధించి చాటి చెప్పారు. ఇక గోపురాలపై విద్యుత్ దీపాలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా మారింది.

ఆలయంలో పూజలు, అభిషేకాలు:

యుగాది సందర్భంగా ఆలయంలో వేకువ జామునుంచే సందడి చోటు చేసుకుంది. స్వామి వారి గర్భాలయం ఎదురుగా బంగారు ధ్వజస్థంభం ఆలయం వద్ద ప్రత్యేకంగా కలశం ఏర్పాటు చేసి పూజలు జరిపించారు.ఆలయ అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామినాథన్ సూచన మేరకు అలంకార గురుకుల్ రాజేష్, వరదా గురుకుల్ పర్యవేక్షణలో వేదపండితులు అర్చకులు పూజా కార్యక్రమాల్ని చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో స్వామి అమ్మవార్లను సింహాసనం వాహనంలో ప్రతిష్టించి ప్రత్యేక అభిషేకాలు జరిపారు. కన్నుల పండువగా సాగిన అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. స్థానిక భక్తులే కాకుండా తమిళనాడు, కర్నాటకల నుంచి వచ్చిన భక్తులు కూడా అభిషేక సేవల్లో పాల్గొన్నారు. తెలుగుసంవత్సరాది సందర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేసిన అధికారులు వచ్చిన ప్రతిభక్తునికి సుదర్శనం ఏర్పాటుచేసారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద యుగాదిపచ్చడి ని ఇఓ బికె వెంకటేశు పంపిణిని ఏర్పాటు చేసారు.సాయంత్రం స్వామి సన్నిధి వద్ద 'పంచాంగ శ్రవణం'కార్యక్రమాలను మారుతీ ప్రసాద్ శర్మ పఠించి వినిపించారు.ఈ కార్యక్రమాల్లో ఆలయ ఇఓ వెంకటేశు, తదితరులు పాల్గొన్నారు.

పిఎల్ఐ అమలుపై డిఎఫ్ఎస్

నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసనలు

సచివాలయం,మార్చి 19,ప్రభాతవార్త: పిఎల్ఐ అమలుపై చర్చల ద్

20-3Pg7exHMNWJQE 11_20-3Pg7exHMNWJQE.qxd 19/Mar/26 11:43 PM Page 1

ఏప్రిల్ 1 నుంచి జూనియర్ కళాశాలల పునఃప్రారంభం

విజయవాడ మార్చి 19 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో జూనియర్ కళాశాలలు ఏప్రిల్ ఒకటో తేదీన పునఃప్రారంభం కానున్నాయి. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు రాసి రెండో ఏడాదిలోకి వచ్చిన విద్యార్థులకు ఏప్రిల్ ఒకటి నుంచి 23 వరకు తరగతులు నిర్వహిస్తారు. 24 నుంచి మే 31 వరకు వేసవి సెలవులు ఇస్తారు. 2025-26 విద్యాసంవత్సరం నుంచి ఇంటర్మీడియట్‌లో ఎన్‌సీఈఆర్టీ సిలబస్‌ను ప్రవేశపెట్టి, సీబీఎస్ఈ విధానాన్ని పాటిస్తున్నారు. దీంతో పబ్లిక్ పరీక్షల తర్వాత ఏప్రిల్‌లో తరగతులు నిర్వహించి , ఆ తర్వాత వేసవి సెలవులు ఇచ్చేలా విద్యా ప్రణాళిక రూపొందించారు. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి అకడమిక్ కేలండర్‌ను బుధవారం ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యదర్శి రంజిత్ బాషా విడుదల చేశారు. విద్యా సంవత్సరంలో మొత్తం 232 రోజులు కళాశాలలు పని చేయనున్నాయి. విద్యార్థుల ప్రవేశాల కోసం పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత, ర్యాంకుల గ్యారెంటీపై ప్రైవేటు జూనియర్ కళాశాలలు ప్రచారం చేయడం చట్ట విరుద్ధమని, కళాశాలల మధ్య అనారోగ్యకరమైన పోటీని సృష్టించే హోర్డింగ్‌లు, కరపత్రాలు పంపిణీ, గోడలపై రాతలు, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలో ప్రకటనలు ఇవ్వరాదని కార్యదర్శి రంజిత్ బాషా ఆదేశించారు. వేసవి సెలవుల అనంతరం జూన్ 1న జూనియర్ కళాశాలలు పునఃప్రారంభమవుతాయి. అక్టోబరు 5 నుంచి 9వరకు త్రైమాసిక పరీక్షలు. దసరా సెలవులు అక్టోబరు 10-20. అర్ధ సంవత్సరం పరీక్షలు నవంబరు 25-30, సంక్రాంతి సెలవులు జనవరి 9-17 ప్రీఫైనల్ పరీక్షలు జనవరి 19-23. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు-ఫిబ్రవరి. థియరీ పబ్లిక్ పరీక్షలు - ఫిబ్రవరి/మార్చి. 2026-27 చివరి వర్కింగ్ డే మార్చి 18 ఉంటుంది.

పంచాయతీల్లో ఓటర్ల జాబితాలు ప్రచురించాల్సిందే: రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలంసాహ్ని

విజయవాడ మార్చి 19 ప్రభాతవార్త ప్రతినిధి: పంచాయతీల్లో ఓటర్ల జాబితాల ప్రచురణకు నాలుగు వారాల గడువు పెంచాలన్న రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలంసాహ్ని తోసిపుచ్చారు. గడువు పెంచేందుకు సరైన కారణం లేనందున, పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలు ప్రచురించాల్సిందేనని ఆమె పునరుద్ఘాటించారు. ఆలస్యమైన పంచాయతీల విషయంలో పునఃసమీక్షించి తదుపరి నిర్ణయాన్ని వెల్లడిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి రాసిన లేఖకు ఎస్ఈసీ బుధవారం సమాధానమిచ్చారు. ఎలక్టోరల్ మేనేజ్‌మెంట్ సిస్టంలో కొత్త సాఫ్ట్‌వేర్ మాడ్యూల్ ఆధారంగా పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాలు ప్రచురించాలన్న ఎస్ఈసీద ఆదేశాలపై రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ ఇటీవల లేఖ రాశారు. కొత్త విధానంతో పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటర్ల జాబితాల తయారీ, ప్రచురణకు సాంకేతికంగా పలు సమస్యలు తలెత్తుతున్నట్లు ఎస్ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. వీటిని అధిగమించేందుకు నాలుగు వారాల గడువు పెంచాలని కోరారు. ఆయన లేఖపై ఎస్ఈసీ బదులిచ్చారు. గ్రామ పంచాయతీల్లో ఓటర్ల జాబితాల తయారీకి సంబంధించిన ప్రధాన పనులు ఇప్పటికే పూర్తయ్యాయి.

13,3551 పంచాయతీల్లో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయింది. ఇలాంటి పరిస్థితుల్లో జాబితాల ప్రచురణకు గడువు పొడిగించేందుకు మీరు చెబుతున్న కారణం సహేతుకంగా లేదని కమిషన్ భావిస్తోంది.

అందువల్ల ఓటర్ల జాబితాల ప్రచురణకు ఈ ఏడాది మార్చి 7న ఇచ్చిన ఆదేశాల అమలులోనే ఉంటాయి. సాంకేతిక, ఇతర కారణాలతో కొన్ని పంచాయతీల్లో ఓటర్ల జాబితాల ప్రచురణ ఆలస్యమైతే అలాంటివి పరిశీలించి తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలిస్తాం అని ఎస్ఈసీ పేర్కొన్నారు.

అకాల వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎన్‌టిఆర్ కలెక్టర్

- కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూం ఏర్పాటు

విజయవాడ, మార్చి 19, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లాలో కురుస్తున్న అకాల వర్షాలకు అధికారులతోపాటు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లాకలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా సూచించారు. మరో మూడురోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో గురువారం ఆయన వివిధశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాలకు ఏవిధమైన ఇబ్బందులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. విజయవాడ నగరపాలక సంస్థ, పంచాయతీ, మున్సిపాలిటీల్లోనూ డ్రైనేజిల్లో అడ్డకుంలు లేకుండా శుభ్రం చేసి నీరు నిల్వకుండా జగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యవసాయశాఖ అధికారులు రైతులకు తగు సూచనలు ఇవ్వాలన్నారు. పంటలకు నష్టం కలుగకుండా రైతులను అప్రమత్తం చేయటంతో పాటు, కళ్ళాల్లోని మిర్చి, ధాన్యం తడచిపోకుండా భద్రపరచుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, విద్యుత్, ఆర్‌అండ్‌బీ, అగ్నిమాపకశాఖ తదితర ప్రభుత్వ శాఖల అధికారులు అత్యవసర పరిస్థితుల్లో సత్వరమే స్పందించేలా సిద్ధంగా ఉండాలన్నారు. వడగళ్ళవానలతో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే కలెక్టర్ కార్యాలయంలోని కంట్రోల్‌రూంకి సెల్ : 9154970454 కి సమాచారం అందించాలని సూచించారు.

ప్రకృతిలో సామరస్యంగా జీవించడంపై ప్రజలకు అవగాహన అవసరం..

ఆంధ్ర లైఫ్ ఫర్ నేచర్ సమిట్ 2026లోఅటవీశాఖ సలహాదారు కొమెర అంకారావుకు సన్మానం

విజయవాడ మార్చి 19 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రకృతిలో సామరస్యంగా జీవించడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, పర్యావరణ భద్రతతో కూడిన ఆర్థికాభివృద్ధి అవసరమని సీఎంఎస్ వాతావరణ్ డైరెక్టర్ వాసంతీరావు పేర్కొన్నారు. సీఎంఎస్ వాతావరణ్, ది హ్యాబిటేట్స్ ట్రస్టు ఆధ్వర్యంలో కేంద్ర పర్యావరణ, అటవీశాఖ ,వరల్డ్ ఫుడ్ ఇండియా సహకారంతో విజయవాడలో రెండు రోజులపాటు జరిగిన ఆంధ్ర లైఫ్ ఫర్ నేచర్ సమిట్ 2026ముగిసింది. ఈ సందర్భంగా రౌండ్‌టేబుల్ సదస్సులో సీఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్, అటవీశాఖ అధికారి సుందర్, అటవీశాఖ విశ్రాంత అధికారి నళినీ మోహన్ మాట్లాడారు. కార్యక్రమంలో ది హ్యాబిటేట్స్ ట్రస్టు ప్రతినిధి సంతోష్, అమరావతి వాకర్స్ అండ్ రన్నర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు కాట్రగడ్డ అజయ్, విశ్రాంత ప్రిన్సిపల్ రామారావు, సామాజికవేత్త మధుసూధన్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అటవీ, పర్యావరణ పరిరక్షణలో చేసిన సేవలకు గుర్తింపుగా అటవీశాఖ సలహాదారు కొమెర అంకారావుకు, గ్రామ దీప్ ట్రస్టు ప్రతినిధి డాక్టర్ సౌందర్య మనోహరికి గ్రీన్ అంబాసిడర్ అవార్డులు అందించారు. రాష్ట్రంలో ప్రకృతి - అభివృద్ధిని సమన్వయం చేయడానికి అతిపెద్ద అవకాశం ఎక్కుడుందని సదస్సు సందర్భంగా ఆన్‌లైన్‌లో చేపట్టిన సర్వేలో ఎక్కువ మంది అమరావతి అని సమాధానమిచ్చారని నిర్వాహకులు తెలిపారు.

దుర్గామాతకు పట్టువస్త్రాలు సమర్పించిన సిపి దంపతులు

దుర్గామాత రథాన్ని లాగుతున్న సిపి రాజశేఖరబాబు ఇతర పోలీసు అధికారులు

విజయవాడ, మార్చి 19, ప్రభాతవార్త : విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన అమ్మలగన్న అమ్మ దుర్గమ్మకు విజయవాడ పోలీస్ కమీషనర్ ఎన్.వి.రాజశేఖరబాబు దంపతులు పట్టువస్త్రాలను సమర్పించారు. విజయవాడ కనకదుర్గగుడిలో గురువారం నుండి ఈనెల 27వతేదీ వరకు ఉగాది-వసంత నవరాత్రి మహోత్సవ వేడుకలు జరుగుతాయి. ఈనేపథ్యంలో అనవాయితీ ప్రకారం గురువారం సాయంత్రం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలోని రావిచెట్టు వద్ద సిపి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దుర్గామల్లేశ్వరస్వామి వార్లు వెండిరథంపై ఊరేగింపుగా అమ్మవారి పుట్టిల్లయిన వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకున్నారు. వీరికి సిపి దంపతులు, పోలీసులు సాంప్రదాయ బద్దంగా మేళతాళాలతో స్వాగతం పలికి అమ్మవారి రథాన్ని కొద్దిదూరం లాగారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టువస్త్రాలతో సారేను సమర్పించారు. ఈసందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో డిసిపిలు షరీన్‌బేగం, కె.జి.వి.సరిత, కె.కృష్ణప్రసన్న, ఏ.బి.టి.ఎస్.ఉదయరాణి, ఎస్.వి.డి.ప్రసాద్, ఏడిసిపి గుణ్ణం రామకృష్ణ, పశ్చిమ ఏసిపి ఎన్.వి.దుర్గారావు పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రి, మార్చి 19, ప్రభాతవార్త : ఇంద్రకీలాద్రిపై ఉగాది వేడుకలు వైభవంగా జరిగాయి. శ్రీపరాభవ నామ సంవత్సర ఆరంభ శుభోత్సవంతో పాటు వసంత వేడుకలనందించేలా వసంత నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సాయంత్రం శ్రీ గంగా పార్వతి (దుర్గ) సమేత మల్లేశ్వర స్వామివారి వెండి రథోత్సవం భక్తజన సందోహం నడుమ కన్నుల పండుగగా సాగింది. సాయంత్రం పంచాంగ శ్రవణం జరిగింది. దేవస్థానం,నూతన పూజా మండపం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆలయ ఆస్థాన సిద్ధాంతి చల్లా శ్రీనివాస శర్మ పంచాంగ పఠనం చేశారు.

నూతన సంవత్సరంలో ద్వాదశ రాశుల వారికి ఉండబోయే ఆదాయ వ్యయాలు, రాజపూజ్య అవమానాలు మరియు గ్రహ గతులను సిద్ధాంతి వివరించారు. భక్తులకు దేవస్థానం పంచాంగాలు ఉచితముగా పంపిణీ చేశారు. పంచాంగ శ్రవణం అనంతరం భక్తులకు ఉగాది పచ్చడి మరియు ప్రసాద వితరణ జరిగింది. రాబోయే శ్రీశ్రీ పరాభవశ్రీ నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆలయ ఈవో శీనా నాయక్ తెలిపారు.దాతకు సత్కారందేవాలయంలో శివాలయం నిర్మాణం, యాగ శాల నిర్మాణం చేసిన దాత సంగా నరసింహారావు దంపతులను ఉగాది సందర్భంగా దేవస్థానం ఘనంగా సత్కరించింది.చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్, ధర్మకర్తలు సంగా దంపతులకు నూతన వస్త్రాలు అమ్మ వారి పటం, ప్రసాదములు అందజేశారు. పవిత్ర ఇంద్రకీల క్షేత్రం పై రెండు విశిష్ట నిర్మాణాలు చేయించిన దాత ఔదార్యంను కొనియాడారు.

- కనులపండువగా రథోత్సవం: లోకపావని కనకదుర్గమ్మ

దుర్గమ్మ ఆలయంలో వైభవంగా ఉగాది వేడుకలు - కనులపండువగా రథోత్సవం

ఆలయంలో శ్రీ గంగా పార్వతి సమేత మల్లేశ్వర స్వామివార్లు వెండి రథంలో వేంచేసి భక్తులను కటాక్షించారు. శ్రీ గంగా పార్వతి (దుర్గ) సమేత మల్లేశ్వర స్వామివార్లను వెండి రథోత్సవం దర్శించుకన్న భక్తజన సందోహం జయజయ నాదాలను చేశారు. నగరవీధుల్లో రథం విహరిస్తున్న శ్రీ స్వామి అమ్మవార్లకు పెద్దఎత్తున భక్తులు మంగళహారతులు, పసుపు కుంకుమ, లతో స్వాగతం పలికారు. ముందుగా వెండి రథానికి ఆలయ ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, పాలకమండలి సభ్యులు కొబ్బరికాయ కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవాన్ని ప్రారంభించారు. వెండి రథం ముందుకు సాగుతుంటే.. ఇంద్రకీలాద్రి పరిసరాలు శివశక్తి నామస్మరణలతో, డప్పు కళాకారుల విన్యాసాలు హోరెత్తాయి. కోలాట బృందాల నృత్యాలు, భజన కళాకారుల భక్తి సంకీర్తనలతో, ఢం, డమరుక, ఢక్క, శంఖనాదాలతో అపరకైలాసంలా బెజవాడ నగరం విరాజిల్లింది. విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన వెండి రథంపై ఆది దంపతులు కొలువై భక్తులకు దర్శనమిచ్చారు. మహా మండపం నుండి ప్రారంభమైన ఈ వేడుక రథం సెంటర్, బ్రాహ్మణ వీధి, జమ్మిదొడ్డి మీదుగా కొత్తపేట వరకు సాగింది. దారిపొడవునా భక్తులు హారతులు ఇస్తూ స్వామి, అమ్మవార్లకు భక్తిపూర్వక నీరాజనాలు అర్పించారు. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ సాగిన ఈ రథోత్సవం వసంత నవరాత్రుల వైభవానికి నాంది పలికింది.చైత్ర మాసపు శుక్ల పక్ష పాడ్యమి నుండి ప్రారంభమయ్యే ఈ వసంత నవరాత్రులలో అమ్మవారికి విశేష పుష్ప అర్చనలు జరుగుతున్నాయి. లోక కల్యాణం కోసం, రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుతూ ఈ తొమ్మిది రోజుల పాటు ఇంద్రకీలాద్రిపై వసంత నవరాత్రి ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానాచార్య శివ ప్రసాద్ శర్మ,ధర్మకర్తలు జీవి నాగేశ్వరరావు,ఎం. కళావతి, ప్రత్యేక ఆహ్వానితులు వి. శంకర బాబు, అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ రంగారావు పాల్గొన్నారు.

- దేవాలయాలు ధార్మిక కేంద్రాలుగా వర్ధిల్లాలి: డా మాడుగుల నాగఫణిశర్మ

ఉగాది సందర్భంగా రాష్ట్రప్రభుత్వం నిర్వహించిన వేడుకల్లో పంచాంగ శ్రవణం చేసిన పద్మశ్రీ, డాక్టర్ మాడుగుల నాగఫణిశర్మ ఈరోజు సాయంత్రం శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్నారు.ఆలయ ఈవో వీకే శీనానాయక్, ప్రోటోకాల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ కొచ్చెర్ల గంగాధర్, నాగఫణిశర్మ వారిని ఆలయమర్యాదలతో స్వాగతించారు.అమ్మవారి దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీస్సులు అందజేశారు.అమ్మవారి చిత్రం, వస్త్రాలు ప్రసాదములను ఈవో అందజేశారు.ఈ పరాభవ నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరికి శ్రీ కనకదుర్గ అమ్మవారి కటాక్షం సమృద్ధిగా లభిస్తుందని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, దేవాలయాలు ధార్మిక కేంద్రాలుగా విరాజిల్లుతాయని మాడుగుల నాగఫణి శర్మ పేర్కొన్నారు.

టిడిపి కేంద్ర కార్యాలయంలో వైభవంగా ఉగాది వేడుకలు

విజయవాడ,మార్చి 19,ప్రభాతవార్త ప్రతినిధి: తెలుగువారి నూతన సంవత్సరం పరాభవనామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఒకరికొకరు ఉగాది శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన పంచాంగ శ్రవణం అందరినీ ఆకట్టుకుంది. ..ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ బుచ్చి రాంప్రసాద్, ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్, ఏపీ కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఛైర్మన్ ఎస్. రాజశేఖర్, ఏపీ గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ గొట్టుముక్కల రఘురామకృష్ణంరాజు, శ్రీశైలం ఆలయ కమిటి సభ్యులు ఏవీ రమణ, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి, నాలెడ్జ్ సెంటర్ ఛైర్మన్ గురజాల మాల్యాద్రి, మీడియా కోఆర్డినేటర్ ధారపనేని నరేంద్రబాబు, నేతలు పర్చూరి కృష్ణ, శనక్కాయల రాజకుమారి, గంటా గౌతమ్ తదితరలు పాల్గొన్నారు... ఈ సందర్భంగా ..టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య.. మాట్లాడుతూ.. గత పాలకుల నీడ నుంచి రాష్ట్రం బయటపడిందని, ఇకపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో ఎక్కడా కల్తీ లేని, పారదర్శకమైన పాలన ప్రజలకు అందుతుందన్నారు. ఒకనాడు దేవతల రాజధానిగా విరాజిల్లిన అమరావతి, మళ్ళీ మన కళ్లముందే అద్భుతమైన రాజధానిగా సాకారం కాబోతోందని ఆయన పేర్కొన్నారు. అమరావతి నిర్మాణం రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముక అని కొనియాడారు. అమరావతి నిర్మాణానికి నాందిగా పొట్టి శ్రీరాములు గారి విగ్రహావిష్కరణ జరగడం శుభపరిణామమని, ఇది తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక అని తెలిపారు. పంచాంగ శ్రవణంలో సిద్ధాంతి గారు చెప్పిన విషయాలు వాస్తవానికి అత్యంత దగ్గరగా ఉన్నాయని అభినందించారు. భవిష్యత్తులోనూ చంద్రబాబు నాయుడు గారి నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని, ఇదే ప్రభుత్వం మళ్ళీ మళ్ళీ అధికారంలోకి వస్తుందని సిద్ధాంతి గారు నిగూఢంగా చెప్పారని విశ్లేషించారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు గారి నాయకత్వం ఎంత పటిష్టంగా ఉందంటే.. భవిష్యత్తులో ప్రత్యర్థులకు ఇక్కడ స్థానమే ఉండదని సిద్ధాంతి గారు స్పష్టం చేశారని, ప్రజల మద్దతు కూడా అదే దిశగా ఉందని ఆయన పేర్కొన్నారు. అనంతరం ..టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు.. మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికి పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. సిద్ధాంతి మాచిరాజు వేణుస్వామి గారు చెప్పిన పంచాంగ శ్రవణం విన్నాక రాష్ట్ర భవిష్యత్తుపై మరింత నమ్మకం కలిగిందని ఆయన పేర్కొన్నారు. సిద్ధాంతి గారు చెప్పినట్లుగానే ఈ ఏడాది రాష్ట్రం అన్ని విధాలా బాగుంటుందని, సిరిసంపదలతో వర్ధిల్లుతుందని నమ్ముతున్నాను. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ ఈ ఉగాది శుభాలను చేకూర్చాలని కోరుకుంటున్నాను. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి. మనమంతా కలిసి శ్రీస్వర్ణాంధ్రప్రదేశ్‌ని లక్ష్యాలను చేరుకునేలా అడుగులు వేయాలి. భగవంతుడి ఆశీస్సులు మన రాష్ట్రంపై ఎప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మన యువనేత, భవిష్యత్ నాయకులు నారా లోకేశ్ బాబు గారు విద్యాశాఖ వంటి అత్యంత కీలకమైన బాధ్యతను తీసుకున్నారు. భవిష్యత్ తరాల తలరాతను మార్చే ఈ శాఖను నిర్వహించడం సవాలుతో కూడుకున్న పని అయినప్పటికీ ఆయన ఎంతో సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారు. లోకేశ్ గారు ఆశించిన విధంగా విద్యావ్యవస్థ అభివృద్ధి చెందాలని, ఆయన నాయకత్వంలో మనమంతా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తునన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో పయనించాలని కోరారు. ..ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్.. మాట్లాడుతూ..ఈ ఉగాది వేడుకలకు విచ్చేసిన సిద్ధాంతి మాచిరాజు వేణుగోపాల్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. ఆయన ఇక్కడ పంచాంగ శ్రవణం చేయడం ఇది మూడోసారి కావడం విశేషం. 2024 ఎన్నికల సమయంలో సిద్ధాంతి గారు చెప్పిన మాటలు అక్షర సత్యాలయ్యాయి. తెలుగుదేశం పార్టీ 135 సీట్లతో ఘన విజయం సాధిస్తుందని ఆయన అప్పుడే చెప్పారు.. ఆయన అన్నట్లుగానే కూటమి ప్రభుత్వం భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చింది. ఈ పవిత్రమైన ఉగాది పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ కొత్త ఏడాది అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. సిద్ధాంతి గారి ప్రవచనం ప్రకారం రాబోయే కాలంలో కూడా రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం వాస్తవాలను కళ్లకు కట్టినట్లు వివరించిన సిద్ధాంతి గారిని నేతలు ఘనంగా సత్కరించారు.

ప్రకృతితో ముడిపడిన పండుగ ఉగాది: ఎంపి పురందేశ్వరి

రాజమహేంద్రవరం,మార్చి19,ప్రభాతవార్త ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి: ప్రకృతితో ముడిపడిన పండుగ ఉగాది అని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. కాలం ఒక ప్రవాహం లాంటిది, గడిచిన, రాబోయే కాలం ఎలా ఉండబోతుంది అన్నది ఉగాది పంచాంగం అందిస్తుందన్నారు. తెలుగు క్యాలెండర్ మారడమే కాకుండా ప్రకృతి పురి విప్పి నాట్యమాడుతూ, కొత్త చిగురుతో ఆహ్వానం పలికేది ఉగాది అని ఆమె పేర్కొన్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పురస్కార మహోత్సవం రాజమండ్రి జెకె గార్డెన్స్ లో ఎంపీ పురందేశ్వరి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగింది. ఆత్మీయ వాతావరణంలో సందడిగా సాగిన ఈ వేడుకలో కవిపండితులకు, కళాకారులకు సత్కారం చేసారు. ఈసందర్భంగా ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కొత్త సంవత్సరం అందరికీ సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షి ంచారు. పరాభవ నామ సంవత్సరం అంటే ఓటమి అనే భావనతో చాలా మంది ఆందోళన చెందుతారని, అయితే ద్వంద్వగుణాలకు, ద్వంద్వాచారాలకు పరాభవంగా, మంచికి విజయంగా భావించాలన్నది నిగూఢ అర్థం అని ఆమె విశ్లేషించారు. ఉగాది పచ్చడి అంటే షడ్రుచుల సమ్మేళనమని ఎంపీ పురందేశ్వరి తెలిపారు. చేదు స్వీకరిస్తేనే, వెంటనే తీపి వస్తుందని గుర్తించాలని అన్నారు. పంచాంగం మన జీవన శైలిలో అంతర్భాగమని, రాశుల గమనంతో పాటు మన గమనం ఎలా ఉండబోతుంది అన్నది పంచాంగ శ్రవణం ద్వారా తెలుసుకుని తద్వారా నడుచుకోవడానికి వీలవుతుందని ఎంపీ పురందేశ్వరి అన్నారు. తొలుత విజయశంకర ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాల ప్రిన్సిపల్ పసుమర్తి శ్రీనివాస శర్మ శిష్యబృందం నృత్య ప్రదర్శనతో అలరించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం పుల్లెల సత్య నారాయణ పంచాంగ శ్రవణం చేసారు. ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మద్దిపాటి వెంకట్రాజు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, జిల్లా బిజెపి అధ్యక్షుడు పీక్కి నాగేంద్ర, బత్తుల వెంకట లక్ష్మి, ఓలేటి సత్యనారాయణ, మహామహోపాధ్యాయ విశ్వనాథ గోపాలకృష్ణ.

మైనర్‌పై అత్యాచారం - నిందితుడు అరెస్టు.. పోక్సో కేసు నమోదు

అనకాపల్లి రూరల్ మార్చి 19 :(ప్రభాత వార్త) ఒక చిన్నారిపై అత్యాచారానికి పడిగట్టిన ఒక వ్యక్తిని అనకాపల్లి రూరల్ పోలీసులు అదుపులో తీసుకొని అరెస్టు చేసినట్లుగా డిఎస్పి ఎం శ్రావణి తెలిపారు. ఇందుకు సంబంధించి వివరాలను గురువారం విలేకరులకు తెలియజేశారు. ఈ సంఘటనపై రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ఒక మహిళ తన కుటుంబ సభ్యులతో కలిసి ఈనెల 18న కొత్త అమావాస్య పండగ సందర్భంగా అనకాపల్లి మండలంలో ఒక గ్రామానికి వచ్చారు. అదే రోజు సాయంత్రం, ఆమె కుమార్తెలు, ఆమెకు వరుసకు మేనకోడలు అయిన పాప మొత్తం ముగ్గురు పిల్లలు కలిసి తన చిన్న అత్త ఇంటికి భోజనం కోసం వెళ్లారు. సుమారు సాయంత్రం 7:00 గంటల సమయంలో సదరు ముగ్గురు పిల్లలు, పిర్యాది చిన్న అత్త ఇంటి ముందు అడుకొను చుండగా, ముద్దాయి అయిన సీతిని రాజు, పిర్యాది కుమార్తె వద్దకు వచ్చి, మేడ మీదకు వస్తే, స్టేజ్ మీద జరిగే ప్రోగ్రామ్ బాగా చూపిస్తాను, రమ్మని పిలవగా, అంతట ఆ పాప అతని వెంట డాబా మీదకు వెలుచుండగా, సదరు రాజు పాపని డాబా మెట్లు ప్లాట్ ఫామ్ వద్దకు తీసుకొని వెళ్ళి ఆమె పై అత్యాచారం చేశాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే కొడతానని బెదిరించాడు. తరువాత భాదితురాలు డాబా మీద నుంచి క్రిందికి వచ్చి జరిగిన విషయం తన తల్లికి మిగతా బందువులకు చెప్పగా, వారు పాపను తనికీ చేసి సదరు సీతిని రాజు పాప పై అత్యాచారం చేసినట్లు నిర్ధారించు

20-3pg10 12 VJA_20-3pg10.qxd 19/Mar/26 11:27 PM Page 1

నాథన్ ఇల్లిస్‌కు గాయం

సిఎస్‌కెకు బిగ్ షాక్

చెన్నై: ఐపీఎల్ ఆరంభాని కంటే ముందే చెన్నై సూపర్ కింగ్స్‌కు భారీ షాక్ తగిలింది. ఆస్ట్రేలియా పేసర్ నాథన్ ఇల్లిస్ తీవ్రంగా గాయపడ్డాడు. తొడకండ రాల గాయం కారణంగా ఐపీఎల్2026 సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. ఆసీస్ పేసర్ నాథన్ ఇల్లిస్‌ను 2 కోట్లకు సీఎస్‌కే రిటేన్ చేసుకుంది. అయితే, ప్రాక్టీసులో ఇల్లిస్ గాయపడడంతో సీజన్ మొత్తానికి దూరమైనట్లు సీఎస్‌కే సీఈఓ కేఎస్ విశ్వనాథన్ ధ్రువీకరించారు. సీఎస్‌కే జట్టులో నాథన్ ఇల్లిస్ ప్రధాన పేస్ అస్త్రంగా ఉన్నాడు.ముఖ్యంగా డెత్ ఓవర్లలో అతడు ప్రభావం చూపగలడు. అతడి స్థానాన్ని భర్తీ చేయగల ఆటగాడి కోసం వెదుకుతున్నట్లు విశ్వనాథన్ తెలిపారు. సీఎస్‌కే పేస్ విభాగంలో ప్రస్తుతం ఇద్దరు న్యూజిలాండ్ బౌలర్లు ఉన్నారు. మ్యాట్ హెన్రీని 2 కోట్లకు, ఫౌల్క్‌ను 75 లక్షలకు మినీ వేలంలో కొనుగోలు చేసింది. ఇక ఇంగ్లండ్ పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్ జేమీ ఓవర్టన్ కూడా సీఎస్‌కే జట్టులో ఉన్నాడు. ఐపీఎల్2026 సీజన్‌కు దూరమైన నాథన్ ఇల్లిస్ స్థానాన్ని మరోకరితో భర్తీ చేయనుంది.

మెస్సీ 900వ గోల్ రికార్డు

మియామి: అర్జెంటీనా స్టార్ ఫుట్‌బాలర్ లియోనెల్ మెస్సీ చరిత్ర సృష్టించాడు. తన కెరీర్‌లో 900వ గోల్ సాధించి క్రిస్టియానో రొనాల్డోతో సమం చేశాడు. ఇంటర్ మియామీకి ఆడుతున్న లియోనెల్ మెస్సీ... కాంకాకాఫ్ ఛాంపియన్స్ కప్‌లో నాష్ విల్లేపై ఈ గోల్ సాధించాడు. 38 ఏళ్ల మెస్సీ తన జట్టును ఛాంపియన్ కప్ నుంచి నిష్క్రమించకుండా నివారించలేకపోయాడు. మియామీ ఈ మ్యాచ్‌ను 1-1తో డ్రాగా ముగించింది. ఏడో నిమిషంలో మెస్సీ అద్భుత గోల్ తో ఇంటర్ మియామి 1-0 ఆధిక్యం పొందింది. అయితే క్రిస్టియన్ ఎస్పినోజా 74వ నిమిషంలో చేసిన గోల్ తో నాష్ విల్లే ఈ మ్యాచ్‌ను 1-1తో డ్రా చేసింది దీంతో ఎవే గోల్స్ కారణంగా ఇంటర్ మియామి ఇంటిదారి పట్టింది.2023లో ఇంటర్ మియామి క్లబ్‌లో చేరిన మెస్సీ ఆ జట్టు తరపున మొత్తం 81 గోల్స్ చేశాడు. ఎవే గోల్స్ నియమంతో నాష్ విల్లే క్వార్టర్‌ఫైనల్స్ చేరింది.

ముంబై స్టార్ పవర్

ముంబై ఇండియన్స్.. విజయవంతమైన ఐపీఎల్ జట్లలో ఒకటి. అయిదుసార్లు ఐపీఎల్ విజేత. ఓసారి రన్నరప్‌గా నిలిచింది. 2026 ఐపీఎల్‌లోనూ భారీ అంచనాలతో బరిలోకి దిగుతోంది. టాప్ పెవర్‌ట్‌గా ఉంది. ముంబై ఇండియన్స్ జట్టులో మ్యాచ్‌లను గెలిపించగల ఆటగాళ్లు పుష్కలంగా ఉన్నారు. రోహిత్ శర్మ, సూర్యకుమార్ వంటి అనుభవజ్ఞులైన స్టార్ ప్లేయర్లతో కళకళలాడుతోంది. బ్యాటింగ్, బౌలింగ్ రెండు విభాగాలూ పటిష్టంగా ఉన్నాయి. గత సీజన్‌లో ప్లే ఆఫ్‌కు వచ్చిన ముంబై ఇండియన్స్.. హార్దిక్ పాండ్యా కెప్టెన్సీలో ఆరో టైటిల్ అందుకోవడంపై దృష్టి పెట్టింది.

(వార్త క్రీడా విభాగం)

ముంబై ఇండియన్స్ 2026 ఐపీఎల్‌లో ప్రధాన టైటిల్ పోటీదారుల్లో ఒకటిగా అడుగుపెడుతోంది. ఆ జట్టు స్టార్ ప్లేయర్లు, యువ గన్స్ చక్కని బాలెన్స్‌తో ఉంది. బ్యాటింగ్, బౌలింగ్.. రెండింటిలోనూ బలంగా ఉంది. 2013, 2015, 2017, 2019, 2020లలో ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిచింది. 2010లో రన్నరప్‌తో సరిపెట్టింది. 2022, 2024 ఐపీఎల్లో నిరాశపరుస్తూ పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో నిలిచింది. గత ఐపీఎల్‌లో మాత్రం చక్కగా పుంజుకుని ప్లేఆఫ్ వరకు వచ్చింది. నాలుగో స్థానం పొందింది. గత ఐపీఎల్‌లో సూర్యకుమార్ యాదవ్ 717 రన్స్‌తో మెరుపులు మెరిపించగా, ట్రెంట్ బౌల్ట్ 22 వికెట్లు పడగొట్టాడు. ముంబై ఇండియన్స్‌ను ఆరేళ్లుగా ఐపీఎల్ ట్రోఫీ కొరత వెంటాడుతోంది. ఈసారి ఆలోటును పూడ్చుకోవాలని చూస్తోంది.

టాప్ క్లాస్ బ్యాటింగ్

ముంబై ఇండియన్స్‌కు ఏ జట్టుకు లేనన్ని హంగులు ఉన్నాయి. టాప్ క్లాస్ బ్యాటింగ్ జట్టు సొంతం. రోహిత్ శర్మ, క్వింటన్ డికాక్, సూర్యకుమార్, తిలక్ వర్మ రూపంలో బలమైన టాప్ ఆర్డర్ ఉంది. ర్యాన్ రికల్టన్ కూడా అందుబాటులోకి వస్తే బ్యాటింగ్ మరింత బలంగా మారుతుంది. ఏలాంటి బౌలింగ్‌నైనా ఊచకోత కోయగల రోహిత్ శర్మ, డికాక్... ప్లయింగ్ స్టార్ట్ అందిస్తే ముంబైకు తిరుగుండదు. దాన్ని భారీ స్కోరుగా మలచగల బ్యాటింగ్ వనరులు ఉన్నాయి. సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ చక్కని ఫామ్‌లో ఉన్నారు. బ్యాట్‌తో మెరుపులు మెరిపించగలరు. భారీ స్కోరు అందించగలరు.

సూపర్ ఆల్‌రౌండర్లు

అలాగే హార్దిక్ పాండ్యా, మిచెల్ సాంట్నర్, విల్ జాక్, షార్దుల్ ఠాకూర్ రూపం లో ప్రపంచ అగ్రశ్రేణి ఆల్‌రౌండర్లు ముంబై సొంతం. వీరంతా కూడా ప్రస్తుతం టాప్ ఫామ్‌లో ఉండడం ముంబై ఇండియన్స్‌కు అను కూలించే అంశం. ఇటీవలి టీ20 ప్రపంచకప్‌లో హార్దిక్, న్యూజిలాండ్ కెప్టెన్ సాంట్నర్, ఇంగ్లాండ్ యంగ్ ప్లేయర్ విల్ జాక్స్ ఇటు బ్యాటింగ్, అటు బౌలింగ్‌లో ఏ స్థాయిలో రాణించారో క్రికెట్ అభిమానుల కళ్లముందే ఉంది.

ముంబై ఇండియన్స్ (అంచనా)

రోహిత్ శర్మ, క్వింటన్ డికాక్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా(కెప్టెన్), విల్ జాక్స్/రూథర్‌ఫోర్డ్, మిచెల్ సాంట్నర్, షార్దుల్ ఠాకూర్, దీపక్ చాహర్, ట్రెంట్ బౌల్ట్, జస్ప్రీత్ సింగ్ బుమ్రా

డెత్ ఓవర్స్ స్పెషలిస్ట్స్

ఇక బౌలింగ్ డిపార్ట్‌మెంట్ కూడా ముంబై ఇండియన్స్ జట్టుకు వరల్డ్ క్లాస్‌గా ఉంది. సూపర్ యార్కర్ల కింగ్ జస్ప్రీత్ బుమ్రా, న్యూజిలాండ్ పేసర్ ట్రెంట్ బౌల్ట్‌తోపాటు దీపక్ చాహర్, మయాంక్ మర్కండే ముంబై ఇండియన్స్ బౌలింగ్ అమ్ముల పొదిలో అస్త్రాలుగా ఉన్నారు. ముఖ్యంగా పవర్ ప్లే, డెత్ ఓవర్లలో ప్రత్యర్థి జట్లకు బుమ్రా, బౌల్ట్ ప్రమాదకారులు. స్పిన్ విభాగంలో మిచెల్ సాంట్నర్ ఒక్కడే స్పెషలిస్ట్ స్పిన్నర్ కావడం, ఆ స్థాయి బౌలర్ మరొకరు జట్టులో లేకపోవడం ముంబై ఇండియన్స్‌కు లోటుగా మారింది.

ముంబై ఇండియన్స్ జట్టు కాంబినేషన్ పరంగా,ఫామ్ పరంగా ప్లే ఆఫ్‌కు చేరుకోవడం కష్టమేమి కాదని క్రికెట్ విశ్లేషకుల అంచనా. కెప్టెన్సీ మార్పు ఏ స్థాయిలో జట్టుపై పడుతుందో చూడాలి. సూపర్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా తన కెప్టెన్సీని నిరూపించుకునేందుకు ఐపీఎల్ ఓ చక్కని ప్లాట్‌ఫామ్‌గా మారనుంది. మొత్తంగా బలమైన స్క్వాడ్, అద్భుత బౌలింగ్, లోతైన బ్యాటింగ్ ఉన్న ముంబై ఇండియన్స్ కలిసికట్టుగా రాణిస్తే 2026 ఐపీఎల్‌లో ఎదురుండదు.హార్డ్ హిట్లర్లు, మ్యాచ్ ఫినిషర్లులున్న ముంబై ఇండియన్స్ హాట్ ఫేవరెట్‌గా ఉంది.

నవీన్, ముసా పోడియం ఫినిష్

హైదరాబాద్, మార్చి 19: నైవీశాలో జరిగిన కెన్యా సఫారీ ర్యాలీ డబ్ల్యూ ఆర్‌సీ3 రేసింగ్‌లో హైదరాబాదీ నవీన్ పులిగిల్ల... ముసా షరీఫ్‌తో కలిసి పోడియం ఫినిష్ చేశాడు. ఎఫ్ఐఏ వరల్డ్ ర్యాలీ చాంపియన్‌షిప్‌లో భాగంగా జరిగిన ఈ రేసులో భారత జోడీ మూడో స్థానం పొందారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతికూల పరిస్థితుల మధ్య జరిగిన ర్యాలీలో నవీన్, ముసా జోడీ ప్రత్యర్థులకు దీటైన పోటీనిస్తూ ముందుకు సాగారు. ఈ క్రమంలో ర్యాలీని 5 గంటల 22 నిమిషాల 17.9 సెకన్లలో ముగించిన ఈ జోడీ డబ్ల్యూఆర్‌సీ3 క్లాస్‌లో మూడో స్థానంతో పాటు ఆఫ్రికన్ ఏఆర్‌సీ3 క్లాస్‌లో రెండో స్థానం దక్కించుకుంది. అత్యంత హయ్యర్ క్లాస్ కార్లు పోటీపడ్డ రేసులో ఓవరాల్‌గా 24వ స్థానంలో నిలిచి ఆకట్టుకున్నారు. ఇటీవలే ఐఎన్ఆర్‌సీ 3టీ ఇండియన్ చాంపియన్‌గా నిలిచిన నవీన్..నైరోబీ ఆఫ్రికా ఈకో స్పోర్ట్స్‌లో ఫోర్డ్ ఫియెస్టా కార్‌తో 338.34కిలీమీటర్ల దూరాన్ని చేరుకుని లక్ష్యాన్ని అందుకున్నారు. ఆఫ్రికాలో అప్పటికప్పుడు మారే వాతావరణ పరిస్థితులకు తోడు, రాళ్లతో కూడిన ప్రమాదకరమైన రోడ్లు, సవాలు విసిరే మలుపులు, రేసర్ల సామర్థ్యానికి పరీక్ష పెడతాయని నవీన్ చెప్పారు. తాము ఒక ర్యాలీగా భావించలేదని.. వేగం, నియంత్రణతో కూడిన క్రమశిక్షణతో సాగిందన్నారు. ప్రపంచ వేదికపై దేశం తరఫున ప్రాతినిధ్యం వహించడం చాలా గర్వంగా ఉందన్నారు.

అమెరికాపై వెనిజులా విజయం

మియామీ: వెనిజులా బేస్‌బాల్ జట్టు చరిత్ర సృష్టించింది. రాజకీయ ఉద్రిక్తత వేళ అమెరికాను వారి సొంతగడ్డపై 3-2 తేడాతో ఓడించింది. మొదటి వరల్డ్ బేస్‌బాల్ క్లాసిక్ టైటిల్‌ను సాధించింది. తొమ్మిదో ఇన్నింగ్స్‌లో యూజెనియో సుయారెజ్ కీలక హిట్‌తో వెనిజులాకు చరిత్రాత్మక విజయాన్ని అందించాడు. ఈ విజయాన్ని వెనిజులా ప్రజలు ప్రపంచవ్యాప్తంగా జరుపుకున్నారు.

వెనిజులా తాత్కాలిక అధ్యక్షుడు డెల్సీ రోడ్రిగెస్... ఈ విజయాన్ని జాతీయ ఉత్సవ దినంగా ప్రకటించారు. ఈ విజయం వెనిజులా ప్రజల ప్రతిభ, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. కాగా, ఈ ఏడాది జనవరిలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైనిక దాడితో వెనిజులా అధ్యక్షుడు నికోలాస్ మదురోను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన తర్వాత ట్రంప్‌కు అనుకూలమైన డెల్సీ రోడ్రిగెస్ వెనిజులా తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు.

దేశీయ చమురుకంపెనీల షేర్లు పతనం!

ముంబయి, మార్చి 19: మధ్యప్రాచ్యం ఉద్రిక్తతలతోముడిచమురుదరలు బ్యారెల్ 100 డాలర్లకుపైబడి అమ్మకాలు సాగడంతో దేశంగా ఉన్న మూడు ఆయిల్‌మార్కెటింగ్‌కంపెనీల షేర్లు ఒత్తిడికి లోనయ్యాయి. హిందూస్తాన్ పెట్రోలియం,ఆరుశాతం క్షీణిస్తే భారత్ పెట్రోలియం ఐదుశాతం,ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ మూడుశాతం క్షీణించాయి. బ్రెంట్‌ముడిచమురు మేనెల డెలివరీకి సెటిల్‌మెంట్లు 5.5శాతం పెరిగి బ్యారెల్‌కు 115డాలర్లుగా నమోదయ్యాయి. ఇరాన్ కీలక ఇంధనమౌలిక వనరులన్నింటిపైనా పశ్చిమాసియా దేశాలపై దాడులకు దిగింది.ఖతార్‌లోని భారీ ఎల్ఎన్‌జి కేంద్రంపై దాడిచేయడం కూడా ఇందుకు కారణం. ఇరాన్‌లోని సౌత్‌పార్‌గ్యాస్‌ఫీల్డ్‌పై జరిపిన ఇజ్రాయెల్ దాడులకు నిరసనగా ఈ దాడులు చేపట్టింది. ఖతార్‌లోని రాస్ లఫాన్ భారీ ఎల్ఎన్‌జి శుద్ధిహబ్‌పై ఇరాన్ దాడిచేయడంకూడా దేశీయ కంపెనీల షేర్ల తగ్గుదలకు కారణం అయింది. పశ్చిమాసియా యుద్ధవాతావరణంతోనే ముడిచమురు దరలు 50శాతానికిపైగా పెరిగాయి. దీనితో ఓఎంసి స్టాక్స్ 25శాతం నెలవారీగా క్షీణించాయి. ముడిచమురుధరలు అదే కాలంలో 57శాతంపెరిగాయి. గత మూడుదశాబ్దాలధరలతో పోలిస్తే భారీగా పెరుగుదలనమోదయింది.దీనివల్లనే ఓఎంసిల మార్కెటింగ్‌మార్జిన్‌లు దిగజారాయి. బ్లెండెడ్ మార్కెటింగ్ మార్జిన్లు లీటరుకు రూ.40కి దిగువనే నమోదయ్యాయి. రానురాను లీటరుకు రూ.60గా కూడా నమోదవుతాయి. సమయానుకూల ధరల నిర్ణయాలులేకుంటే చమురుకంపెనీల రాబడులు 90నుంచి 180శాతంవరకూ దెబ్బతినే అవకాశం ఉందని ఎలారా సెక్యూరిటీస్ హెచ్చరించింది.

బులియన్ రంగానికి వార్ షాక్

ముంబయి, మార్చి19:అమెరికా సెంట్రల్ బ్యాంకు ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్లపై యధాతథ స్థితిని ప్రకటించడంతో ఫ్యూచర్ మార్కెట్లలో పసిడి వెండిధరలు తగ్గాయి. పసిడి ఫ్యూచర్లు గురువారం సవరణలకు లోనయ్యాయి. పదిగ్రాముల బంగారం రూ.3500 వరకూ పడిపోయింది. అమెరికా డాలర్ పటిష్టం కావడం, ఫెడ్‌రిజర్వు మరింత నిఘా నేత్రంతో వ్యవహరించడంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఇదే తీరు వెండిపైనా కనిపించింది.బంగారం ఎంసిఎక్‌లో ఇంట్రాడే ట్రేడింగ్‌లో 4.04 శాతం క్షీణించింది. అంటే రూ.6వేలు క్షీణించి రూ.1,46,859కి చేరితే వెండిధరలు కూడా 7.60శాతం క్షీణించి రూ.18వేలు పతనం అయింది.కిలోవెండి రూ.2,29,321కి చేరింది. అదేవిధంగా ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు ఏప్రిల్ డెలివరీకి నిర్దేశించినవి రూ.3616 క్షీణించి రూ.1.49 లక్షలుగా కొనసాగాయి.

ఆల్‌టైమ్ కనిష్టానికి మారకం విలువ

ముంబై, మార్చి 18 : డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రోజుకో రికార్డు స్థాయికి దిగజారుతున్నది. గురువారం ఫారెక్స్ మార్కెట్‌లో మరోమారు ఆల్‌టైమ్ కనిష్ఠానికి దేశీయ కరెన్సీ విలువ క్షీణించింది.ఈ ఒక్కరోజే 49 పైసలు పడిపోయిమును పెన్నడూ లేనివిధంగా 92.89 వద్దకు పతనమైంది. ఉదయం ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్‌పై 92.42 దగ్గర మొదలైన రూపాయి ట్రేడింగ్ క్షీణిస్తూ చివరకు 92.89 వద్ద ముగిసింది. ముందురోజు 92.40 దగ్గర స్థిరపడిన విషయం తెలిసిందే. అమెరికా, ఇజ్రాయెల్ఇరాన్ యుద్ధంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ఎగబాకుతున్న ముడి చమురు ధరలు, భారతీయ దిగుమతిదారుల నుంచి డాలర్లకు పెరుగుతున్న డిమాండ్, దేశీయ మార్కెట్ నుంచి తరలిపోతున్న విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల పెట్టుబడులు రూపాయిని దెబ్బ తీస్తున్నాయని ఫారెక్స్ నిపుణులు అంచనా. భారత్‌లోకి దిగుమతయ్యే ప్రతి వస్తూత్పత్తి ధరను మరింత పెంచుతుందని ఆర్థిక విశ్లేషకులు గుర్తుచేస్తున్నారు. ముఖ్యంగా దేశీయ ఇంధన అవసరాలు దాదాపు 90 శాతం విదేశాల నుంచి వచ్చే దిగుమతుల ద్వారానే తీరుతున్న నేపథ్యంలో రూపాయి క్షీణత యావత్తు దేశ ఆర్థికవ్యవస్థనే ప్రమాదంలో పడేస్తున్నదని హెచ్చరిస్తున్నారు.మరిన్ని డాలర్లను చెల్లించి కొనుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని,ఇలాగే కొనసాగితే ద్రవ్యోల్బణం ఇంకా పెచ్చుమీరుతుందని అంటున్నారు.

భెల్ జాయింట్ వెంచర్‌లో రూ.3064 కోట్ల పెట్టుబడులు

న్యూఢిల్లీ, మార్చి 19: ప్రభుత్వరంగంలోని భారత్ హెవి ఎలక్ట్రికల్స్ కోల్ ఇండియా అనుబంధ సంస్థ భారత్‌కోల్ గ్యాసిఫికేషన్ కెమికల్స్‌లో రూ.3064.46 కోట్ల పెట్టుబడులు పెడుతోంది. భెల్ ఈక్విటీ పరంగా ఈ పెట్టుబడి ఉంటుంది. నాలుగేళ్లపాటు ఈ పెట్టుబడుల మొత్తం సమానంగా కేటాయింపులు ఉంటాయని కంపెనీ గురువారం స్టాక్ ఎక్స్ఛేంజిలకు నివేదిక ఇచ్చింది. భెల్ ఈక్విటీ పరంగా నాలుగేళ్లపాటు మొత్తం 3064.46 కోట్లు బిసిజిఎసిఎల్‌కు సాయం అందిస్తుందని వెల్లడించింది. భెల్ కోల్ ఇండియా జాయింట్ వెంచర్‌గా బిసిజిసిఎల్ నడుస్తోంది. భెల్‌కు 49శాతం, కోల్ ఇండియాకు 51శాతం వాటాలున్నాయి. 2024లో ఈ జాయింట్ వెంచర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సంస్థ ఏర్పాటు లక్ష్యం కూడా రోజుకు రెండువేల టన్నుల బొగ్గు ఉత్పత్తిచేసి అమ్మోనియంనైట్రేట్‌ప్లాంట్‌కు సరఫరాచేయడమేనని తెలుస్తోంది. దీనికితోడు భెల్ బోర్డు డైరెక్టర్లు వందేభారత్ స్లీపర్‌ట్రెయిన్స్ నిర్వహణకోసం టిటాఘర్ రైల్ సిస్టమ్స్‌తో జాయింట్ వెంచర్‌కు కూడా ఆమోదం తెలిపారు. అయితే ఇందుకు సంబంధించి దీపమ్‌నుంచి అనుమతులు, ఆమోదం రావాల్సి ఉంటుంది. ఇదిలా ఉంటే భెల్ మూడో త్రైమాసికంలో నికరలాభం 390.40 కోట్లు ఆర్జించింది. కీలకరంగాల్లో రాబడులు పెరగడమే ఇందుకు కారణం.కంపెనీ అంతకుముందు ఏడాది ఇదేకాలంలో 134.70 కోట్లుమాత్రమే లాభం ఆర్జించింది. భెల్ మొత్తం రాబడులు రూ.8691.85 కోట్లుగా ఉంది. భెల్‌షేర్లు ఎన్ఎస్ఇలో 2.77శాతం దిగువన అంటే 252.85 వద్దట్రేడ్ అయి చివరకు మూడుశాతం దిగువన రూ.251.75వద్ద ట్రేడ్ అయ్యాయి.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఛైర్మన్ రాజీనామా

ముంబయి, మార్చి 19: ప్రైవేటురంగ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తాత్కాలిక ఛైర్మన్ అతను చక్రవర్తి ఆకస్మికరాజీనామా ఆ బ్యాంకు షేర్లను అతలాకుతలం చేసాయి. సైద్ధాంతిక విభేదాలతోనే తాను రాజీనామాచేయాల్సి వచ్చిందని, బ్యాంకులో ఎలాంటి అవకతవకలు, సుపరిపాలన లోపాలు లేవని, వాటిపై చర్చించదలుచుకోలేదని కూడా చెప్పిన అతను చక్రవర్తి తన రాజీనామా పూర్తిగా సంస్థపరంగా సైద్ధాంతిక విభేదాలతోనే చేసినట్లు చెప్పారు.బ్యాంకులో తాను ఐదేళ్లపాటుపనిచేసానని, తాను ఎలాంటి అవకతవకలు చెప్పలేనన్నారు. నా సిద్ధాం తాలు బ్యాంకు తీరుకు సరిపోవడంలేదని అందువల్లనే తాను బయటికి రావాల్సి వచ్చిందన్నారు.

మాజీ ఉన్నతాధికారి అయిన చక్రవర్తి ఆర్థిక రంగంలో వృత్తినిపుణులు కూడా. 1985 బ్యాచ్ గుజరాత్ కేడర్ ఐఎఎస్ అధికారి కేంద్ర ఆర్థిక వ్యవహారాలశాఖలో కార్యదర్శిగా కూడా పనిచేసి రిటైర్ అయ్యారు. దీపమ్ విభాగాన్ని పర్యవేక్షించిన చక్రవర్తి పెట్టుబడుల ఉపసంహరణ, హెచ్ఎఫ్‌సి జంటసంస్థల విలీనంలోకీలకపాత్ర పోషించారు. 2021 మేనెలలో చేరిన ఆయన తనకు ఇంతకాలం మద్దతిచ్చినందుకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఛైర్మన్ రాజీనామాతో బ్యాంకుషేర్లు 9శాతంవరకూ క్షీణించాయి. ఇంట్రాడే తర్వాత కూడా నాలుగునుంచి ఐదు శాతం దిగువన ట్రేడ్ అయ్యాయి.దీనితో బ్యాంకు మార్కెట్ విలువలు లక్షకోట్ల వరకూ ఆవిరి అయినట్లు నిపుణుల అంచనా.

కాగా బ్యాంకు తాత్కాలిక ఛైర్మన్‌గా కేకీ మిస్త్రీని నియమించింది. వెనువెంటనే ఆయన మాట్లాడుతూ హెచ్‌డిఎఫ్‌సి పటిష్టమైన విలువల వ్యవస్థ, పారదర్శకతతోను నడుస్తుందని, యాజమాన్యం పాలనాపరంగా ఉత్తమ ప్రమాణాలకే సమిష్టి కృషిచేస్తుందన్నారు.అతను చక్రవర్తి రాజీనామాపై స్పందిస్తూ ప్రత్యేకమైన అంశాలేమీ తన దృష్టికి రాలేదని, మేనేజ్‌మెంట్‌కూడా అనేక మంది ఇన్వెస్టర్లతో చర్చలు జరిపిందన్నారు.రానున్న రోజుల్లో మేనేజ్‌మెంట్ పెద్ద వాటాదారులతో కూడా చర్చలు జరుపుతున్నదన్నారు. సిఇఒ శశిధర్ మాట్లాడుతూ అంతర్గత సమస్యలు, భిన్నాభిప్రాయాలు రాజీనామాకు కారణం కాదన్నారు. హెచ్‌డిఎఫ్‌సి పరిణామాలపై ఆర్బీఐకూడా స్పందించింది. వ్యవస్థాగత లోపాలేమీ బ్యాంకులో కనిపించలేదని, ఆయన రాజీనామా నిర్ణయం బ్యాంకువిచక్షణపైనే ఉంటుందని వెల్లడించింది.

కుప్పకూలిన దలాల్ స్ట్రీట్

రూ.13 లక్షల కోట్ల సంపద ఆవిరి

ముంబయి, మార్చి 19: మధ్యప్రాచ్యంలో యుద్ధపరిస్థితులు మరింత తీవ్రంకావడం, ఎఫ్ఐఐల విత్‌డ్రాలతోపాటు ద్రవ్యోల్బణం పెరగడం, ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్లు యధాతథంగా కొనసాగించడం వంటిపరిణామాలతో దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలు చవిచూసాయి. ముడి చమురు ధరలు కూడా బ్యారెల్ 100 డాలర్లకు పైబడటంతో చమురు, గ్యాస్ కంపెనీల షేర్లు భారీ ఒత్తిడికి లోనయ్యాయి. బ్యాంకింగ్‌రంగంలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సిఇఒరాజీనామా బ్యాంకింగ్‌రంగ షేర్లపై ప్రభావంచూపించింది. బిఎస్ఇ సెన్సెక్స్ 2496 పాయింట్లు క్షీణించి 74,207.24 పాయింట్లవద్ద ముగిస్తే నిఫ్టీ 50 సూచీ775 పాయింట్లు క్షీణించి 23,002.15 పాయింట్లవద్ద ముగిసింది.

గడచిన మూడు ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్, అండ్ నిఫ్టీ 2.87శాతం,2.71శాతంచొప్పున పెరిగిన సంగతి తెలిసిందే. మూడురోజుల లాభాలు ఒక్కరోజుతో ఆవిరి అయిపోయాయి. సెన్సెక్స్‌లో మొత్తం జాబితా అయిన కంపెనీల మార్కెట్ విలువలు 13 లక్షలకోట్లు హరించుకుపోయాయి. బిఎస్ఇ 150 మిడ్‌క్యాప్‌సూచీ 3.04శాతం, బిఎస్ఇ 250స్మాల్‌క్యాప్‌సూచీ2.58శాతం క్షీణించాయి. మార్కెట్‌ధోరణులు మొత్తం క్షీణించాయి. విభాగసూచీలపరంగాచూస్తే ఆయిల్ అండ్ గ్యాస్ సూచీ 1.98శాతం, నిఫ్టీ ఫార్మాసూచీ 2.35 శాతం, నిఫ్టీ ఎఫ్ఎంసిజి సూచీ 2.53శాతం చొప్పున దిగజారాయి.

ఇక నిఫ్టీ ఆటో సూచీ కూడా 4.25శాతం, రియాల్టీసూచీ 3.81శాతం, నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ సూచీ 3.76శాతం చొప్పున క్షీణించాయి. ఇక విదేశీ కరెన్సీ మార్పిడి మార్కెట్‌లో డాలరుతో రూపాయి మారకం విలువలు 92.89 వద్దముగిసాయి. అంతకుముందురోజు 92.40 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే.ఎంసిఎక్స్‌లో పసిడిఫ్యూచర్లు ఏప్రిల్ రెండోతేదీనాటి సెటిల్‌మెంట్లు 3.77శాతం క్షీణించి రూ.1,47,255వద్ద ముగిసింది.కమోడిటీమార్కెట్ పరంగా బ్రెంట్ ముడిచమురు మేనెల సెటిల్‌మెంట్‌నాటికి 6.66డాలర్లు పెరిగి బ్యారెల్‌కు 114.04 డాలర్లుగా కొనసాగింది.గ్లోబల్ మార్కెట్లపరంగా యూరోపియన్ మార్కెట్లు దిగువస్థాయిలోనేముగిసాయి. ఇరాన్ వార్ ప్రభావం ఎక్కువచూపించింది. ఇక యూరోపియన్ సెంట్రల్‌బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌లు వడ్డీరేట్లు యధాతథంగా కొనసాగించాలని నిర్ణఇంచాయి. ద్రవ్యోల్బణం, భౌగోళిక ఉద్రిక్తతలే కారణంగా చూపుతున్నారు. స్విస్ నేషనల్‌బ్యాంకు కూడా తన పాలసీ రేట్‌ను మార్పులు చేయలేదు. యుకె నిరుద్యోగితరేటు 5.2 శాతంవద్ద స్థిరంగా కొనసాగింది.ఆసియా మార్కెట్లు మాత్రం ప్రతికూలంగా ముగిసాయి.

వాల్‌స్ట్రీట్ నష్టాలను ట్రాకింగ్‌చేస్తూ వెళ్లాయి. డౌజోన్స్ పారిశ్రామిక సగటు ఈ ఏడాది కనిష్ట స్థాయిలోముగిసింది.బ్యాంక్ ఆఫ్ జపాన్ తన వడ్డీరేట్లను స్థిరంగా 0.75శాతంవద్దనే కొనసాగించింది. మలేసియా వార్షిక ద్రవ్యోల్బణం 1.4 శాతం గా ఉంది. మార్కెట్ అంచనాలకు దిగువనే ముగిసింది. అమెరికా మార్కెట్లలో 30స్టాక్ డౌజోన్స్ పారిశ్రామిక సగటు 1.63 శాతం క్షీణించింది.ఎస్అండ్‌పి500సూచీ కూడా1.36 శాతం, నాస్‌డాక్ కాంపోజిట్1.46శాతం పతనం అయ్యాయి.ఫెడ్‌రిజర్వు తన పాలసీరేట్లను స్థిరంగా 3.5 శాతంనుంచి 3.75శాతంవద్దనే కొనసాగించింది. ఛైర్మన్ జెరోమ్‌పావెల్ ద్రవ్యోల్బణం అనుకున్న స్థాయికి రాలేదని రేట్‌కట్‌లకు బ్రేక్‌వేసారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-